

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 158 పేజీలు : 10+4 వెల : 6.50


రివాల్వర్‌తో కాల్చుకొని డిఐజి ఆత్మహత్య 5లో

పరువు నష్టం కేసులో రాహుల్‌కు చుక్కెదురు



శుక్రవారం ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ బోగీలు దగ్ధమవుతున్న దృశ్యం

# భగ్గుమన్న ఫలక్‌నుమా

● పూర్తిగా దగ్ధమైన 3 బోగీలు ● ఏడు బోగీలకు వ్యాపించిన మంటలు ● పొగలు చూసి చైన్ లాగడంతో తప్పిన పెను ప్రమాదం ● ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు ● లగేజి వదలి, రైలునుండి దూకి పరుగులెత్తిన ప్రయాణికులు

**భువనగిరి, జులై 7, ప్రభాతవార్త :** హౌరా నుండి సికింద్రాబాద్ వెళ్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. మూడు భోగీలు పూర్తిగా దగ్ధం కాగా మరో నాలుగు భోగీలకు మంటలు అంటుకుని పాక్షికంగా దగ్ధమయ్యాయి. రైల్లో వస్తున్న పొగలను చూసిన ఒక ప్రయాణికుడు చైన్ లాగడంతో వెంటనే డ్రైవర్ రైలును నిలిపివేశాడు. ఈ నేపథ్యంలో మిగతా ప్రయాణికులంతా తీవ్ర భయాందోళనలతో అప్రమత్తమై వెంట ఉన్న బ్యాగులను విలువైన వస్తువులను వదిలిపెట్టి పిల్లా పాపలతో బ్రతుకు జీవుడా అంటూ రైలు డబ్బాల నుండి బయటకు దూకి ప్రాణాలను కాపాడు కున్నారు. ఈ ఘటన శుక్రవారం బీబీనగర్ ≫2



మంటలను ఆర్పుతున్న సహాయక సిబ్బంది

## ప్రమాదమా.. విద్రోహమా?

ఫలకనుమా ఎక్స్‌ప్రెస్‌లో రైల్లో చోటుచేసు కున్న అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా లేక విత్రుహ కుట్ర కారణమా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్‌ఫోర్ బోగీలో మంటలు చెలరేగడానికి సిగరేట్ కాల్చడం లేక సెల్‌ఫోన్ చార్జింగ్‌తో షార్ట్‌సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చార్జింగ్ పాయింట్ వద్ద సిగరేట్ కాల్చిన వ్యక్తిని తోటి ప్రయాణికులు వారించినా వినిపించుకోలేదని చెబుతున్నారు. మరికొంత మంది ప్రయాణికులు ఎస్4 భోగిలో ఒక బ్యాగ్‌లో నుండి పొగలు వస్తున్నాయని ప్రయాణికులు చెప్పారని తెలిపారు. ఎవ ≫2

# ప్రధాని మోడీ నేడు వరంగల్ రాక

## బహిరంగ సభకు భారీ భద్రతా ఏర్పాట్లు



**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ ఒక రోజు పర్యటన నిమిత్తం శనివారం నాడు వరంగల్‌కు రానున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లపై డిజి పి అంజనీ కుమార్ సమీక్షించారు. డిజిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ సమీక్షలో శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్‌తో పాటు ఐజి షా..న వాజ్ ఖాసీం తదితరులు పాల్గొనగా వవరంగల్ కమిష నర్ ఎ.వి రంగనాథ్ సహా అక్కడి అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రధాని పర్యటనలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా పొరవిభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని వరంగల్ పోలీసు అధికారులను ≫2

# ప్రధాని మోడీ పర్యటనను బహిష్కరిస్తున్నాం..

## సిఎం కెసిఆర్ వెళ్లరు..

## గుజరాత్‌కు 20 వేల కోట్లు ఇచ్చి రాష్ట్రానికి 520 కోట్లేనా?

### తెలంగాణను అవమానించిన ప్రధాని: మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై7:** ప్రధాని నరేంద్ర మోడీ మొదటి రోజు నుంచి తెలంగాణకు వ్యతిరేకిస్తున్నారని, ఏ ముఖం పెట్టు కొని మళ్లీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రశ్నించారు. తెలంగాణపై వ్యతిరేకతను నరనరాన జీర్ణించుకున్నారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మంత్రులు జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్‌తో కలిసి శుక్రవారంనాడు మీడియాతో మాట్లాడారు. విభజన హామీలను ప్రధాని మోడీ ఒక్కటి కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు. గుజరాత్‌లోని దహోద్‌లో రూ.20వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ పరిశ్రమ ఏర్పాటు చేసి, తెలంగాణకు మాత్రం తూతూ మంత్రంగా రూ. 520 కోట్ల రిపేర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామంటే ఎలా? అని ప్రశ్నించారు.

మహబూబాబాద్ జిల్లాలో బయ్యారంలో ఉక్కు కర్మాగారం పెడతామని మోసం చేసిన మోదీ... వరంగల్‌కు ఎలా వస్తారని నిలదీశారు. తెలంగాణ పట్ల ప్రధాని మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ వరంగల్ పర్యటనను పూర్తిగా బహిష్కరిస్తున్నామని, సిఎం కెసిఆర్‌తో సహా బిఆర్ఎస్ నేతలు ఎవ్వరూ హాజరు కాబోరని స్పష్టం చేశారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు హామీ ఏమైందని ప్రశ్నించారు. దేశానికి మోడీ చేసిందేమీ లేదని, రాహుల్‌గాంధీని నేతగా ఎవరూ గుర్తించడం లేద న్నారు. ఆయన పార్టీ అధ్యక్షుడుకాదు, పార్టీ ఎంపీ కూడా ≫2

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

### సెకండియర్‌లో-46%, ఫస్టియర్‌లో-63% ఉత్తీర్ణత

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ-2023 పరీక్షల ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. శుక్రవారం సాయంత్రం ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలను నేరుగా వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 12 నుంచి 20 వరకు నిర్వహించగా.. ప్రాక్టికల్ పరీక్షలను జూన్ 5 నుంచి 9 వరకు నిర్వహించిన సంగతి ≫2

టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో 80.5% ఉత్తీర్ణత 3లో

# కెసిఆర్‌తో ఇక యుద్ధమే



### కుటుంబ పాలనకు చరమగీతం పాడతాం.. తెలంగాణలో కాషాయజెండా ఎగరేస్తాం: కిషన్ రెడ్డి

**హన్మకొండ, జులై 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కుటుంబ అవినీతి పర్సంటేజి కమీషన్ల నియంత పాలన కొనసాగుతుందని కేసిఆర్ కుటుంబ పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడటానికి సిద్దంగా ఉన్నారని బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు కేంద్రమంత్రి జీ.కిషన్‌రెడ్డి అన్నారు. నేడు ఓరుగల్లు పర్యటన సందర్భంగా హన్మకొండ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరుగు మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన హైదరాబాద్ రాష్ట్ర రాజదాని తర్వాత అతిపెద్ద రెండో నగరంగా పిలువబడే ఓరుగల్లుకు 30 సంవత్సరాల తర్వాత మొట్టమొదటగా పీఎం మోడీ రావడం చారిత్రాత్మకమని కిషన్‌రెడ్డి అభివర్ణించారు.

తెలంగాణలో రాజ్యమేలుతున్న కల్వకుంట్ల కుటుంబానికి రాభోయే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో స్వస్తి పలుకాలని ఈ ఓరుగల్లు బహిరంగ సభ వేదిక ద్వారా తెంగాణ ప్రజలను ప్రధాని నరేంద్రమోడీ పిలుపునివ్వనున్నట్లు కిషన్‌రెడ్డి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు బిజెపి పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని తాము ఏ పార్టీతో కలిసేది లేదని ఒంటరిగానే పోటీ చేస్తామని తమ బిజెపి పార్టీ కేసిఆర్‌తో పోరాటం చేస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు.

బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అని తెలంగాణ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని అట్టి దుష్ప్రచారాలను బిజెపిపై విషం కక్కే వారి మాటలను నమ్మవద్దని గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాత్రమే కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయని ≫2

## రాష్ట్ర బిజెపి ఎన్నికల ఇన్‌చార్జిగా జావ్డేకర్




### 4 రాష్ట్రాలకు ఎన్నికల ఇన్‌ఛార్జిలను నియమించిన అధిష్టానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై7:** తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ బిజెపి అధిష్ఠానం కీలక మార్పులుచేస్తోంది. తెలంగాణలో పార్టీ అధ్యక్షుడిగా బండి సంజయ్ స్థానంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఇటీవల నియమించిన బిజెపి... తాజాగా శుక్రవారంనాడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరగనున్న పలురాష్ట్రాలకు పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్‌లను ప్రకటించింది. తెలంగాణకు ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జావ్డేకర్‌ను నియమించిన బిజెపి జాతీయ నాయకత్వం సునీల్ బన్సల్ సహాయ ఇన్‌చార్జ్‌గా నియమించింది. అలాగే, చత్తీస్‌గఢ్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ఓపీ మాథూర్, సహాయ ఇన్‌చార్జిగా కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, రాజస్థాన్‌కు ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ, సహాయ ఇన్‌చార్జ్‌గా గుజరాత్ మాజీ డిప్యూటీ సిఎం నితిన్ పటేల్, మధ్యప్రదేశ్‌కు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ఇన్‌చార్జ్‌గా, కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను సహాయ ఇన్‌చార్జ్‌గా నియమించింది. ఈ నియామకాలను పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చేసినట్లు బిజెపి ప్రధానకార్యదర్శి అరుణ్‌సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో బిజెపి అగ్రనాయకత్వం కీలక మార్పులపై ఫోకస్ పెట్టింది. ఇటీవల బండి సంజయ్ స్థానంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి, పార్టీ మాజీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డిని నియమించింది. బిజెపి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా చేరికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు బాధ్యతలుఅప్పగించింది. మరో మూడు రాష్ట్రాలకు కొత్తఅధ్యక్షులను నియమించిన బిజెపి అధిష్ఠానం... ఎపిలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుస్థానంలో కేంద్ర మాజీమంత్రి పురందేశ్వరికి పార్టీపగ్గాలు ఇచ్చిన విషయం తెలిసిందే.

# బిఆర్ఎస్‌వి న్యూట్రిషన్ విపక్షాలవి పార్టిషన్

## రాజకీయాలపై మంత్రి హరీష్ వ్యాఖ్య



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై7:** బిఆర్ఎస్ సర్కార్ న్యూట్రిషన్ పాలిటిక్స్ చేస్తే... ప్రతి పక్షాలు పార్టిషన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. వేతనం పెంచాలని కోరిన ఆశా వర్కర్లను గుర్రాలతో తొక్కించిన చరిత్ర కాంగ్రెస్‌ది అని, ప్రధాని మోడీ సొంత రాష్ట్రంలో సైతం ఆశా కార్యకర్తలకు వేతనాలు అంతంత మాత్రమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 27వేల మంది ఆశావర్కర్ల సెల్‌ఫోన్ బిల్లులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని హరీశ్ ప్రకటించారు. జిహెచ్‌ఎంసీ పరిధిలో కొత్తగా ఎంపికైన ఆశా వర్కర్ల నియామక, శిక్షణ కార్యక్రమం శిల్పకళా వేదికలో జరిగింది.

ఈ కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావుతో పాటు తలసాని శ్రీనివాస్ యాదవ్, హోం మంత్రి మహమూద్ అలీ, మల్లారెడ్డి, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా...కొత్తగా ఎంపికైన 1540 మంది ఆశా కార్యకర్తలకు నియామక పత్రాలను అందించారు. ఆశా కార్యకర్తలందరూ ఒక కుటుంబమని, వారందరూ పేదలకు మంచి సంక్షేమం అందించడం, మంచి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని మంత్రిసూచించారు. ఆశా కార్యకర్తలందరూ ఒకకుటుంబం, అందరూ పేదలకు మంచి సంక్షేమం అందిండచం, మంచి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. య తెలంగాణ రాక ముందు 'నేను రాను బిడ్డా సర్కార్ దవాఖానాకు అనే విధంగా ఉండేదని, కానీ ఆ పరిస్థితి కాస్తా ≫2



# డ్రగ్స్‌పై పంజా

### బెంగళూరు కేంద్రంగా కొనసాగుతున్న అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియాను ఛేదించిన టి.నాబ్

### ముగ్గురు నైజీరియన్లు సహా ఆరుగురి అరెస్టు...కోటి రూపాయల మాదకద్రవ్యాల జప్తు

### కోయంబత్తూరులో కెనరా బ్యాంకులో ఖాతా...ఆరు నెలల్లో రూ.4 కోట్ల లావాదేవీలు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** డ్రగ్స్ స్మగ్లర్లపై సమర శంఖం పూరించిన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి..నాబ్) బెంగళూరు కేంద్రంగా కొనసాగుతున్న అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియాను ఛేధించింది. ఇప్పటి వరకు గోవా, ముంబాయి కేంద్రాలుగా పనిచేసిన పలు డ్రగ్స్ ముఠాలను అరెస్టు చేసిన నార్కోటిక్ విభాగం పోలీసులు తాజాగా బెంగళూరు కేంద్రంగా కొనసాగుతున్న రాకెట్‌పై పక్కా సమాచారంతో దాడిచేసి ముగ్గురు నైజీరియన్ స్మగ్లర్ల సహా ఆరుగురిని కటకటాల్లో నెట్టారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కోటి రూపాయల విలువైన కొకైన్, ఎండిఎంఎ మాదక ద్రవ్యాలను జప్తుచేశారు. పట్టుబడ్డ ముఠా తమిళనాడులోని కోయంబత్తూరులో కెనరా బ్యాంకులో ఓ ఖాతానుతెరిచి మాదకద్రవ్యాల వినియోగదారుల నుంచి ఆన్‌లైన్ ద్వారా ఇందులో డబ్బులు వేయించుకుని, ఆనక డ్రగ్స్‌ను ఎంపిక చేసిన ప్రాంతాలలో వుంచడం లేదా తమ మనుషుల చేత పంపించడం చేసేది. ఈ ముఠా ఆరు నెలల వ్యవధిలో నాలుగు కోట్ల రూపాయల లావాదేవీలు నిర్వహించినట్లు తేలింది. దీనికి సం బంధించిన వివరాలను సిటీ కొత్వాల్ ఆనంద్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నైజీరియాకు చెందిన అగ్‌బోవో మాక్స్‌వెల్ ≫2



శుక్రవారం మీడియాకు వివరిస్తున్న సిటీ కొత్వాల్ ఆనంద్



## ఉత్తరాఖండ్‌లో టమోటా రూ. 250

### రాజస్థాన్‌లో రూ. 31 మాత్రమే

**న్యూఢిల్లీ,జులై 7:** దేశవ్యాప్తంగా టమోటా ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికిచేరుకున్నాయి. అన్నిరాష్ట్రాల్లోనూ ధరలు చుక్కలనంటుతున్నాయి. ఉత్తరాది మార్కెట్లలో మరింతప్రియంగా ఉన్నాయి. ఉత్తరాఖండ్‌లో టమోటా కిలో రూ.250కి చేరింది. ఉత్తరకాశీ జిల్లా గంగోత్రిధామ్‌లో కిలో రూ.250కి అమ్ముతున్నారు. అదే జిల్లాలోని మరికొన్ని చోట్ల కిలో 180 నుంచి 200వరకూ ఉంది. ఈ ప్రాంతంలో టమోటాధర ఒక్కసారిగా పెరిగిపోయిందని కూరగాయల వాపారులు చెపుతున్నారు. గంగోత్రి, యమునోత్రిలో టమాటా కిలో 200నుంచి 250వరకూ పలుకుతున్నట్లు వ్యాపారులే చెపుతున్నారు. టమాటా పండించే రాష్ట్రాల్లో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాల కారణంగా ధరలు ఒక్కసారిగా పెరిగి పోయాయి. టమాటాలు సాధారణంగా ≫2



శుక్రవారం గోరఖ్‌పూర్ సందర్శించిన ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న కేంద్రమంత్రి గడ్కరీ

# ఇక యుద్ధమే

≫కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో భారతదేశం ఆర్థికంగా ఐదవ స్థానంలో నిలిచిందని బ్రిటన్, రష్యా, యూకే దేశాలను వెనక్కి నెట్టి దేశంలో విప్లవాత్మకమైన నూతన మార్పులకు మోడి శ్రీకారం చుట్టారని ప్రపంచ దేశాలు సైతం భారతదేశంలో మోడీ పాలనకు కితాబు ఇస్తున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు అన్ని రాష్ట్రాలను సమదృష్టితో చూస్తూ రాష్ట్రాల సమగ్రాభివృద్దే ధ్యేయంగా మోడి సర్కార్ పనిచేస్తుందని ఇందులో భాగంగానే వరంగల్ నగరాన్ని స్మార్ట్‌సిటీగా ప్రకటించడం జరిగిందని ఓరుగల్లు నగరాభివృద్ధికి, జాతీయ రహదారులకు వందల కోట్ల నిధులను కేంద్రం కేటాయించిందని హైదరాబాద్ నగరం తర్వాత శరవేగంగా అభివృద్ది చెందుతున్న ఓరుగల్లుపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగంగానే స్థానిక నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో అనేక రాష్ట్రాలకు కూడలి అయిన ఖాజీపేట రైల్వే జంక్షన్‌పై ప్రత్యేక దృష్టి సారించి రైల్ వ్యాగన్‌ల తయారీ పరిశ్రమను కేంద్రం మంజూరి చేయడంతో పాటు టెక్స్‌టైల్ పార్కు, జాతీయ రహదారుల నిర్మాణానికి వందల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు పీఎం మోడీ నేడు శంకుస్థాపన చేయనున్నట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. శంకుస్థాపన అనంతరం బిజెపి పార్టీ ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి మోడి పాల్గొని ప్రసంగించనున్నారని ఈ భారీ బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున కదిలివచ్చి విజయ వంతం చేయాలని కేంద్రమంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఓరుగల్లు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, హన్మకొండ బిజెపి పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, మొలుగూరి బిక్షపతి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సదానందం, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమన్న ఫలక్‌నుమా

≫నడికుడి రైలు మార్గంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయిపల్లి పగిడిపల్లి రైల్వేస్టేషన్ల మధ్య కెబిఆర్ ఇంజనీర్ కాలేజీ సమీపంలో ఉదయం 11 గంటలకు జరిగింది. ముందుగా ఎస్ 4 భోగిలో మంటలు చెలరేగి ఎస్2,3,4,5,6,7 భోగీలకు మంటలు వ్యాపించాయి. ఈ విషయం తెలిసిన రైల్వే అధికారులు స్థానిక పోలీసులు ఫైర్ ఇంజన్‌లను అప్రమత్తం చేయడంతో 8 ఫైర్ ఇంజన్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చి మిగతా బోగీలకు నష్టం జరగకుండా రెండున్నర గంటల్లోనే మంటలను అదుపు లోకి తీసుకొచ్చారు. అప్పటికే మూడు బోగీలు పూర్తిగా దగ్ధం కాగా నాలుగు బోగీలు పాక్షికంగా దగ్ధమయ్యాయి. పగటి పూట ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయ్యింది. ప్రయాణికులు మరో గంటలోపే సికింద్రాబాద్ గమ్య స్థానానికి చేరుకోనుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బోగీలు దగ్ధమైన పరిస్థితి చూస్తే పెను ప్రమాదం నుండి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడిన విషయం అవగతం అవుతుంది. ప్రమాద సమచారం అందుకున్న రైల్వే శాఖల అధికారులు ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది రైల్వే సిబ్బంది యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, రాచకొండ కమీషనర్ ఇతర శాఖల అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. రైలు ప్రయాణికులందరిని కెబిఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు తరలించి భోజన వసతులు కల్పించారు. కొంతమంది రైలు కట్ట మార్గాన హైద్రాబాద్ మెయిన్ రోడ్డుకు చేరుకొని బస్సులలో సికింద్రాబాద్‌కు వెళ్లారు.

**విచారణకు ఆదేశం .. దక్షిణ మధ్య రైల్వే జిఎం**

రైలు ప్రమాదంపై దక్షిణ మధ్య రైల్వే జీఎం ఏకే జైన్ విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులను సికింద్రాబాద్ స్టేషన్ తరలిస్తున్నామని ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎన్‌డీఆర్‌ఎస్ బృందం సహాయక చర్యల్లో పాల్గొన్నదని తెలిపారు.

**తీవ్రభయాందోళనకు గురైన ప్రయాణికులు**

ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడిన ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమ సామాగ్రి అంతా ఖాళీ బూడిద అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం హైద్రాబాద్‌కు వెళ్తున్నానని తన సర్టిఫికేట్లన్ని రైల్లోనే ఉన్నాయని అవి నా కళ్లముందే కాలిపోయాయని ఓ యువతి కన్నీరుమున్నీరు అయ్యింది. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో వైద్య చికిత్స కోసం వస్తున్న ప్రయాణికులు నగదు డబ్బు, బట్టలు, తులం బంగారం, వస్తువులు మంటల్లో కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. షిరిడి దర్శనానికి వెళ్తున్న కుటుంబం ఎస్4లో ప్రయాణిస్తున్నారు. అదే భోగిలోనే మంటలు వ్యాపించాయి. ఆందోళనతో పిల్లలతో పాటు రైలు దిగి ప్రాణాలు దక్కించుకున్నారు. కానీ వెంట తెచ్చుకున్న బ్యాగులన్నీ మంటల్లో కాలిపోయిన ఆవేదన మిన్నంటాయి.

**రెండు రైళ్లు రద్దు .. 4 రైళ్లు దారి మళ్లింపు**

ఈ ప్రమాదం కారణంగా సికింద్రాబాద్ రేపల్లె, సికింద్రాబాద్ – మన్నూర్ రైళ్లను రద్దు చేసినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. సికింద్రాబాద్ తిరువనంతపురం, శబరి ఎక్స్‌ప్రెస్ వయా కాజీపేట, విజయవాడ, సికింద్రాబాద్, హౌరా, ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ వయా కాజీపేట, విజయవాడ, గుంటూరు వెళ్లే రైలు కాజీపేట మీదుగా మళ్లించినట్లు తెలిపారు.

**ఈ ప్రమాదానికి ఇటీవల వచ్చిన లేఖకు సంబంధం లేదు**

ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన మంటల ఘటనపై సిపిఆర్‌ఓ రాకేశ్ స్పందిస్తూ పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరమే ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామన్నారు. ఈ ప్రమాదానికి ఇటీవల వచ్చిన బెదిరింపు లేఖకు సంబంధం లేదన్నారు. అయితే బెదిరింపు లేఖపై విచారణ కొనసాగుతుందన్నారు. మరో వారం రోజుల్లో ఒడిస్సా తరహా ఘోర రైలు ప్రమాదం జరగబోతుందంటూ బీహెచ్ఈఎల్‌కు చెందిన ఓ వ్యక్తి సౌత్ సెంట్రల్ రైల్వేకు లేఖ రాసిన విషయం తెలిసిందే. అతని గోపాలపురం పోలీఉలు అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హైద్రాబాద్ ఢిల్లీ మార్గంలోని ఈ ఘటన జరుగుతుందని సదరు వ్యక్తి ఆ లేఖలో పేర్కొన్న విషయం తెలిసిందే.



శుక్రవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సమక్షంలో ఎన్‌సిసి, ఎస్‌బిఐ ఒప్పందం కుదుర్చుకొంటున్న దృశ్యం

# సప్లిమెంటరీ ఫలితాలు

≫తెలిసిందే. ఇంటర్ సెకెండియర్ పరీక్షలకు 1,29,494 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరు కాగా వారిలో 59, 669(46శాతం) మంది పాసయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 11,013 మంది పరీక్షకు హాజరైతే అందులో 6579 (60శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 51,089 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 25,910(51శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 78,405 మంది పరీక్షకు హాజరు కాగా అందులో 33,759 (43శాతం) మంది పాస య్యారు. 8 మందిపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. 8 మంది ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు. విద్యార్థులకు సంబంధించిన షార్ట్ మెమోలను రేపటి(శనివారం) నుంచే అందు బాటులో ఉంచనున్నారు. కలర్ ప్రింట్‌అవుట్‌లను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఇంటర్ బోర్డు ప్రకటించింది. విద్యార్థులు రీకౌంటింగ్ రీవెరిఫికేషన్‌కు సంబంధించి ఈ నెల 8 నుంచి 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు.

**ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలు..**

ఇంటర్ మొదటి సంవత్సరంలో రెగ్యులర్ విద్యార్థులు 2,52,055 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 1,57,741 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో 1,12,165 మంది ఇంప్రూ మెంట్ పరీక్షలు రాయగా.. నాన్ ఇంప్రూమెంట్ విద్యార్థులు 45,576 మంది ఉన్నారు. మొత్తంగా 63 శాతం మంది పాసయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 18,697 మంది పరీక్షకు హాజరు కాగా.. వారిలో 10,319 మంది(55 శాతం) మంది పాసయ్యారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 1,16,292 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా వారిలో 79,801 (68. 62శాతం) మంది పాసయ్యారు. బాలురు 1,35, 763 మంది పరీక్షకు హాజరైతే అందులో 77,940 (57.40 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. మాల్‌ప్రాక్టీస్ కేసులు జనరల్ విద్యార్థులపై 31 కేసులు నమోదు కాగా.. ఒకేషనల్ విద్యార్థుల్లో ఒక కేసు నమోదు చేశారు. జనరల్ విద్యార్థుల్లో ఒకరి రిజల్ట్‌ను విత్‌హెల్డ్‌లో పెట్టారు.

# విపక్షాలవి పార్టిషన్

≫ ఇప్పుడు నేను పోత బిడ్డా సర్కార్ దవాఖానాకు' అనేంత గొప్పగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మార్పు వచ్చిందని తెలిపారు.

**సోలిపేట రామచంద్రారెడ్డి విగ్రహం ఏర్పాటు: హరీష్‌రావు**

బంజారాహిల్స్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సోలిపేట రామచంద్రారెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొని నివాళులు అర్పించారు. సిద్దిపేటకి. తెలంగాణ ప్రాంతానికి రామచంద్రారెడ్డిచేసిన సేవలు మరువలేనివని హరీశ్‌రావు అన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి రాజ్యసభ వరకు అన్ని హోదాల్లో హుందాగా పనిచేశారని గుర్తు చేశారు. సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రైతులకు చేసిన సేవలు మర్చిపోలేమన్నారు. ఎంతో క్రమశిక్షణ కలిగిన నాయకుడని,మంచి పుస్తకాలు చదవడమే కాకుండా ప్రతి విషయాన్నిఅధ్యయనంచేసి నలుగురికి పంచాలనే సహృదయులు అన్నారు. రామచంద్రారెడ్డి విగ్రహాన్ని వారి కుటుంబసభ్యులు ఎక్కడ స్థాపించాలని కోరుకుంటారో అక్కడ స్థాపించ డానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు.

# బహిష్కరిస్తున్నాం..

≫ కాదన్నారు. రూ.4వేల పింఛన్‌ను రాహుల్‌గాంధీ ఏ హోదాలో ప్రకటించారు అని ప్రశ్నించారు. హోదాలేని నాయకులు ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు. 55 సంవత్సరాల పాటు తెలంగాణను రాబందుల్లా వేధించుకొని తిన్న కాంగ్రెస్ పార్టీ... రాహుల్ గాంధీ ముత్తాత నుంచి రాహుల్ దాకా కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్, బిజెపి పుట్టు పూర్వోత్తరాలు మొత్తం తెలంగాణ ప్రజలకు తెలుసు, ఆ పార్టీల నాయకులు కొత్త బిచ్చగాళ్లుగా వస్తున్నారు అని కెటిఆర్ విమర్శించారు. పాత రాబందులు నేడు బహురూపు వేషాల్లో మళ్లీ వచ్చినంత మాత్రాన తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు.

ధరణి పోర్టల్ విషయంలో రేవంత్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని కెటిఆర్ విమర్శించారు. వేల కోట్లు అంటూ రేవంత్ ఇష్టారీతిన మాట్లాడు తారని, ఆయన నోట్లో నుంచి వేల కోట్ల మాట తప్ప ఇంకో మాటరాదని, ఆయన మతిస్థిమితంగా లేదన్నారు. గాంధీ భవన్‌లోనే గాడ్సేలు ఉన్నారని, గాంధీభవన్‌లో గాడ్సే దూరారని తాము చెప్పామ న్నారు. రేవంత్ ఏ రోజూ మోడీని విమర్శించలే దని, రేవంత్‌రెడ్డి వందశాతం ఆర్ఎస్ఎస్ మనిషి, బిజెపి మనిషి అని పేర్కొన్నారు. మోడీని పల్లెత్తు మాట అనకుండా కాపాడుతున్న వ్యక్తి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానిం చారు. రేవంత్‌రెడ్డికి ఏదైనా ఆధారాలు ఉంటే కేంద్ర సంస్థలకు సైతం అందించి విచారణ చేయించుకో వచ్చాన్నారు. ధరణి ఎంత సఫలమైందో మేం ప్రజలకు వివరిస్తామని తెలిపారు. భూ దందాలు, అక్రమణలు చేసేవాళ్లకు ధరణి నచ్చడం లేదన్నారు. సమాచారహక్కు చట్టం ద్వారా అడ్డగోలుగా డబ్బులు సంపాదించిన రేవంత్ రెడ్డి ఈ రోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ అయితే ఓర్వలేక పోతున్నారన్నారు. ఆయన భూ దందాలు ధరణి ద్వారా సాధ్యమవుతలేదని ఆయన ఆక్రోశం అని వ్యాఖ్యానించారు.గత మూడు సంవత్సరాలలో బిఆర్ఎస్ మోడీ మీద,బిజెపి మీద చేసిన విమర్శలలో కనీసం 10శాతం అయినా కాంగ్రెస్ పార్టీచేసిందా?అని ప్రశ్నించారు. మును గోడు, హుజూరాబాద్,నాగార్జునసాగర్, దుబ్బాకలో కాంగ్రెస్,బిజెపి కలిపి పని చేశాయన్నారు. ఇవన్నీ ప్రజలకు గుర్తుంచుకుంటారని, ప్రజలు అమాయకులు కాదని, బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని పేర్కొన్నారు. మోడీపైన తలవంచకుండా పోరాటం చేసే వ్యక్తి ఎవరో దేశ ప్రజలందరికీ కూడా అవగాహన ఉందని అందుకే మహారాష్ట్ర లాంటి చోట కూడా కెసిఆర్ పర్యటనకు మంచి స్పందన లభిస్తుందన్నారు. జాతీయ కూటములు అనేది మాటల్లోనే ఉంటుందని, చేతల్లో కుదరదన్నారు.

# టమోటా రూ. 250

≫ తక్కువ రోజులు నిల్వ ఉంటాయి. ఇదికూడా వాటిధరలపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. గురువారం ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్ పూర్‌లో కిలో టమాటా 162 రూపాయలు పలికింది. దేశవ్యాప్తంగా సగటుధర 95.58గా ఉంది.

కోల్‌కత్తాలో 152, ఢిల్లీలో 120, చెన్నైలో 117, ముంబయిలో 108 చొప్పున ధరలు నడుస్తున్నాయి. రాజస్థాన్‌లోని చురులో అత్యల్పంగా కిలో టమాటా 31రూపాయలు పలికింది. ధరలు ఒక్కసారిగాపెరగడంతో టమాటాలు కొనాలంటే జనం జంకుతున్నారు. ఈ నేపథ్యంలో పలు రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా రాయితీతో టమాటాలను తక్కువధరకు అందచేస్తున్నారు. ఎపి ప్రభుత్వం కిలో రూ.50 చొప్పున ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి విక్రయిస్తోంది.

# విద్రోహమా?

≫రైనా ఆ బ్యాగులో బాంబులు లేదా సిగరేట్లు కాల్చివేశారా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ బ్యాగుకు సంబంధించిన ప్రయాణికులు ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ స్టార్ట్ అయిన నుండి భోగిలో ఉన్నట్లు ప్రమాదాన్ని పసిగట్టి చైన్ లాగిన విజయవాడ ప్రయాణికులు చెప్తున్నారు. ఈ ప్రమాదంపై రైల్వే క్లూస్ టీం రంగంలోకి దిగింది. మంటల్లో దగ్ధమైన భోగిల ప్రయాణికుల స్టేట్మెంట్ రికార్డు చేశారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:07/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 564124
2nd Prize Rs.7000/- 33304
3rd Prize Rs.3500/-
10216 13059 22172 25923 67576
68803 79979 85485 89484 96940
4th Prize Rs.200/-
0327 1504 3194 5841 6261 6521 7342
7612 9343 9660
5th Prize Rs.100/-
0832 1283 1449 2143 2326 3443 5584
7783 8977 9651
6th Prize Rs.50/-
0097 1181 2637 4787 6303 7539 8924
0119 1328 2692 5125 6308 7656 8986
0206 1363 2784 5250 6402 7758 9083
0250 1585 2978 5541 6494 7827 9236
0455 1627 3107 5553 6565 7857 9332
0461 1640 3360 5698 6789 7934 9333
0470 1703 3714 5960 6906 8002 9373
0653 1854 3728 5975 7008 8371 9416
0655 2247 3888 5976 7048 8427 9510
0746 2290 4145 6064 7075 8445 9978
0852 2427 4252 6142 7131 8487
0913 2454 4294 6159 7171 8533
0991 2507 4341 6195 7353 8756
1017 2571 4536 6218 7504 8818
1109 2585 4546 6246 7524 8840

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 236986
2nd Prize Rs.7000/- 39215
3rd Prize Rs.3500/-
04990 13103 59224 65068 69523
70994 75612 86878 93894 95218
4th Prize Rs.200/-
3523 3832 4748 6737 6884 8962 9613
9922 9983 9991
5th Prize Rs.100/-
0171 3457 3963 6314 6813 6859 6932
7303 8785 9769
6th Prize Rs.50/-
0180 1924 3405 4491 5751 7476 8861
0219 1977 3451 4492 5847 7796 8908
0726 1990 3632 4727 5862 7851 8930
0790 2296 3649 4812 5940 7860 9163
0794 2504 3686 4820 6153 8095 9252
0843 2509 3726 4909 6337 8243 9525
1341 2528 3736 4959 6359 8442 9557
1350 2540 3774 4979 6368 8457 9667
1369 2618 4060 5170 6586 8485 9702
1434 2735 4091 5192 6605 8495 9990
1490 2836 4132 5332 6750 8497
1528 2845 4163 5513 6752 8500
1618 3158 4281 5540 6821 8667
1631 3205 4354 5592 7411 8745
1803 3377 4415 5749 7412 8854

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:07/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 399871
2nd Prize Rs.7000/- 68751
3rd Prize Rs.3500/-
19563 24762 28598 56621 80310
82675 84762 90063 93956 95503
4th Prize Rs.200/-
0079 0474 0489 1495 2391 4106 4791
6008 6773 6877
5th Prize Rs.100/-
0210 1726 2930 3509 4393 5524 5706
5772 9491 9955
6th Prize Rs.50/-
0124 1198 3053 4983 6414 7606 9093
0276 1224 3072 5020 6434 7732 9203
0314 1272 3102 5053 6583 7800 9251
0339 1371 3138 5363 6800 7898 9357
0407 1851 3140 5374 6926 7945 9370
0416 1923 3194 5483 6951 8064 9530
0578 2221 3305 5540 6999 8205 9705
0602 2227 3552 5734 7012 8456 9751
0821 2265 3841 5790 7084 8461 9904
0880 2352 4038 5949 7236 8643 9990
0897 2782 4073 5986 7261 8711
0989 2837 4427 6081 7392 8757
1004 2885 4583 6163 7494 8761
1040 2993 4587 6290 7578 8832
1077 3008 4652 6298 7604 9061

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 592759
2nd Prize Rs.7000/- 08564
3rd Prize Rs.3500/-
01128 13210 19826 25885 32092
40836 52835 56270 56463 68208
4th Prize Rs.200/-
0741 0967 1412 1621 2968 4716 4924
4973 5734 8572
5th Prize Rs.100/-
4292 4670 4705 5034 5584 5806 5991
8005 8661 9265
6th Prize Rs.50/-
0160 1155 2467 3793 5337 7253 9022
0245 1169 2604 4044 5496 7415 9187
0268 1258 2655 4090 5606 7427 9347
0410 1535 2754 4321 5853 7472 9431
0441 1572 2761 4377 5866 7539 9460
0519 1703 2907 4403 5903 7638 9546
0546 1733 3048 4441 6156 8195 9664
0582 1788 3126 4643 6262 8231 9699
0608 1827 3227 4695 6276 8423 9907
0697 1974 3249 4738 6382 8827 9945
0728 2101 3288 4939 6405 8852
0916 2118 3332 4947 6499 8910
0954 2123 3530 4994 6528 8963
1078 2358 3697 5060 6532 8978
1106 2460 3771 5243 7222 9010

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:07/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 425435
2nd Prize Rs.7000/- 32861
3rd Prize Rs.3500/-
32831 35053 42300 43116 50117
58420 75513 77115 91433 98837
4th Prize Rs.200/-
0088 0176 0696 0725 3907 3974 7851
8957 9821 9893
5th Prize Rs.100/-
0209 0735 1606 3460 3601 6663 7891
8401 9032 9974
6th Prize Rs.50/-
0143 1654 3653 4619 6499 8017 9045
0174 1718 3837 4771 6602 8241 9169
0210 1877 3875 4774 6659 8321 9170
0285 1993 4092 4822 6677 8380 9508
0340 2026 4109 4931 6874 8388 9583
0542 2058 4232 4959 6971 8510 9640
0657 2310 4284 4964 6976 8536 9801
0705 2352 4287 5047 7057 8654 9864
0990 2465 4301 5078 7275 8673 9947
1131 2529 4339 5472 7286 8699 9967
1183 2562 4342 5579 7532 8828
1474 2628 4443 5775 7603 8874
1569 2883 4533 6140 7683 8901
1603 2895 4557 6408 7863 8998
1604 3456 4598 6461 8013 9041

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 118147
2nd Prize Rs.7000/- 48457
3rd Prize Rs.3500/-
09176 22599 29884 36658 66544
82627 93184 95953 96404 97392
4th Prize Rs.200/-
0054 0075 0278 1623 2691 2983 3860
4267 6589 7924
5th Prize Rs.100/-
1035 2062 2695 2892 4877 5308 5518
8358 9158 9557
6th Prize Rs.50/-
0248 2055 2875 3974 5857 8099 9303
0361 2078 2921 4060 5979 8162 9363
0477 2110 2967 4299 6003 8464 9375
0503 2169 3028 4526 6005 8598 9401
0595 2197 3063 4553 6116 8706 9428
0702 2257 3072 4566 6370 8741 9465
0744 2269 3162 4659 6568 8781 9499
0897 2321 3225 4819 6612 8833 9710
1072 2346 3302 4983 6882 8845 9730
1360 2347 3431 5149 7017 8859 9776
1440 2598 3749 5330 7031 8933
1465 2603 3759 5567 7340 8969
1746 2612 3775 5632 7430 9110
1773 2660 3798 5658 7450 9177
1837 2703 3852 5687 7804 9295

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:07/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 947612
2nd Prize Rs.7000/- 26531
3rd Prize Rs.3500/-
02752 38471 42700 44620 51966
53243 64631 69874 75678 92061
4th Prize Rs.200/-
0996 1236 2329 2424 2878 5279 5288
6174 9136 9671
5th Prize Rs.100/-
0460 1738 4162 4351 6052 6888 7519
7688 7871 8817
6th Prize Rs.50/-
0090 1589 2685 4504 5950 7116 8991
0148 1637 2692 4651 6019 7261 9090
0208 1806 2931 4677 6104 7263 9360
0252 1873 3062 4837 6210 7706 9416
0273 1881 3161 4883 6307 7744 9621
0417 1946 3204 4905 6442 7756 9638
0724 1995 3388 4990 6467 7805 9877
0802 2178 3712 5026 6476 7820 9896
0831 2322 3764 5100 6491 7897 9932
0887 2440 3905 5159 6523 8131 9957
0910 2441 4065 5599 6768 8313
0962 2493 4072 5619 6813 8376
1220 2529 4275 5623 6843 8653
1231 2606 4286 5816 6934 8796
1531 2653 4292 5937 7088 8958

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 454670
2nd Prize Rs.7000/- 45707
3rd Prize Rs.3500/-
03784 26536 28822 72800 78429
81476 82799 90555 94658 95112
4th Prize Rs.200/-
0519 1103 1763 1782 3357 7352 7387
7708 8016 8783
5th Prize Rs.100/-
0689 0783 1303 2109 4157 5452 7062
7626 7991 9894
6th Prize Rs.50/-
0015 1394 3169 4755 6527 7452 9124
0050 1450 3201 5076 6550 7527 9250
0291 1480 3254 5079 6566 7662 9264
0763 1669 3275 5214 6573 7882 9419
0889 1707 3318 5277 6580 8072 9427
0916 1885 3330 5366 6585 8158 9530
0994 2270 3518 5416 6613 8187 9613
1109 2307 3801 5605 6650 8192 9616
1166 2518 3883 5669 6832 8389 9827
1200 2702 3901 5713 6945 8458 9842
1203 2840 4283 5805 6993 8509
1309 2921 4339 6115 7054 8646
1311 2929 4340 6211 7117 8746
1332 3012 4372 6244 7232 8936
1366 3023 4483 6355 7412 9098

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:07/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 328967
2nd Prize Rs.7000/- 57259
3rd Prize Rs.3500/-
01608 04052 19307 28158 28725
61165 72058 81516 87794 98583
4th Prize Rs.200/-
1706 2179 2273 2527 3027 3372 8209
8305 8743 8922
5th Prize Rs.100/-
0311 1162 1220 4597 5460 7053 7262
8040 9702 9997
6th Prize Rs.50/-
0193 1399 3078 4304 5903 7669 8986
0208 1738 3161 4531 5911 7786 9216
0225 1787 3282 4545 6006 8015 9225
0240 2158 3317 4587 6432 8090 9228
0391 2265 3327 4924 6510 8130 9323
0449 2284 3333 5029 6625 8266 9325
0452 2371 3352 5204 6741 8281 9358
0474 2400 3356 5264 6796 8297 9649
0579 2415 3358 5343 6870 8377 9757
0794 2473 3483 5369 6934 8469 9969
0994 2520 3614 5414 6961 8513
1033 2832 3733 5463 7242 8756
1217 2848 3791 5606 7245 8833
1259 2883 3842 5774 7272 8897
1325 2955 4144 5792 7429 8954

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 536353
2nd Prize Rs.7000/- 62378
3rd Prize Rs.3500/-
01640 09937 25169 46735 62041
68027 71020 81814 83607 93095
4th Prize Rs.200/-
0025 0281 0343 2363 3920 4427 5693
8603 8682 9312
5th Prize Rs.100/-
0020 1017 1862 2196 4123 4944 5827
7118 8187 9517
6th Prize Rs.50/-
0103 2194 3671 4633 5559 7915 9159
0130 2234 3741 4654 5690 7935 9194
0188 2355 3748 4710 5949 8069 9235
0275 2373 3810 4723 6078 8080 9272
0987 2616 3934 4813 6303 8191 9325
1331 2862 4081 4879 6687 8372 9343
1390 2916 4112 4911 6704 8480 9365
1456 2929 4127 4932 6927 8525 9383
1509 3058 4143 4969 7157 8675 9433
1541 3142 4163 5259 7258 8746 9962
1687 3219 4183 5283 7332 8870
1925 3379 4186 5316 7429 8925
1998 3397 4235 5342 7448 8952
2002 3527 4241 5413 7505 8972
2130 3582 4282 5504 7704 9149

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:07/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 929522
2nd Prize Rs.7000/- 42947
3rd Prize Rs.3500/-
18284 18731 29851 31698 53148
64375 75596 86320 97209 97632
4th Prize Rs.200/-
0313 0419 0846 2732 3564 3807 4557
4701 5342 6651
5th Prize Rs.100/-
0880 2582 3391 4499 5682 5986 7366
7699 8407 9234
6th Prize Rs.50/-
0000 1570 2749 4125 5932 7588 9227
0030 1675 2817 4262 6117 7753 9249
0222 1786 2915 4462 6148 7827 9264
0559 1926 3127 4467 6153 8188 9273
0674 2030 3236 4541 6199 8526 9462
0685 2041 3355 4572 6204 8640 9470
0732 2108 3398 4661 6271 8708 9488
0770 2215 3589 4823 6325 8710 9581
0970 2307 3598 4833 6389 8820 9615
0975 2449 3659 4851 6699 8848 9707
1006 2464 3664 4886 6820 8867
1220 2551 3696 5528 7210 8921
1239 2643 3763 5730 7260 9044
1307 2644 3838 5821 7293 9068
1403 2659 3971 5835 7333 9136

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 139257
2nd Prize Rs.7000/- 52934
3rd Prize Rs.3500/-
17266 17713 28550 39648 41476
52385 63348 74653 85331 96854
4th Prize Rs.200/-
1919 2279 2611 2972 4465 6959 6965
7843 8008 8897
5th Prize Rs.100/-
0109 0217 0548 1861 3305 3416 5397
5862 6513 7152
6th Prize Rs.50/-
0000 1566 2948 4345 6709 8075 9269
0005 1605 2975 4582 6874 8385 9288
0278 1608 3018 4595 6914 8399 9321
0420 1782 3041 4877 7019 8406 9475
0456 1853 3052 5046 7096 8425 9494
0539 1978 3116 5100 7142 8465 9596
0792 2106 3412 5114 7200 8519 9662
0881 2154 3560 5249 7235 8525 9810
0889 2476 3778 5265 7326 8555 9821
1064 2627 3935 5394 7364 8679 9992
1111 2660 3988 5702 7375 8734
1137 2756 4039 5853 7460 8764
1144 2796 4106 5878 7494 8801
1276 2804 4176 5958 7603 9115
1455 2877 4192 6098 7754 9267

# డ్రగ్స్‌పై పంజా

నబుసై ఊరఫ్ క్వెకు ఇసుమన్ క్వామి (37) ఓ డ్రగ్స్ స్మగ్లర్. ఇతను 2011లో మెడికల్ వీసాపై భారత్‌కు వచ్చి ఆ తరువాత తప్పుడు పత్రాలతో ఇక్కడే వుంటూ బెంగళూరులో స్థిరపడ్డాడు. ఇతని మిత్రుడు నైజీరియాకే చెందిన ఒకేకె చిగోజి బ్లెస్సింగ్ (32) కూడా డ్రగ్స్ స్మగ్లర్. ఇతరు 20 12లో భారత్‌కు బిజినెస్ వీసాపై వచ్చి ఆ తరువాత తప్పుడు పత్రాలతో ఇక్కడే వుంటూ బెంగళూరులో స్థిరపడ్డాడు. వీరి సహచరుడు డ్రగ్స్ స్మగ్లర్ అయిన నైజీరియా వాసి ఇకెం ఆస్టిన్ ఒబాక అలియాస్ కింగ్‌స్లె (41) తప్పుడు పత్రాలతో ఇక్కడే వుంటూ బెంగళూరులో స్థిరపడ్డాడు. వీరిలో అగ్‌బోవో మాక్స్‌వెల్ నబుసై తప్పుడు పత్రా లతో నైజీరియా పాస్ పోర్టును వీసాను తయారు చేయగా మిగతా ఇద్దరు తప్పుడు పత్రాలతో వున్నారు. ఇలా ముగ్గురు నైజీరియన్లు దశాబ్దకాలంగా భారత్‌లో అక్రమంగా వుంటూ మాదకద్రవ్యాల స్మగ్లింగ్ చేయసాగారు. బెంగళూరులోని అచ్యుతనగర్‌లో కాలేజి విద్యార్థులు ఎక్కువగా వుండే చోట ఈ ముగ్గురు స్మగ్లర్లు మకాం వే సి అక్కడి విద్యార్థులకు మాదకద్రవ్యాలను అలవాటు చేసి, దండిగా సంపాదించసాగారు. వీరి ముఠాలో హైదరాబాద్‌కు చెందదిన సాయి ఆకాష్ (25), తుమ్మ భాను తేజారెడ్డి (23), కేరళకు చెందిన సంజయ్ సునీల్ కుమార్ (27), నైజీరియాకు చెందిన మాజీ అనే మహిళ (ఈమె ఫరారీలో వుంది) కూడా వుంది. ఇలా వీరంతా కలిసి బె ంగళూరు కేంద్రంగా చాలా కాలంగా మాదకద్రవ్యాల స్మగ్లింగ్ చేయసాగారు. వీరి లావాదేవీలు ఎవరికి అనుమానం రాకుండా పక్కాగా వుంటాయి. ఇందుకోసం ఈ ము ఠా కోయంబత్తూరులో కెనరా బ్యాంకులో ఖాతా తెరిచింది. అగ్‌బోవో మాక్స్‌వెల్ నబుసై పేరిట ఈ ఖాతా వుంది. తమతో లావాదేవీలు నిర్వహించే వారి నుంచి ఆన్‌లై న్‌లో ఈ ముఠా ముందుగా ఈ ఖాతాలో డబ్బులు జమా చేయించుకునేది. ఆ తరువాత మాదకద్రవ్యాలు కావాలనుకునే వారికి తామెవరో తెలియకుండా వుండేందుకు ఎంపిక చేసిన నిర్జన ప్రాంతాలలో డ్రగ్స్‌ను చిన్నపాటి ప్యాకెట్లలో వుంచి దీనిపై కొనేవారికి సమాచారం ఇచ్చేది. కొన్ని సందర్భాలలో ముఠాలలోని సాయి ఆకాష్, సంజ య్ సునీల్ కుమార్, భాను తేజరెడ్డిల చేత డెలివరి చేయించేవారు. ఇలా ఈ ముఠా వ్యవహారాలు బెంగళూరు కేంద్రంగా చాలా కాలంగా కొనసాగుతున్నా ఎవరికి ఎలా ంటి అనుమానం రాలేదు. తమ వ్యాపారానికి అవసరం అయిన మాదకద్రవ్యాలను ఆన్‌లైన్ ద్వారా విదేశాల నుంచి తెప్పించుకుని ఇక్కడ గప్‌చిప్‌గా అన్నింటిని చక్కబెట్టేస్తున్న ఈ ముఠాకు చెందిన సాయి సంజయ్ సునీల్ కుమార్, భాను తేజరెడ్డిలు ఇటీవల హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల కేసులో పట్టుబడడంతో అక్కడి ముఠాకు సంబ ంధించిన సమాచారం బట్టబయలయ్యింది. దీంతో టి.నాబ్ అధికారులు నెల రోజుల పాటు బెంగళూరులో మకాం వేసి నైజీరియా స్మగ్లర్లతో పాటు మొత్తం గ్యాంగ్‌కు స ంబంధించిన సమాచారం రాబట్టారు. కాగా ఈ ముఠా గురించి బెంగళూరు పోలీసులకు కూడా సమాచారం లేదు. టి.నాబ్ అధికారులు దీనిపై బెంగళూరు పోలీసులకు సమాచారం అందించి అక్కడి అధికారుల సహకారంతో దాడులు చేసి ముఠా గుట్టును రట్టు చేశారు. ఆరు నెలల వ్యవధిలో ఈ ముఠా నాలుగు కోట్ల రూపాయల మా దకద్రవ్యాలు అమ్మినట్లు తేలింది.

# వరంగల్ రాక

≫ ఆదేశించారు. మోడీ పర్యటనకు అవాంతరాలు లేకుండా చూడాలని, బహిరంగ సభ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని డిజిపి ఆదేశించారు. ఇదే సమయంలో సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని ఆయన ఆదేశించారు. ప్రధాని పర్యటన సమయంలో వర్షం కురిస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వుండేలా చూడాలని డిజిపి కోరారు. ప్ర ధాని బహిరంగ సభకు వచ్చేవారు ఏ ఏ మార్గాలలో రావాలో...? ముందుగానే సూచించాలని, దీంతో పాటు వాహానాల పార్కింగ్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు.

## వారం - వర్జ్యం

**8-7-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
షష్ఠి తె.03-14; పూర్వాభాద్ర రా.02-19
వర్జ్యం ఉ.09-50 ల 11-19
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి లాభం.

**మిథునం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కర్కాటకం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేయాల్సి వస్తుంది.

**తుల:** శుభ యోగం. క్రయ-విక్రయాలు యథాతథం. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** స్త్రీలకు సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు.శుభ వార్తలు వింటారు.

**మకరం:** స్త్రీలకు సమస్యలు. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**కుంభం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. సమస్యలు తీరుతాయి.

**మీనం:** ఉద్యోగులకు ధన లాభం. పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో 80.5 శాతం ఉత్తీర్ణత

### బాలికలు 83 శాతం.. బాలురు 78 శాతం పాస్

**హైదరబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్‌లో నిర్వహించిన ఎస్ఎస్‌సీ- 2023 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఫలితాలను పాఠశాల విద్య శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

పరీక్షల్లో 80.59 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 14 నుంచి 22 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. వాటికి సంబంధించిన మూల్యాంకనాన్ని జూన్ 24 నుంచి 26 వరకు ముగించారు. రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 71,695 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 66,732 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 53,777 (80.59శాతం) మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు ప్రకటనలో తెలిపారు.

బాలుర ఉత్తీర్ణత శాతం 78.50 కాగా.. బాలికల ఉత్తీర్నత 83.50 శాతంగా ఉంది. పరీక్షలకు బాలురు 38,888 మంది హాజరు కాగా వారిలో 30,528(78.50శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 27,844 మంది పరీక్షలకు హాజరైతే వారిలో 23,249 (83.50శాతం) మంది పాసయ్యారు. షార్ట్ మెమోలను విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఈ నెల 18 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 45

### మరో మృతి ఇద్దరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 45 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,494కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,127మంది కోలుకోగా 1455 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,912కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,895కి చేరగా,80,21,265మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,016కి చేరింది. అందులో 68,34,039మంది కోలుకున్నారు. 71,944మంది మరణించారు.

# ప్రధాని రాక కోసం హన్మకొండ ముస్తాబు

- రూ.1,150 కోట్ల పనులకు శంకుస్థాపన
- వేలమంది పోలీసుల గట్టి బందోబస్తు, భద్రత ఏర్పాట్లు
- జనసమీకరణలో బిజెపి నేతలు

**ప్రభాతవార్త-హన్మకొండ:** ప్రధాని నరేంద్రమోడీ నాటి చారిత్రాత్మకమైన ఓరుగల్లు రానున్న సందర్భంగా ఓరుగల్లు నగరం ముస్తాబైంది. కాజి పేటలో రూ. 6,100 కోట వ్యవయంతో వ్యాగన్ ప్రాజెక్టుతోపాటు, సుమారు 5,500 జాతీయ రహదారుల నిర్మాణానికి పీఎం మోది నేడు హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో శంకుస్థాపనకు శ్రీకారం చుట్టనున్నారు. మోడీ రాక సందర్భంగా అధికార యంత్రాంగం పలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. అధికార యంత్రాంగంతో పాటు పోలీస్ అధికారులు సుమారు వేల మంది పోలీసుల ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర పోలీస్ బలగాల ప్రహార మధ్యలో పీఎం మోది పర్యటన జరుగనుంది. పీఎం ప్రత్యేక ఎలిక్యాప్టర్‌లో వరంగల్ నగర శివారులో ఉన్న మామునూరు ఏయిర్‌పోర్టులో దిగి రోడ్డు మార్గాన మొదటగా చారిత్రాత్మకమైన భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం భారీ ర్యాలతో, బిజెపి అగ్రనేతలతో హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానానికి చేరుకొని 6100 కోట్లతో కాజిపేటలోని అయోధ్యపురంలో 160 ఎకరాల్లో రైల్ వ్యాగెన్ తయారి పరిశ్రమకు భూమి పూజ చేయడంతో పాటు సుమారు 550 కోట్ల వ్యయంతో నిర్మించనున్న జాతీయ రహదారులకు శంకుస్థాపన చేయనున్నారు. 30 సంవత్సరాల తర్వాత మొట్ట మొదటి సారిగా ప్రధానమంత్రి మోడీ ఓరుగల్లుకు వస్తుండటంతో అటు అధికారులు, ఇటు బిజెపి శ్రేణులు పీఎం మోడి పర్యటను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలను అనంతరం జరిగే భారీ బహిరంగ సభకు జన సమీకరణకు బిజెపి శ్రేణులు కసరత్తు చేస్తున్నారు. గత వారం రోజులుగా అధికార యంత్రాంగం అంతా అభివృద్ధి పనుల శంకుస్థాపన పనుల కోసం విస్తృత ఏర్పాట్లు కేంద్ర రాష్ట్ర యంత్రాంగం తలమునుకులైంది. కాగా గత మూడు రోజుల నుండి కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నూతనంగా చేపట్టిన కిషన్‌రెడ్డితో పాటు మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జాతీయ అధ్యక్షురాలు డీటి అరుణ, హుజురాబాద్ ఎమ్మెల్యే ఎన్నికల క్యాప్టెన్ చైర్మన్ ఈట రాజేందర్‌తో పాటు స్థానిక బిజెపి శ్రేణులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అధికారికంగా జరిగే అభివృద్ధి శంకుస్థాపన భూమి పూజా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌ను పీఎంవో వర్గాలు ఆహ్వానించినప్పటికి సీఎం కేసిఆర్ కార్యక్రమానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను నెరవేర్చకుండా పీఎం పర్యటన ఏమిటని అధికార బిఆర్ఎస్‌తో పాటు, అధికార బిఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు మోడీ పర్యటనను వ్యతిరేకిస్తున్నారు. కాగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మోడీ పర్యటన బహిష్కరించాలని కమ్యూనిస్టు పార్టీలు, ప్రజా సంఘాలు పిలుపునివ్వడంతో ముందస్తు చర్యగా కమ్యూనిస్టు నేతలను ఎక్కడికక్కడ హౌజ్ అరెస్టు చేయడంతో పాటు సంబంధిత పోలీస్‌స్టేషన్‌ల నేతలను సిపిఐ నేతలను అరెస్టు చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం మోడి రాకను నిరసిస్తూ భారీ ర్యాలీ నిర్వహించి హన్మకొండ కలెక్టరేట్ ముందు ధర్నా చేయగా పోలీసులు సిపిఐ నేతలను అరెస్టు చేశారు. మోడీ రాక సందర్భంగా ఓరుగల్లు బిజెపి శ్రేణులు బిజెపి జెండాలతో స్వాగత తోరణాలతో పోటాపోటీగా పీఎం నరేంద్రమోడీకి స్వాగతం పలకడానికి భారీ ఫ్లెక్సీలను హోర్డింగ్‌ల ద్వారా ఏర్పాటు చేశారు. హన్మకొండ, వరం గల్, కాజిపేట, మూడు నగరాల త్రీసిటిని కాశాయమయమైంది.



హన్మకొండ నగర రహదారులపై ఏర్పాటు చేసిన బ్యానర్లు

# భూముల క్రమబద్ధీకరణ అర్హుల ఎంపికకు క్షేత్రస్థాయి బృందాలు

### భూ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
### రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరబాద్, జులై 7, ప్రభాతవార్త:** భూముల క్రమబద్ధీకరణ కోసం 2020 జూన్2 వరకు స్వీకరించిన దరఖాస్తు పరిశీలన అర్హుల ఎంపికకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపేందుకు అధికారులతో కూడిన బృందాలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా భూముల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ సూచించారు. శుక్రవారం రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ హైదరబాద్ నుంచి జిల్లాకలెక్టర్లు, జిల్లారెవెన్యూ అధికారులు, తహసీల్దార్‌లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జి ఓ 58, 59, 76, 118 కింద భూక్రమ బద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖా స్తులు, ధరణిలో నూత నంగా ఏర్పాటు చేసిన ఆప్షన్స్ అంశాలపై వివరణాత్మకంగా జిల్లా అధికారులకు మిట్టల్ సూచనలు చేశారు.

జివో 59 అనుసరించి పదిలక్షల రూపాయలకంటే అధికంగా చెల్లించాల్సి నవి 1458 దరఖాస్తులు వచ్చినవనీ ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీచేసి చెల్లింపులు చేసేలా చూడాలని ఆయన ఆదేశించారు. అలాగే జీవో 59 అనుసరించి లక్షరూపాయల కంటే చెల్లింపులు జరపాల్సి నవి 3689 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని గణాంకాలతో నవీన్ మిట్టల్ గుర్తుచేశారు. వీటిని కూడా త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం చాలా తక్కువధరకు భూములు క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికి అలసత్వం వహించడం సరికాదని ఆయన అన్నారు.లబ్ధిదారులు త్వరగా ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన కోరారు. జీవో58 కింద గతంలో 20668మంది లబ్దిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు కసరత్తు వేగంగా జరుగుతున్నా 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని దీనిని త్వరగా రెండురోజులలోనే పూర్తిచేయాలని కలెక్టర్‌లకు మిట్టల్ సూచించారు. భూముల క్రమబద్ధీకరణ కోసం 2020 జూన్2 దరఖాస్తులు చేయడానికి అనుమతి ఇచ్చారు. జివో 58,59,76లకు అనుగుణ్యంగా సుమారు లక్షా 90వేల దరఖాస్తులు వచ్చాయని వీటిని నెలరోజుల గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్‌లను కోరారు.జివో 118 దరఖాస్తులను 15రోజులలో పరిష్కారం చేయాలని సూచించారు.

భూమి సమస్యల పరిష్కారం కోసం ధరణిలో కొత్తగా ఐదు మాడ్యుయేషన్‌లు అందుబాటులోకి తెచ్చామని ఆయన తెలిపారు. ధరణిలో చేరిన నకిలీ సర్వేనెంబర్లు డబుల్ సర్వేనెంబర్లు పరిష్కరించేదుకు, ఆధార్ సీడింగ్ సమయంలో పొరపాట్లు, పరిష్కారం కోసం తహసిల్దార్ లాగిన్‌లో జతచేశామని తెలిపారు. కంపెనీలకు మంజూరుచేసిన భూముల పట్టాదారుపాస్ బుక్‌ల తప్పుల విషయంలో కలెక్టర్ లాగిన్‌లో అందించామని తెలిపారు. రైతుభూమి ల్లతలు నాలా కన్వర్షన్ ప్రభుత్వభూముల్లో ఇంటి స్థలం మిస్సింగ్ సర్వేనెంబర్ సవరణ కోసం కలెక్టర్ లాగిన్‌లో పొందుపరిచామని తెలిపారు. ఆర్ ఎస్ ఆర్ ప్యూరిఫికేషన్ కోసం ముందుగా ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన వారివి మండలాలవారిగా గుర్తించాలని ఆయన సూచించారు. ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన 12546 కేసులు ఆర్ ఎస్ ఆర్ ప్యూరిఫికేషన్ కోసం వచ్చాయని ఆయన తెలిపారు.మిస్సింగ్ సర్వేనెంబర్లు, విస్తీర్ణ సవరణ, ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్లు పరిశీలించాలని కోరారు.

## 10వతేదీ నుండి 12వరకు త్రైమాసిక మెట్లోత్సవం

### మూడురోజులు సామూహిక భజనలు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 10వతేదీ సోమవారం నుండి 12వతేదీ బుధవారం వరకు మూడురోజులు త్రైమాసిక మెట్లోత్సవం జరుగుతుంది. తిరుపతిలోని రైల్వేస్టేషన్ వెనుక ఉన్న గోవిందరాజస్వామి సత్రాల్లో త్రైమాసిక మెట్లోత్సవం జరగనుంది. మూడురోజులపాటు ఉదయం సుప్రభాతం, సామూహిక భజన కార్యక్రమాలు చేపడతారు. సాయంత్రం సంగీత విభావరి, ప్రవచన కార్యక్రమాలు ఉంటాయి. జులై 10వతేదీ సాయంత్రం 4గంటలకు గోవిందరాజస్వామి ఆలయం నుండి మూడోసత్రం ప్రాంగణం వరకు శోభాయాత్ర నిర్వహిస్తారు. జులై 12వతేదీ ఉదయం 4గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చే భజన మండళ్ళ సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని దర్శించు కుంటారు. గతంలో ఎందరో మహానీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రిపర్వతాన్ని కాలినడకన అధిరోహించి స్వామివారి అనుగ్ర హం పొందారు. అలాంటివారి అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు పాత్రులు కావాలనితలంపుతో దాససాహిత్య ప్రాజెక్టు మెట్లోత్సవం కార్యక్రమం నిర్వహిస్తోంది.



### సమాజంలో మంచిని పెంపొందించేలా

# ఎస్వీబిసి ఉద్యోగులు పనిచేయాలి

### విశ్వవ్యాప్త గుర్తింపుపట్ల టిటిడి హర్షం

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** భక్తితో బాటు సమాజంలో మంచిని పెంపొం దించడానికి జరుగుతున్న కృషిని భవిష్య త్తులో మరింతగా ముందుకు తీసుకుపోవ డానికి ఎస్వీబిసి ఉద్యోగులు పనిచేయాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమిష్టి కృషితో ఛానల్ ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. ఛానల్ ప్రారంభమై 15సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ళ తమ ధర్మకర్తలమండలి హయాంలో ఎస్వీబిసికి ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్వీబిసి ద్వారా మరింత విస్తృతంగా చక్కటి ధర్మప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. కరోనా సమయంలో ప్రజలు ఇళ్ళనుండి బయటకు రావడానికి కూడా భయపడిన సమయంలో ఇఒ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా చక్కటి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేశారని చెప్పారు. సుందరకాండ,భగవద్గీత వంటి పారాయణాలు,ఇతర ఆధ్యాత్మిక కార్యక్ర మాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయన్నారు. తద్వారా ఛానెల్‌కు ప్రపం చవ్యాప్తంగా కోట్లాదిమంది వీక్షకులు పెరిగారని, ఎస్వీబిసి యూట్యూబ్, ఆన్‌లైన్ రేడియో భక్తుల ఆదరణ పొందుతున్నాయన్నారు. ఛానెల్ ఉద్యోగుల సంక్షేమానికి కూడా మరి న్ని చర్యలు తీసుకుంటా మన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లా డుతూ టిటిడి విద్యాసంస్థలతో బాటు సంస్కృత విశ్వవిద్యాలయంలోని పండి తులు, ప్రవచనకర్తలు, మేధావులను అనుసంధానంచేసి చక్కటి కార్యక్ర మాలకు రూపకల్పన చేశామన్నారు. జులై 3వతేదీ నుండి ప్రారంభమైన శ్రీమద్‌భాగవతం ప్రవచనానికి విశేషమైన స్పందనవస్తోందన్నారు. భక్తితోపాటు సమాజంలో మంచిని పెంపొందించేలా కార్యక్రమాలు ఉండాలన్నారు. వార్షికో త్స వం సందర్భంగా ఉద్యోగులకు నిర్వ హించిన క్రీడాపోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒఏవి ధర్మారెడ్డి, ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర పాల్గొని బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డుసభ్యుడు నందకుమార్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీ వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్వీబిసి బోర్డు సభ్యురాలు వసంతకవిత, సలహాదారుడు నాగదుర్గారావు పాల్గొన్నారు.



## గోల్‌మాల్ వ్యాపారం పేరిట రూ.200 కోట్ల టోకరా

- సిసిఎస్‌కు చిక్కిన కేటుగాళ్లు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** అదో గోల్‌మాల్ కంపెనీ. ఫర్‌ఫెక్ట్ హెర్బల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఢిల్లీ కేంద్రంగా ఏర్పాటైన ఆయుర్వేద ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తుల పేరిట అనేకరకాల వస్తువులను అమ్మడం ఈ కంపెనీ లక్ష్యం.



గోల్‌మాల్ వ్యాపారం పేరిట అమాయకులను ముంచిన కంపెనీకి చెందిన ఉత్పత్తులను పరిశీ లిస్తున్న కొత్వాల్ ఆనంద్. ఫొటోలో అదనపు సిపి ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్), డిసిపి శబరీష్ తదితరులున్నారు

ఇందుకోసం హైదరాబాద్ సహా దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో సెమినార్లు, సదస్సులను నిర్వ హించి చిరు వ్యాపారులను ఆకర్షించి వారి నుంచి 9999 వేల రూపాయల నుంచి పాతిక లక్షల రూపాయల వరకు వ్యాపార విస్తరణ పేరిట వసూలు చేయసాగింది. ఇ లా ఇప్పటి వరకు 200 కోట్ల రూపాయల వర కు ఈ కంపెనీ వసూలు చేసింది. ఇదే సమయంలో హైదరాబాద్ సహా అనేక నగరాలలో తమ కంపెనీ ఉత్పత్తులను అ మ్మేందుకు చిన్నపాటి దుకాణాలను కూడా తెరిచిం ది. ఈ దుకాణాలను అవుట్‌లెట్లుగా ప్రచారం చేసింది. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల వ్యాపారులను బుట్టలో వేసేం దుక 9999 రూపాయలు మొదలుకొని 25 లక్షల రూపాయల వరకు పలు పథకాలను తీసుకు వచ్చింది. 9999 రూపాయలు పెట్టుబడిగా పెట్టిన వారికి 36 నెలల పాటు ప్రతీ నెల 880 రూపాయల చెల్లింపులు, ఆ రు లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టిన వారికి 30 నెలల పాటు ప్రతీ నెల 30 వేల రూపాయల చెల్లింపులు, 25 లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టిన వారికి 36 నెలల పాటు ప్రతీ నెల లక్ష రూపాయల చెల్లింపులు చేయడంతో పాటు వ్యాపారంలో వచ్చిన లాభాలలో మూ డు నుంచి ఐదు శాతం కమీషన్ ఇస్తామని హామీ ఇ చ్చింది. ఇదే సమయంలో లాప్‌లాప్‌ల స్కీంలు, బంగారు నగల స్కీంలు, ద్విచక్ర వాహనాలు, కార్ల స్కీంలు ప్రారంభించి దేశ వ్యాప్తంగా వేలాది మంది నుంచి 200 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అయితే హైదరాబాద్‌కు చెందిన అంజాద్ జమా ఖాన్ ఫిర్యాదుతో ఈ కంపెనీ పై సిసిఎస్‌లో కేసు నమోదయ్యింది. దీనిపై విచారణ చేయగా ఈ సంస్థ మోసాలు నిజమేనని తేలింది. దీంతో ఈ కంపెనీకి చెందిన డైరక్టర్ రియాజుద్దీన్ అలియాస్ రియాజ్ అహ్మద్ సహచర వ్యాపారులు పూజా కుమారి, షకీలాలను గురువారం నాడు ఢిల్లీలో సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కంపెనీకి చెందిన అ మాంబాపతు ఉత్పత్తులను జప్తు చేశారు. వీరిని రిమాండుకు తరలించారు.

### మరో కంపెనీ నిర్వాహకుడు కూడా అరెస్టు

ఇదిలావుండగా ఇదే తరహాలో ఢిల్లీ కేంద్రంగా ఏర్పాటైన మేజోన ఈ మార్ట్ (ఓపిసి) ప్రైవేట్ లిమిటెడ్ అనే మరో గోల్‌మాల్ కంపెనీ నిర్వాహకుడు బాబి చౌదరి అలి యాస్ ఐజాజ్ అహ్మద్‌ను కూడా సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఇతను కూడా పలురకాల స్కీంల పేరిట దేశ వ్యాప్తంగా పలు నగరాలకు చెందిన అమాయకులను 12 కోట్ల రూపాయలను ముంచాడు. ఆహార ఉత్పత్తులను అమ్మేందుకుగాను సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేసి ఇదే సమయంలో మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీం అమ లు చేశాడు. ఇతనిపై అందిన ఫిర్యాదుతో సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి గురువారం నాడు ఢిల్లీలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించి రిమాండుకు తరలిం చారు. ఈ సమావేశంలో అదనపు సిపి ఏఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్)తో పాటు సిసిఎస్ డిసిపి శబరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైళ్ల రాకపోకలను పునరుద్ధరించిన అధికారులు

**హైదరాబాద్ (మెట్టుగూడ), జులై 7, ప్రభాతవార్త:** హౌరా...సికింద్రాబాద్ ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ రైల్లో బొమ్మాయిపల్లి...పగిడిపల్లి సెక్షన్ మధ్య బీబీనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదం జరిగిన కారణంగా నిలిచిపోయిన రైళ్ల రాకపోకలను సాయంత్రం 5.55 నుంచి ప్రారంభించారు. అగ్నిప్రమాద ఘటనలో ఐదు కోచ్‌లు అంటే ఎస్2 నుంచి ఎస్6 వరకు కాలిబూడిదయ్యాయి. పొగలు రావడంతో వెంటనే అప్రమత్తమైన రైల్లో ఉన్న సిబ్బం అల్లారం చైన్ లాగి రైలును నిలుపుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మంటలు వ్యాపించే కోచ్‌ల వద్దకు చేరుకుని రైల్లోని ప్రయాణికులందరిని అప్రమత్తం చేయడమే కాకుండా మంటలు చెలరేగి కోచ్‌లోని ప్రయాణికులందరిని సురక్షితంగా దింపడానికి సహాయం చేశారు. ఈ ఘటనలో అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రాణ అపాయం, గాయాలు జరుగలేదన్నారు.

ఈ ప్రమాదం జరిగిన వెంటనే సమాచారాన్ని తెలుసుకున్న జీఎం అరుణ్‌కుమార్ వెంటనే ఉన్నతాధికారుల బృంధంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. యాక్సిడెంట్ రిలీఫ్, మెడికల్ రిలీఫ్ వంటి సహాయక చర్యలను అందించే రైళ్లు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. జీఎం అక్కడికక్కడే సహాయక చర్యలను పర్యవేక్షించడంతో పాటు సికింద్రాబాద్ వైపు వెళ్లే రైళ్ల రాకపోకల నిర్వహణలో అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైల్లో చిక్కుకుపోయిన ప్రయాణికులను రైలుతో పాటు బస్సుల ద్వార సికింద్రాబాద్ స్టేషన్‌కు తీసుకువచ్చారు.

రైలు యొక్క ప్రభావితం కాని మిగితా కోచ్‌ల నుండి రైలును వేరు చేసి దానితో ప్రయాణికులను తీసుకువచ్చారు. దీంతో పాటు బాదిత ప్రయాణికులను తరలించేందుకు బస్సులను కూడా ఏర్పాటు చేశారు. చిక్కుకుపోయిన ప్రయాణికులకు స్నాక్స్, మంచినీటిని ఏర్పాటు చేశారు. రైలు కార్యకలాపాల సమాచారం అందించేందుకు హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు.

అదేవిదంగా సికింద్రాబాద్‌తో పాటు గుంటూరు వైపు వెళ్లే ప్రయాణికుల కోసం బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని దక్షిణ మధ్యరైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సిహెచ్ రాకేష్ పర్కొన్నారు.

### బహానాగ రైలు దుర్ఘటన..

## ముగ్గురు ఉద్యోగులను అరెస్టు చేసిన సిబిఐ

### సిగ్నల్ టాంపరింగ్ జరిగిందని కేసు నమోదు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఒడిషాలోని బాలాసోర్ జి ల్లా బహనాగ రైలు దుర్ఘటనకు సంబంధించి ఈ కేసును విచారిస్తున్న సిబిఐ శుక్రవారం నాడు ముగ్గురు రైల్వే ఉద్యోగులను అరెస్టు చేసింది. ఈ దుర్ఘటనలో 292 మంది చనిపోగా 1200 మందికి పైగా గాయపడడం తెలిసిందే. మృతుల్లో వంద మందికి పైగా మృతదేహాలను ఇప్పటికీ గుర్తించక పోవడంతో వాటిని భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌లో భద్రపరచడం విదితమే. సిగ్నల్ టాంప రింగ్ వల్లే ఈ దుర్ఘట న జరిగిందని రైల్వే శాఖ పేర్కొనడంతో పాటు దీనిపై సిబిఐ విచారణకు ఆదేశించింది. నెల రోజులుగా ఈ ఘటనపై విచారిస్తున్న సిబిఐ అధికారులు ఈ ప్రమాదానికి కారకులుగా బహనాగలో సీనియర్ సెక్షన్ ఇంజినీర్ (సిగ్నల్)గా వున్న అరుణ్‌కుమార్ మహంత, ఇంజినీర్ అమీర్ ఖాన్, టెక్నిషియన్ పప్పు కుమార్‌లను అరెస్టు చేశారు. వీరిపై నేరపూరిత కుట్రతో పాటు హత్య, సాక్ష్యాలను నాశనం చేయడం వంటి అభియోగాలు మోపారు.

## తిరుమలేశుని సేవలో రష్యన్‌భక్తులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** రష్యాకు చెందిన పలువురు భక్తులు వేంకటే శ్వరస్వామిని శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. హిందూ సాంప్రదాయం ప్రకా రం సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయంలోనికి చేరుకున్నారు. వీరంతా హిందూ ధర్మంపై, దేవునిపై భక్తివిశ్వాసంతో తిరుమలేశుని దర్శించుకున్నట్లు తెలిపారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న సేవలో సినీనటుడు శ్రీకాంత్ దంపతులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు శ్రీకాంత్,ఊహా దంపతులు కుమారుడుతో కలసి శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయంవద్దకు చేరుకున్న శ్రీకాంత్ దంపతులకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆల యం వెలుపలకు వచ్చిన వీరిని చూసేందుకు భక్తులు సుముఖత చూపారు.




**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or- https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| E152300022- Procurement of 125HP Centrifugal Pums for various areas of SCCL- 12.07.2023-12:00Hrs. |
| E082300104- Procurement of Gunk/Liquid Wrench Products for cleaning, Degreasing and rust removing during maintenance and Repair works on HEMM, Plant and Machinery- 14.07.2023- 17:00 Hrs. |
| E122300105- Transportation of Furnace Oil from storage & handling terminals of HPCL/BPCL, Visakhapatnam to SMS Support plant at Manuguru area of SCCL on two source basis for a period of two years - 15.07.2023 : 17:00Hrs. |
| E072300108- Procurement of Blast Monitoring Seismograph to various Areas of SCCL - 17.07.2023- 17:00Hrs. |
| E082300113- Procurement of FLP Well Glass Light Fittings with LED lamp 110V for use in UG Mines of all Areas- 19.07.2023- 17:00 Hrs. |
| E152300084- Procurement of Steel Wire Rope Slings for various areas of SCCL- 21.07.2023-17:00Hrs. |
| E172300119- CAMC for 1190 Nos. of EPSON make Printers of various models for a period of 2 years - 24.07.2023 - 17:00 Hrs. |
| E212300117- Procurement of Imported Heavy Duty Pipe Wrenches of RIDGID or RECORD LEADER make for Exploration Division - 24.07.2023- 17:00 Hrs. |
| E012300121- Conducting of Periodic Non Destructive Testing of Man Riding Chair Car & Chair Lift Systems at various UG Mines for a period of 2 years - 25.07.2023- 17:00 Hrs. |
| E062300115- Procurement of not less than 410 HP capacity Bulldozers- 4nos. and 410 HP capacity Bulldozer with Ripper - 1no. with spare parts and service supervision contract with cost for a period of 09 years/27,000 hours, whichever is earlier from the date of commissioning - 27.07.2023-17:00 Hrs. General Manager (Material Procurement) |

| NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time. |
|---|
| CRP/CVL/BPA/TN-17/2023-24, Dt: 29.06.2023- Laying of Cement Concrete flooring to the 90 No.s Houses of Ontimamidi R & R centre, Ullipitta Dorli, Bellampalli Area, Tiryani Mandal, Kumrambheem Asifabad dist., Telangana State. Rs. 1,52,26,349/-- 13.07.2023- 4.30 P.M. |
| CRP/CVL/BHP/TN-18/2023-24, Date. 30.06.2023- Supplying, Laying and Jointing of 350mm dia. DI water supply pipelines at following locations in Bhupalapalli Area a) from Rapid gravity filter bed unit to storage sump at Area Hospital b) From KTPP break pressure point to SCCL filter bed. Rs. 3,69,00,709/- - 15.07.2023- 4.30 P.M. General Manager (Civil) |

PR/2023-24/ADVT/MP/CVL/26

DIPR.No. 4054-PP/CL/Advt/1/2023-24. Dt: 07.07.2023

వార్త

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.

-ఎసెన్‌బర్గ్

# చేటు తెస్తున్న 'పొల్లు'మాటలు


కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు. నోరు జారితే చేయగలిగింది ఏమీ ఉండదంటారు. ఇంకా చెప్పాలంటే కొన్ని సున్నిత సమయాల్లో ఒక్క పొల్లుమాట మాట్లాడినా దాని ప్రభావం విపరీతంగా ఉంటుంది. బాధ్యతలు, అంతస్తులు, అధికారం పెరిగేకొద్దీ మాటలకు కూడా విలువ పెరుగుతుంది. కీలక పదవుల్లో ఉన్నవారు ప్రజాభిమానం పొందినవారు ప్రతివిషయంలో ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇదేదో చోటామోటా నాయకులో, గల్లీ లీడర్లో పరిణితి చెందని ఆవేశపరులు ఎవరో మాట్లాడితే అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ కీలక పదవుల్లో ఉంటూ మంత్రులుగా, శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎంతో అనుభవం సంపాదించి సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పెద్దరికం వెలగబెడుతున్నవారే అలా మాట్లాడితే ఏమనుకోవాలి. గతంలో అలా మాట్లాడిన పెద్దలెందరో ఇబ్బందులపాలై కనుమరుగైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఆనాడు అత్యంత సీనియర్ నాయకుడిగా చెలామణి అవుతున్న మణిశంకర్ అయ్యర్ అప్పట్లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసి దుమారం లేపారు. కాంగ్రెస్ పార్టీ ఆయనపై చర్యలు తీసుకున్నా ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అప్పుడే కాదు ఇప్పుడు కూడా నాయకులు అదుపుతప్పిపోతున్నారు. మాట్లాడే ముందు ఆలోచించడం లేదు. తెలుగురాష్ట్రాల్లో వివాదాస్పద మాటలకు కొదవ లేకుండాపోతున్నది. ఆలోచనారహితంగా మనసులో ఏదో పెట్టుకొని ఆవేశంతో మాట్లాడుతున్నారు. బాధ్యతలు మరిచి ముందు,వెనుక ఆలోచించకుండా మాటలు దొర్లుతున్నాయి. గతంలో తాము అలా మాట్లాడలేదు, పత్రికలు వక్రీకరిస్తున్నాయని సర్దిచెప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత తాము అలా మాట్లాడలేదని చెప్పే అవకాశాలు లేకుండాపోయాయి. ఒకవేళ చెప్పినా ప్రజలు నమ్మరు. ఇటీవల కొందరు నాయకుల నోటివెంట వెలువడుతున్న మాటలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో వారి విలువకే కాదు వారి పార్టీ ప్రతిష్టకు కూడా భంగం కలుగుతున్నది. అలా మాట్లాడడం వల్ల తమ పార్టీ పెద్దల నుంచి మంచి మార్కులను సంపాదించవచ్చునన్న భ్రమలో కొందరు నాయకులు రెచ్చిపోతున్నారు. మరికొందరు ప్రజాప్రతినిధులు అధికారులపై పొల్లుమాటలు దాటి చేయి చేసుకునేందుకు కూడా వెనుకాడడం లేదు. ఎంత పరుష పదాలతో ప్రత్యర్థులను తిడుతూ మాట్లాడితే అంత గొప్పగా మాట్లాడినట్లు భావిస్తుండడం అత్యంత దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. పత్రికల్లో రాయలేని భాష ఉపయోగిస్తున్నారు. అవన్నీ ఎలక్ట్రానిక్ మీడియాలో సామాజిక మాధ్యమాల్లోనూ యధాతథంగా వచ్చేస్తున్నాయి. ఈ దుస్సంప్రదాయం అంతకంతకు పెరిగిపోతున్నది. వ్యక్తిదూషణలకు వెనుకాడడం లేదు. కొందరు వ్యక్తులపై కొన్ని అభిప్రాయాలు ఉండవచ్చు. అలా ఉండకూడదని చెప్పలేం. కానీ కీలకమైన బాధ్యత కలిగిన పదవులు వెలగబెడుతూ అలా బహిరంగంగా నోటికొచ్చినట్లు మాట్లాడడం ఏమాత్రం సమంజసంకాదు. రాజకీయాల్లో మిత్రుత్వం, శత్రుత్వం శాశ్వతం కాదనేది అందరికి తెలిసిందే. ముఖ్యంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో ఎప్పుడు ఎవరు ఏ పార్టీలోకి దూకుతారో తెలియని సందిగ్ధపరిస్థితి. కప్పదాట్లు రాజకీయ పరిశీలకుల అంచనాలకు కూడా అందడం లేదు. చొక్కాలు మార్చినట్టుగా పార్టీలు మార్చుతున్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి ఇంకా ఎలా ఉంటాయో చెప్పలేం. తాము వ్యక్తిగతంగా విమర్శించిన నేతల పంచన చేరి, వారి దయాదాక్షిణ్యాలపై పనిచేయాల్సి వస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలి. కక్రపెత్తనం చెలాయించి నోటికి వచ్చినట్లు మాట్లాడి ఆ తర్వాత కాటికాపరులలాగా కాలం గడుపుతున్నవారిని ఎందరినోచూశాం, చూస్తున్నాం. అలాంటి వారు కొన్ని సందర్భాల్లో ఎంతటి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందో అది అనుభవించే వారికి తప్ప ఎవరికీ అర్థంకాదు. అందుకే విమర్శలు, ఆరోపణలు నిర్మాణాత్మకంగా ఉండాలి. రాజకీయాల్లోనే కాదు బంధుమిత్రులతోనూ, ఎవరితోనైనా విడిపోయేటప్పుడు విమర్శించేటప్పుడు మళ్లీ ఎప్పుడైనా కలుసుకోవాల్సిన పరిస్థితులు వస్తాయనే ఆలోచన ఉండాలి. అలా కలుసుకున్నప్పుడు కూడా మళ్లీ ఎప్పుడైనా విడిపోతామనే విషయాన్ని మనసులో ఉంచుకుంటే ఎవరిహద్దులో వారు ఉంటారు. విమర్శలు కూడా పరిధిలో ఉంటాయి. రాజ్యాంగం కల్పించిన కీలకపదవుల్లో ఉన్న వారిపై కూడా వ్యక్తిగతంగా, వేషభాషలపైన వ్యాఖ్యానించడం సరైంది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ముందూవెనుక ఆలోచించకుండా మాట్లాడుతున్నారేమోననిపిస్తున్నది. జైలుకు పంపిస్తాం, ఊచలు లెక్కపెట్టిస్తాం అంటూ పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. తప్పుచేస్తే అది రుజువైతే ఎవరినైనా జైలుకు పంపాల్సింది చట్టం, న్యాయస్థానం అనే వాస్తవాన్ని కొందరు పెద్దలు విస్మరిస్తున్నారు. ఒకరిద్దరు కాదు ఎందరో నేతల మాటలు అదుపు తప్పిపోతున్నాయి. ఏదిఏమైనా ప్రజలకు అనుకరణీయంగా, ఆదర్శనీయంగా ఉండాల్సిన నేతలే వ్యక్తిగత దూషణలతో హద్దూపద్దు లేకుండా గీత దాటితే ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే తాము అలానే వ్యవహరిస్తే తప్పేంటని ప్రజలు భావిస్తే పరిస్థితులు ఎలా రూపాంతరం చెందుతాయో ఒక్కసారి నేతలు మనసు పెట్టి ఆలోచించాలి.

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

మనిషి మనసు గడియారం వంటిది. దానికి తరచూ కీ ఇవ్వనిదే అది బలహీనపడుతుంది.



హాజ్లిట్

## ప్రజావాక్కు

### ధరలను అదుపులో ఉంచాలి

దేశంలో ఆర్థిక పరిస్థితి బాగుపడాలంటే రూపాయి విలువ సరైన స్థితిలో నిలబడాలి. అలా జరగాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగి, స్థిరమైన తక్కువ ధరలలో ఉంచాలి. ధరతక్కువైనప్పటికీ రూపాయివిలువ నిలకడగా ఉంటే, ప్రజల ఆర్థిక వ్యవస్థగాని, ప్రభుత్వ ఆర్థిక స్థితిగాని దెబ్బతినదు. అలా కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెరిగిపోతుంటే రైతులకు గాని, వ్యాపారస్తులకు గాని, ఉద్యోగులకు కాని ఎంత రాబడి ఉన్నా, సుఖజీవితం ఉండదు. అందుచేత ధరలను అదుపులో పెట్టడం చాలా అవసరం. అయితే ధరలను అదుపు పెట్టే చర్యలు దేశమంతటా ఒకేలా అమలు జరగాలి. రైతుల పెట్టుబడికీ, కృషికి తగిన ఫలితం చేకూరేలా ప్రభుత్వం ధరలను నిర్ణయించాలి. అప్పుడే నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఆ సత్కారం ఓ బలమైన సంకేతం

మధ్యప్రదేశ్‌లో ఓ ఆదివాసీ యువకుడిపై ఓ అనాగరికుడు మూత్రవిసర్జన చేసిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సరైన తీరులోస్పందించారు. ఘటనపై ఆగ్రహం వెలిబుచ్చడంతోబాటు బాధితుడిని ముఖ్యమంత్రి కార్యాలయానికి రప్పించి స్వయంగా కాలుకడిగి పశ్చాత్తాపం వెలిబుచ్చారని వార్త. ముఖ్యమంత్రి నుండి వచ్చిన ఈ సున్నితమైన ప్రతిస్పందన ఆ బాధితుడి గాయాల్ని కొంతైనా మాపగలదు. అదే సమయంలో హీనమైన నేరానికి పాల్పడ్డ అనాగరిక కుసంస్కారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. ఇప్పటికైతే వాడిని అత్యాచార చట్టం కింద అరెస్టు చేసినట్లు వార్త. సామాజిక మాధ్యమాల్లో బుల్డోజర్లతో వాడి ఇంటిని కూల్చివేసినట్లు ఫొటోలు సర్క్యులేట్ అవుతున్నాయి. బహుశా ఇది నిజం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రభుత్వం అలా చేయడంలో అర్థం ఉండదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కాలనీలలో భూ కబ్జాలు

ప్రభుత్వం పేదలకు పంచిన కాలనీలలోని ఇండ్ల స్థలాలు కొంతమంది పక్కింటివారు భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. అక్రమ కట్టడాలు మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మిస్తున్నారు. అక్రమ కట్టడాలపై భూ అక్రమణాలపై ఇంటి స్థలాల భూమిని కోల్పోయిన సంబంధిత బాధితులు రెవెన్యూ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదు. నెలలు గడుస్తున్నాయి. నిర్లక్ష్యం చేస్తున్నారు. కావున సమస్యలను పరిష్కరించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### వయోవృద్ధులకు రాయితీలు కల్పించాలి

భారతదేశంలోజీవిస్తున్నఅభాగ్య వయోవృద్ధుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. 70 సంవత్సరాలు దాటిన వారికి వైద్యభీమా వర్తించదు. డ్రైవింగ్ లైసెన్సుకు అర్హత లేదు. బ్యాంకుల ద్వారా రుణం లభించదు. రైళ్లలో ప్రయాణించాలంటే వృద్ధుల రాయితీ రద్దుచేయబడింది. వీరుఉద్యోగం చేస్తున్నప్పుడు వారి ఆదాయం అనుసరించి పన్నులు కట్టి దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా వీరికి లభించే పెన్షన్‌పై ఆదాయ పన్ను విధించడం అమానుషం. వీరి జీవితాల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వాలు శ్రద్ధచూపడం లేదు. భారతదేశంలో వయోవృద్ధులకు ఉపయోగపడే ఏ పథకం లేదు. రానురాను బ్యాంకులు కూడా వయోవృద్ధులకు చెల్లించే వడ్డీరేట్లు తగ్గిస్తున్నాయి. ప్రభుత్వాలు బడుగు,బలహీన వర్గాలకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. కానీ వయోవృద్ధులకు ఎటువంటి పథకాలువర్తించవు. ఓటు హక్కు వీరి చేతిలో ఉంది. వీరికి కోసం వస్తే ప్రభుత్వాలు మార్చే అవకాశం ఉంది.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### అధికారం ఏ ఒక్కరి సొత్తుకాదు

దశాబ్దాలు గడిచినా కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని కోల్పోకుండా ప్రజల హృదయాలలో నిలిచి ఉందంటే ఇందిరాగాంధీ పేద ప్రజలకి చేసిన సేవ, ఆవిడ చేపట్టిన సంస్కరణలే కారణం. అందువల్లనే ఎమర్జెన్సీ తరువాత 1980లో జరిగిన ఎన్నికలలో ఇందిర గెలువ గలిగింది. ప్రజల ఆదరణతో ప్రధాన మంత్రి పీఠంపై కూర్చోగలిగింది. అయితే ప్రధాని మోడీ ఇప్పటికీ ఇందిరాగాంధీని విమర్శిస్తూనే ఉన్నారు. ఆవిడ అమలు చేసిన ఎమర్జెన్సీని ప్రతియేడాదిప్రజలకు గుర్తు చేస్తూనే ఉన్నారు. మన్ కి బాత్‌లోను ముఖ్యమైన ప్రజాసమస్యలను గురించి మాట్లాడకుండాఎవరికి ప్రయోజనం కలిగించని అంశాలను తన ప్రసంగంలో చోటుకల్పిస్తున్నారు. ఎమర్జెన్సీ గురించి ప్రస్తావిస్తున్నారు. తన ప్రచారంలోరాష్ట్ర సమస్యలగురించి మాట్లాడి ఉంటే కర్ణాటకలో బిజెపి మంచి ఫలితాలు సాధించి ఉండేదేమో.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### గ్రంథాలయాలకు పక్కాభవనాలు!

గ్రంథాలయాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టవలసిన అవసరం ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. చాలా గ్రంథాలయాలకు సొంత భవనాలు లేవు. విజ్ఞానం అందించే గ్రంథాలయాలపై నిర్లక్ష్యపు ధోరణిప్రభుత్వ యంత్రాంగం వదిలివేయాలి. గ్రంథాలయాల అభ్యున్నతికి అభివృద్ధికి, పురోగతికి అధిక నిధులను మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

*విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమే కాదు రైతులను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనా లాంటి దేశంలో వారు తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ, నాసిరకం విత్తనాలు అసలు లేవనే చెప్పొచ్చు. ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారే అధికశాతం ఉన్నారు. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉందని గ్రామస్వరాజ్యం సాధించినరోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం ఈనాటికీ ప్రామాణికమైనదే.*

దామెర్ల సాయిబాబ

బాధపడడమే తప్ప బాధించడం తెలియని రైతన్నల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాటలు పడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలోతాము కుళ్లికుళ్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసిన వారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటుధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తాము బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అవి అక్కడక్కడ అప్పటికిప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరుగుతున్న సందర్భాలులేవని చెప్పొచ్చు. ఆరుగాలం అష్టకష్టాలు పడి పండించి తెచ్చిన పంటలను అమ్ముకోవడంలో వారుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. దేశవ్యాప్తంగా చూసినా అధికశాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలు నిర్ణయించడంలో దగా ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్ని స్థాయిల్లోనూ దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీవో నాసిరకమో అయితే రైతులు కుప్పకూలిపోతారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువునా మోసంచేసేవారిని ఏ పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తేలేదని పిడిచట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నా ఈ నకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. యేడాదియేడాదికి నకిలీ విత్తనాల వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకుపెరిగిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని పత్తికి మంచి ధర వస్తుందనే అంచనాలతో ప్రభుత్వాలు కూడా పత్తి సాగుకు సమాయత్తం చేస్తున్నాయి. రైతుల అవసరాలను,డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని ఈ విత్తనాలు భారీఎత్తున సరఫరా చేస్తున్నారు. ఈ యేడాది ఇప్పటివరకు పట్టుబడిన విత్తనాలను పరిశీలిస్తే ఇంకా ఏ స్థాయిలో జరుగుతున్నదో చెప్పకనే చెబుతున్నది. గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి తెలంగాణకువచ్చే విత్తనాలను తనిఖీచేసి నకిలీ, నాసిరకాన్ని పట్టుకోవాలని పోలీసువ్యవసాయశాఖ అధికారులతో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికి విఘాతం కలిగించే 'హెర్బిసైట్ టాలరెంట్' (హెచ్‌టి) విత్తనాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,గుజరాత్,మహారాష్ట్ర, కర్ణాటక తదితరరాష్ట్రాల్లో యధేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. ఈ విత్తనాలు విత్తిన రైతులుకలుపును నియంత్రించేందుకు గ్లైఫోసెట్ అనే అత్యంత విషపూరిత రసాయనాన్ని పిచికారి చేస్తున్నారు. ఇది చల్లిన ప్రాంతంలో హెచ్‌టిపత్తి మొక్కలుతప్ప మిగతా అన్నిమొక్కలు చనిపోతాయి. ఈ రసాయనాన్నివాడితే పర్యావరణం దెబ్బతిని జీవనానికి విఘాతం కలుగుతుందనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఈ విత్తనాలను అనుమతించడం లేదు. అయినా కొన్ని ప్రైవేట్ కంపెనీలు మారుపేర్లతో రైతులకు నేరుగా అమ్ముకుంటున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీవిత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రశీదులు, బిల్లులు ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగురాష్ట్రాలకు తెప్పించుకొని ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగిన ఎలాంటి రశీదులు కానీ, ఆధారాలు లేకుండాచర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా, అధికారుల అందరికి తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడం లేదు. అన్నినగరాల్లోనూ, పట్టణాల్లోనూ బాహాటంగానే జరుగుతున్నాయి. ఈసారి నైరుతిరుతుపవనాలు ఆలస్యం కావడం, అప్పుడప్పుడు కురిసినవానలతో విత్తినపంటలు దెబ్బతిని మొలకెత్తకుండాపోయాయి. మళ్లీ విత్తాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతోకృత్రిమ డిమాండ్‌ను సృష్టించి ఇష్టానుసారంగా రేట్లుపెంచుకుంటున్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యాఈనకిలీ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండుమూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయశాఖ అధికారులన్నా పాలకులు చేసే హెచ్చరికలన్నా భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఇతర కారణాలకంటే అసలు విత్తనచట్టమే రైతులకంటే దళారులకే ఉపయోగకరంగా ఉండడంవల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కొత్త, పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడంలేదు. మనదేశంలో విత్తన చట్టం 1966 నాటిది. 1983లోవిత్తన నియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన చట్టం 1986లో తీసుకొచ్చారు. ఉన్న చట్టాలు కూడా త్రికరణ శుద్ధిగా అమలుకు నోచుకోవడంలేదు. వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి ప్రయోగశాలల్లో క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహిస్తే తప్ప నాసిరకమో, నకిలీవో, నాణ్యమైనవో బయటపడే అవకాశాలులేవు. కానీ కీలకమైన ఆ పరీక్షలు జరగడం లేదు. ప్రతిసీజన్ ఆరంభంలో వ్యవసాయఅధికారులు విత్తనాలు, ఎరువులు,క్రిమిసంహారమందుల దుకాణాల నుండి నమూనాలు సేకరించి వాటి నాణ్యతపై హైదరాబాద్‌లోని ప్రయోగశాలల్లో పరీక్షలు చేయించాలి. పరీక్షల్లో నాసిరకం అని తేలితేలైసెన్సులను రద్దుచేసి చర్యలు తీసుకోవాలి. గత ఐదేళ్లలో ఏమేరకు నమూనాలు సేకరించారు? నాసిరకం అమ్మకందార్లపై తీసుకొన్న చర్యల ఏమిటో పరిశీలిస్తే విస్తుపోయేవిషయాలు వెలుగులోకి వస్తాయి. అంతెందుకు ఈ ఖరీఫ్ సీజన్ ఆరంభమయ్యే జూన్ నెలలో తెలంగాణా వ్యాప్తంగా 1711నమూనాలు సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. జూన్ దాటి జులై మొదటివారం పూర్తయింది. కానీ ఇప్పటివరకు లక్ష్యంలో కేవలం 14 శాతం అంటే 244 నమూనాలు మాత్రమే సేకరించారు. ఇక పెద్దసంఖ్యలో రైతులు నష్టపోయినప్పుడు లైసెన్సులు రద్దుచేస్తే ఆ కంపెనీలు మారుపేర్లతో అవే విత్తనాలతో రైతులను బురిడీకొట్టిస్తున్నారు. అంతెందుకు అంతర్జాతీయ మార్కెట్లో విత్తన నాణ్యతకు అత్యంతప్రాధాన్యత ఇస్తారు. అందుకే మనవిత్తనాలు అక్కడ ఆమోదం పొందలేకపోతున్నాయి. మన దేశంలో అసలు విత్తనాలు ఎలా తయారు చేస్తున్నారు? వారికి ఉన్న వనరులు ఏమిటి? సిబ్బంది ఎంత? తదితర వివరాలు ఏవీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడానికి ఎన్నో కారణాలున్నాయి. తనిఖీలు కూడా అంతంత మాత్రమే. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమే కాదు రైతులను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనాలాంటి దేశంలో వారు తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ,నాసిరకం విత్తనాలు అసలు లేవనే చెప్పొచ్చు. ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారే అధికశాతం ఉన్నారు. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉందని గ్రామస్వరాజ్యం సాధించినరోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడుచేసిన ప్రవచనం ఈనాటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారం అన్నవాస్తవాన్ని గ్రహించి ఆ మేరకు పాలకులు అడుగులువేయాలి. ముందుగా రైతులను దగాచేస్తున్న ఈ నకిలీ, నాసిరకం వ్యాపారు లు దళారులపై ఉక్కుపాదం మోపుతామని, రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యం కాదు కావలసింది చేతల్లో చూపాలి. ●

ఒక్క మాట

# అదుపులేని ధరలు.. ఆందోళనలో ప్రజలు

ప్రసాదరావు

ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా పెరిగిన ధరలతో సామాన్య ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణ టమోట ధరలే. దేశంలో ఉండే పేద, మధ్యతరగతి ప్రజలు వాడే టమోట ధర కిలో రూ.140 నుంచి రూ.160 మధ్య పలుకుతోంది. ఇక నిత్యావసర వస్తువుల ధరలు మంచి నూనె, పాలు, పప్పులు రాకెట్ వేగంతో దూసుకుపోయే పరిస్థితి. పెరుగుతున్న ధరలను భరించలేక దేశంలో సుమారు27 శాతం మంది ప్రజలు పప్పు వాడకం మానేసారు అని నివేదికలు చెబుతున్నాయి. దీనిని బట్టి దేశంలో ద్రవ్యోల్బణం ఎంత భయంకరంగా ఉందో తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో ఎవరికి అర్థ కావట్లేదు. ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే ఎన్నికల్లో ఎలా ఓట్లు రాబట్టుకోవాలో అనే ఆలోచనలో పథకాలు రచిస్తున్నారే తప్ప దేశ ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో కనీసం ఆలోచన చేయకపోవడం శోచనీయం. గత రెండు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న హింసను నివారించే మార్గాలు అన్వేషించకపోవడం శోచనీయం. మొక్కుబడి పర్యటనలు చేయడం ద్వారా అసలు సమస్యకు పరిష్కారం లభించదు అని ఇకనైనా పాలకులు గ్రహించాలి. దేశంలో చాలా మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుంటూ పేద మధ్యతరగతి ప్రజలు జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ఇకనైనా పాలకులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో చర్యలు చేపట్టాలి. దీంతో నిరుద్యోగ సమస్యతోపాటు



ఆర్థిక సమస్యలు కూడా కొంతవరకు తీరుతాయి. దీనికితోడు దేశవ్యాప్తంగా జులై నెల ప్రారంభం అయినా, సరైన వర్షపాతం నమోదు కాలేదు. నామమాత్రంగా వర్షాలు పడతాయి అని వాతావరణ శాఖ తెలిపింది. ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు లాభసాటిగా వ్యవసాయ రంగం మార్చేందుకు పాలకులు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలి. నూతన వంగడాలు, పంట కాలం, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు శిక్షణ, అవగాహన కల్పించాలి. రాబోయే కాలంలో ఆహార ఉత్పత్తులకు ఆటంకం లేకుండా చూడాలి. తద్వారా దేశ జనాభాకు అనుగుణంగా ఆహార ధాన్యాలు, భద్రత కల్పించవచ్చు. పెరుగుతున్న అధిక ధరలకు కళ్లెం వేయవచ్చు. అదే సమయంలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడు మాత్రమే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే అవకాశం ఉంటుంది అని గ్రహించాలి. పెరుగుతున్న ధరలతోపాటు పన్నులు కూడా వేయడంతో సామాన్యుడిపై అధిక ఆర్థికభారం పడుతుంది. జియస్టి నెలకు ఒకలక్ష యాభైవేల కోట్ల రూపాయలు సమకూరినా సెన్సెక్స్, నిఫ్టీ వంటివి లాభాలబాటలో పయనించినా, నిత్యా వసర వస్తువుల ధరలు నియంత్రణ చేయకుండా, ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశం వాస్తవ అభివృద్ధి సాధించలేదు అని గ్రహించాలి. దేశం అంకెలు, సంఖ్యల ద్వారా అభివృద్ధి చెందుతున్నది అని అంతర్జాతీయ సమాజానికి తెలుపడానికి ఉపయోగపడుతుంది తప్ప నిజంగా పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే అవకాశం బహుస్వల్పంగా ఉంటుందని అని గ్రహించాలి. ధరలను నియంత్రణలో ఉంచినప్పుడే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది. ●

# మెరుగైన వైద్యసదుపాయాలు అందేనా?

దండంరాజు రాంచందర్‌రావు

తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యుత్తమ వైద్యసేవలందిస్తూ గొప్ప ప్రగతిని సాధించింది. పేద ప్రజలకు ఉత్తమమైన వైద్యసేవలందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో మూడోస్థానంలో నిలిచిందని నీతి ఆయోగ్ పేర్కొన్నది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి వల్ల 2014 సంవత్సరంలో 92గా ఉన్న మాతృమరణాల రేటు 2022 నాటికి గణనీయంగా తగ్గి 43కు చేరింది. ఈ రోజు దేశంలో అతి తక్కువ మాతృమరణాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడోస్థానంలో ఉన్నది. అదేవిధంగా శిశుమరణాల రేటు 2014లో ముప్పై తొమ్మిది ఉండగా, ప్రస్తుతం అది ఇరవై ఒకటికి తగ్గింది. ప్రతి లక్ష జనాభాకు సగటున 19 ఎంబిబిఎస్ సీట్లతో వైద్యవిద్యలో తెలంగాణ ప్రప్రథమ స్థానంలోఉన్నది. అదే విధంగా మెడికల్ పీజీ సీట్లలో ప్రతి లక్ష జనాభాకు 7 సీట్లతో దేశంలో రెండోస్థానంలో ఉన్నది. రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 1400 ఆక్సిజన్ బెడ్‌లు ఉండేవి. వాటి సంఖ్యను ఇరవై రెట్లు పెంచి 27,966 బెడ్‌లకు పెంచడం జరిగింది. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని ఆర్యోక్తి. చూపు తగ్గితే జీవితం మసకబారిపోతుంది. రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతోబాధపడుతున్న వారి కష్టాలు తీర్చడం కోసం ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నది. మొదటి దశ విజయ స్ఫూర్తితో రెండవ దశ కంటివెలుగు నేత్రవైద్యం నిరాటంకంగా కొనసాగింది. కంటిచూపు సమస్యల నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఉచిత కంటి పరీక్షలు జరిపి కళ్లద్దాలను సైతం అందిస్తున్న కంటి వెలుగు పథకం దేశానికి మార్గదర్శకంగా నిలిచింది. 2018లో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వం ఒక కోటి 54 లక్షల మందికి పరీక్షలు నిర్వహించి, 40 లక్షలకుపైగా కళ్లద్దాలను పంపిణీ చేసిరికార్డు సృష్టించింది. ఈ కంటి వెలుగు కార్యక్రమం చూసి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్‌మాన్ తమతమ రాష్ట్రాల్లోనూ కంటివెలుగును అమలు చేస్తామని ప్రకటించడం గర్వకారణం. తెలంగాణ ప్రభుత్వం వరంగల్ నగరంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలతో హెల్త్‌సిటీ నిర్మిస్తున్నది. ఇందులో భాగంగా 1100 కోట్ల ఖర్చుతో రెండువేల బెడ్ల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే దీన్ని పూర్తి చేసి ప్రారంభించాలని ప్రభుత్వం బలమైన సంకల్పంతో ఉంది. పేదప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలని, అందుకు తగిన స్థాయిలో భవనాలు, వసతులు ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలకు వైద్యవిద్యను చేరువచేస్తూ వైద్యసేవలను మరింత విస్తృతపరి చేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. సమైక్యపాలనలో తెలంగాణ ప్రాంతంలో కేవలం



మూడే మెడికల్ కాలేజీలు ఉండేవి. రాష్ట్రంలో వైద్యసేవలను మరింత విస్తరించాలని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పెద్దఎత్తున సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లను నిర్మిస్తున్నది. రాజధాని నగరం హైదరాబాద్ నలువైపులా గచ్చిబౌలి, ఎల్బీనగర్, అల్వాల్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వం భారీఎత్తున సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టింది. వీటి నిర్మాణంలో 4,200పడకలు అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటు నిమ్స్‌లో మరో రెండువేల పడకల కోసం అదనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవలనే శంకుస్థాపన చేశారు. ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణలో కేవలం మూడంటే మూడే డయాలసిస్ సెంటర్లు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం పేషంట్లు పడుతున్న బాధలను గుర్తించి 104 డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చింది. కెసిఆర్ ఉదారహృదయంతో డయాలసిస్ పేషంట్లకు ఆసరా పింఛన్లు సైతం అందిస్తుండడంతో వారికెంతో ఊరట లభించింది. వీరికి ఉచిత బస్‌పాస్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. గర్భం ధరించిన దశలో రెక్కాడితే కానీ డొక్కాడని నిత్యంకష్టపడే మహిళలు కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వమే అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో కెసిఆర్ కిట్ పథకం ప్రారంభించినారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మహిళలు సురక్షితంగా ప్రసవించాలనే లక్ష్యం కూడా ఈ పథకంలో ఒక భాగం. కెసిఆర్ కిట్‌లో తల్లీబిడ్డలకు ఉపయోగపడే 16 వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్‌ను ప్రభుత్వం అందిస్తున్నది. కెసిఆర్ కిట్‌పథకం అమలుతోపాటు ఎంసిహెచ్ హాస్పిటళ్లను బలోపేతం చేయడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యరెట్టింపు అయి 61 శాతానికి పెరిగింది. గర్భవతులలో పోషకాహారలోపం తలెత్తకుండా ఉండేందుకు న్యూట్రిషన్ కిట్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. గర్భిణుల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం,జయశంకర్ భూపాలపల్లి జోగులాంబ గద్వాల, కొమురంభీమ్ ఆసిఫాబాద్,ములుగు, నాగర్ కర్నూలు, వికారాబాద్‌లలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. గతంలో హైదరాబాద్ నగరంలో బస్తీ ప్రజలకు సుస్తీ చేస్తే ప్రైవేట్ ఆస్పత్రులే దిక్కయ్యేవి. ప్రభుత్వ వైద్యసేవలు అందుబాటులో ఉండేవి కావు. నిరుపేదల బస్తీలలో చక్కని సౌకర్యాలతో వైద్యశాలలను ప్రారంభించారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో 342 బస్తీ దవాఖానాలు పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలనందిస్తున్నాయి. ఇంతేకాక రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో బస్తీ దావాఖానాలు ప్రారంభిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఏఎన్ఎంసబ్ సెంటర్లను పల్లె దవాఖానాలుగా అప్‌గ్రేడ్‌గా మారుస్తున్నారు. దీనితో ప్రాథమిక వైద్యసేవలు,గ్రామీణ ప్రజలకు మరింత మెరుగ్గా అందుబాటులోకి వస్తాయి. మాతృమరణాలు ప్రతిలక్ష ప్రసవాలకు అతి తక్కువగా ఉండాలని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచిక చెప్తున్నది. రాష్ట్రంలో ఎంఎంఆర్ ఈ రోజున నలభైమూడుగా ఉంది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ లక్ష్యాన్ని చేరుకొన్నది. చిత్తశుద్ధితో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తీసుకొన్నకార్యాచరణ మూలంగానే ఇది సాధ్యపడింది. ●




# శంఖుస్థాపన
## ₹6100 కోట్ల విలువైన హైవే మరియు రైల్వే ప్రాజెక్ట్‌లు

శనివారం, 08 జూలై, 2023 | ఉ. గం॥ 10:30 ని॥లు | హనుమకొండ

### NH-563, కరీంనగర్ - వరంగల్ సెక్షన్ లో నాలుగు వరుసల రహదారి విస్తరణ

(పొడవు : 68 కి.మీ. | అంచనా వ్యయం : ₹ 2150 కోట్లు)

- స్పెషల్ ఎకోనిమిక్ జోన్, ఇండస్ట్రియల్ కారిడార్ మరియు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులకు అంతరాయంలేని, సురక్షిత మరియు వేగవంతమైన కనెక్టివిటీ కలుగుతుంది.
- ప్రధాన పట్టణాలకు బైపాస్‌ల వలన రద్దీ, సమయము తగ్గిస్తుంది మరియు రహదారి భద్రతను పెంచుతుంది.
- పర్యాటక, వారసత్వ మరియు పుణ్యక్షేత్రాలను అనుసంధానించడం ద్వారా పర్యాటకరంగ సామర్థ్యం మెరుగుపడుతుంది.
- పెద్ద ఎత్తున ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

### NH-163G, మంచిర్యాల -వరంగల్ విభాగం లో నాలుగు వరుసల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణం

(పొడవు : 108 కి.మీ. | అంచనా వ్యయం : ₹ 3440 కోట్లు)

- మహారాష్ట్ర, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య మెరుగైన అంతర్-రాష్ట్ర కనెక్టివిటీ పెరుగుతుంది.
- నాగ్‌పూర్ - విజయవాడ మధ్య ప్రయాణ సమయం, ఖర్చు మరియు దూరం 178 కి.మీ తగ్గుతుంది.
- ప్రధాన రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు మరియు ఓడరేవులతో బహుళ-మోడల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది.
- ఆకాంక్ష మరియు గిరిజన జిల్లాల్లో మొత్తం సామాజిక-ఆర్థిక అభివృద్ధి పెరుగుతుంది.

### రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్, కాజీపేట

(వ్యయం : ₹ 520 కోట్లు)

- కొత్త రైల్వే తయారీ యూనిట్ వలన ఈ ప్రాంతంలో పర్యావరణ వ్యవస్థతో కూడిన కొత్త పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుతుంది.
- ఈ యూనిట్ వలన దేశవ్యాప్తంగా సురక్షిత మరియు వేగవంతమైన, కీలక మరియు భారీ వస్తువుల రవాణా మెరుగుపడుతుంది.
- వ్యాగన్లు అధిక ఉత్పత్తి ద్వారా వ్యవసాయ మరియు పారిశ్రామిక ఉత్పత్తుల రవాణా మెరుగుపడుతుంది.

## నరేంద్ర మోదీ

భారత ప్రధాన మంత్రి

వారి అమృత హస్తాల మీదుగా

వీరి ఘనమైన సమక్షంలో

**డా. తమిళిసై సౌందరరాజన్**
గవర్నర్, తెలంగాణ

**కె.చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**నితిన్ గడ్కరీ**
కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రివర్యులు

**అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్లు మరియు ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజి శాఖ మంత్రివర్యులు

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంతం అభివృద్ధి శాఖ మంత్రివర్యులు

**జనరల్ (డా.) వి. కె. సింగ్ (రిటైర్డ్)**
కేంద్ర సహాయ రోడ్డు రవాణా & రహదారులు మరియు పౌర విమానయానం శాఖ మంత్రివర్యులు

**వేముల ప్రశాంత్ రెడ్డి**
రోడ్లు & భవనాలు, శాసన వ్యవహారాలు & గృహ శాఖ మంత్రి వర్యులు,తెలంగాణ ప్రభుత్వం

**ఎర్రబెల్లి దయాకర్ రావు**
పంచాయత్ రాజ్ శాఖ మంత్రి & గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా, తెలంగాణ ప్రభుత్వం

**గంగుల కమలాకర్**
బీసీ సంక్షేమం, ఆహారం & పౌర సరఫరాలు మంత్రి మరియు వినియోగదారుల వ్యవహారాలు, తెలంగాణ ప్రభుత్వం

**జోగినిపల్లి సంతోష్ కుమార్**
పార్లమెంటు సభ్యులు

**బండి సంజయ్ కుమార్**
పార్లమెంటు సభ్యులు

**పసునూరి దయాకర్**
పార్లమెంటు సభ్యులు

**బోర్లకుంట వెంకటేశ్ నేత**
పార్లమెంటు సభ్యులు

((•)) DD న్యూస్ లో ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

CBC 37107/15/0015/2324



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

## అక్రమంగా తరలిస్తున్న బంగారం పట్టివేత

### పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

**జహీరాబాద్ జులై 7, ప్రభాతవార్త:** ముంబయి నుంచి హైదరాబాద్‌కు కారులో అక్రమంగా తరలిస్తున్న బంగారం (10 కిలోల వరకు)ను ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం చిరాగ్‌పల్లి అంతర్రాష్ట్ర ఎక్సైజ్ చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో అటు నుంచి పశ్చిమబెంగాల్ రిజి స్ట్రేషన్ తో ఉన్న కారులో అక్రమంగా తరలిస్తున్న రెండు బంగారం బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి పత్రాలు లేకుండా బంగారాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. చెక్‌పోస్టు వద్ద పట్టుబడిన బంగారం బాక్సులను మీడియా ముందు ప్రదర్శించేందుకు అధికారులు ముందుకు రాకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు కేవలం రెండు బాక్సులనే స్వాధీనం చేసుకున్నారా?, లేక నిందితులను అధికారులు కాపాడేందుకు ఏమైనా బాక్సులను దాచిపెట్టారా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టుబడిన బంగారాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంగారెడ్డిలోని కమర్షియల్ టాక్స్ అధికారులకు అప్పగించినట్లు తెలుస్తోంది.

## రైలు కిందపడి ట్రాక్‌మన్ ఆత్మహత్య

**ఘట్‌కేసర్, జులై 7, ప్రభాతవార్త:** అనారోగ్యంతో రైలుకింద పడి రైల్వేఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన గ్యార శంకర్ కుమారుడు రాజేందర్ (37) గురువారం రాత్రి మద్యం తాగి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం ఘట్‌కేసర్-చర్లపల్లి స్టేషన్ల మధ్య యంనంపేట్ రైల్వేట్రాక్ పక్కన రాజేందర్ మృతదేహం పడిఉండగా ట్రాక్ నిర్వహణ చూస్తున్న గ్యాంగ్‌మెన్ గమనించి రైల్వేపోలీసులకు, అతని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. ఉదయం 9 గంటల సమయంలో రాజేందర్‌ను గుర్తుతెలియని రైలు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు.

సికిందరాబాద్ జీఆర్‌పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవపంచనామా నిర్వహించి మృతేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కాగా మృతుడు రైల్వే ట్రాక్‌మెన్‌గా పని చేస్తుండేవాడని గతంలో కూడా అనారోగ్యంతో కొన్ని నెలల పాటు దీర్ఘకాలం సెలవులో ఉన్నాడని, జీవితంపై విరక్తిచెంది రైలు కింద పడి తనువు చాలించాడని స్థానికులు పేర్కొన్నారు. మృతుడు రాజేందర్‌కు భార్య ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నాడని,పోస్టుమార్టమ్ అనంతరం శవాన్ని సాయంత్రం కుటుంసభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు జరుపుతున్నామని జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

## నరేంద్రమోడీ, అమిత్‌షాలకు ప్రజలే బుద్ధి చెప్తారు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హానుమంతరావు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడి, హోంమంత్రి అమిత్ షాల ప్రజలు బుద్ధి చెప్తారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో



ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఈ రోజు గుజరాత్ హైకోర్టు రాహుల్‌గాంధీ పిటిషన్‌పై ఇచ్చిన తీర్పు చాలా బాధకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం, బిజెపి కుట్ర పూరిత వైఖరికి నిరద్శనంగా రాహుల్‌గాంధీపై తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. దేశంలో భారత్ జోడో యాత్ర చేసినందుకు ప్రజల్లో వచ్చిన ఆదరనను జీర్ణించుకోలేక ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. 2021లో రాహుల్‌గాంధీ భారతదేశ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. న్యాయవ్యవస్తపై ప్రజలకు నమ్మకం పోయేలా గుజరాత్ హైకోర్టు పిటిషన్‌ను తిరిస్కరించి హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు.

# గిడ్డంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా సాయిచంద్ భార్య

### ● సాయిచంద్, కుసుమ జగదీశ్ కుటుంబాలకు రూ.కోటిన్నర చొప్పున బిఆర్‌ఎస్ ఆర్థిక సాయం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 7:** ఇటీవల గుండెపోటుతో మరణించిన తెలంగాణ ఉద్యమ నాయకులు సాయిచంద్, కుసుమ జగదీశ్ కుటుంబాలకు బిఆర్‌ఎస్ ఆర్థిక సహాయం ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.1.50 కోట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఈ రెండు కుటుంబాలకు బిఆర్‌ఎస్ పార్టీ తరఫున ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ఒక నెల వేతనం సాయంగా ఇస్తున్నట్లు బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా సాయిచంద్ భార్య వేదరజనిని నియమిస్తూ సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారు. సాయిచంద్ 1984 సెప్టెంబర్ 20న వనపర్తి జిల్లా అమరచింతలో జన్మించారు. సాయిచంద్ ఆరో తరగతి నుంచి బాణీలు కట్టడం సొంతంగా పాటలు పాడటం చేసేవారు. ఇంటర్ పూర్తి అయిన తర్వాత ఉస్మానియా కాలేజీలో డిగ్రీ చదివారు. అక్కడ చదువుకుంటూనే అరుణోదయ,పిడిఎస్‌యు విద్యార్థి విభాగంలో చేరారు. తెలంగాణ ఉద్యమానికి 2001లో కెసిఆర్ నాంది పలికిన తర్వాత సాయిచంద్ టిఆర్‌ఎస్‌కు ఆకర్శితులయ్యారు. ఆ పార్టీలో చేరి ఉద్యమానికి అనుగుణంగా పాటలు రచించి పాడేవారు. 2009 తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతచారి మరణంతో రచించిన రాతి బొమ్మల్లోనూ కొలువైన శివుడా అనే పాట ఎంతో గుర్తింపును సంపాదించారు. అప్పటి నుంచి టిఆర్‌ఎస్ పార్టీ సమావేశాల్లో పాటలు పాడటం మొదలు పెట్టి కెసిఆర్,కెటిఆర్,హరీశ్‌రావులకు దగ్గరయ్యారు. 2021లో సిఎం కెసిఆర్ సాయిచంద్‌ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా నియమించారు. జూలై 29న సాయిచంద్ గుండెపోటుతో మృతి చెందారు. సాయిచంద్ మృతిపై సిఎం కెసిఆర్‌తో సహా మంత్రులు, నేతలు పార్టీ శ్రేణులంతా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సిఎంతో సహా మంత్రులు కన్నీరు పెట్టుకున్నారు. సాయిచంద్ కుటుంబానికి అండగా ఉండేందుకు ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు సాయిచంద్ భార్య రజనికి గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇచ్చారు. కుసుమ జగదీశ్ 1976 ఆగస్టు 28న ఆదినారాయణ, సులోచన దంపతులకు ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామంలో జన్మించారు. స్వగ్రామం లోనే 10వ తరగతి వరకు చదువుకుంటూ... ములుగు ప్రభుత్వ కాలేజీల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తొలినాళ్లలో పీపుల్స్‌వార్ సానుభూతిపరునిగా.. తెలంగాణ జనసభలో కీలక నేతగా ఉన్నారు. ఒక అసోసియేషన్ స్థాపించి స్వగ్రామంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత టిఆర్‌ఎస్‌లో చేరి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2019లో ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్‌గా అధిక మెజారిటీతో గెలుపొందారు. ఆ జిల్లా అధ్యక్షుడుగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల గుండెపోటు రావడంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

# విద్యుత్ సంస్థలకు వినియోగదారులే యజమానులు

### పాజిటివ్ దృక్పథం ఉండాలి : విద్యుత్ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి




నియామకపత్రం అందజేస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, సిఎండీలు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** విద్యుత్ సంస్థలకు వినియోగదారులే యజమానులని ..సంస్థలో నూతనంగా ఉద్యోగంలో చేరిన వారు ఈవిషయాన్ని గుర్తుపెట్టుకోవాలని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. వినియోగదారుల పట్ల పాజిటివ్ దృక్పథంతో వ్యవహరించగలిగితే సంస్థాగతపరంగా అద్భుతమైన విజయాలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈమేరకు శుక్రవారం మింట్‌కాంపౌండ్‌లోని టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 48 మంది అసిస్టెంట్ ఇంజనీర్ల (ఏఈ) లకు నియమకపు ఉత్తర్వులను అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేసే పనిని ఇష్టంగా చేసినప్పుడు మాత్రమే ఆపని కష్టం అనిపించదన్నారు. విద్యుత్ ఉద్యోగులు విధి నిర్వాహణలో వినియోగదారుల పట్ల అనుచితంగా ప్రదర్శించరాదని హితవు పలికారు. 50సంవత్సరాలు ఒకేసంస్థలో పనిచేసి ప్రభాకర్‌రావు రికార్డు సొంతం చేసుకున్నారని జాతీయ, అంతర్జాతీయ సంస్థల ఆఫర్ చేసినా ఆయన ముఖ్యమంత్రి కెసిఆర్ పట్ల ఉన్న విశ్వాసంతో తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యుత్‌రంగ సంస్థలను సంస్కరిస్తున్నారని ప్రశంసించారు. అదే సమయంలో మరోసిఎండీ రఘుమారెడ్డి విద్యుత్ సంస్థను సొంత ఇళ్లు అనుకుని సంస్థలో పనిచేసే సిబ్బందిని కుటుంబం అనుకుని తనకున్న అపార అనుభవంతో పారదర్శకంగా సంస్థను నడిపిస్తున్నారని కొనియాడారు. ఇప్పటివరకు ఒక్క విద్యుత్ సంస్థలోనే 30వేల ఉద్యోగ నియామకాలు జరిగాయని ..ఉద్యోగ నియామకాలు జరగలేదు అనేవారికి కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు చెంప చెల్లుమనిపించేలా సమాధానం చెప్పాలని సూచించారు. ఈకార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రూప్-2 దరఖాస్తుకు ఎడిట్ ఆప్షన్

### ● 12 వరకు అవకాశం

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఆగస్టులో నిర్వహించనున్న గ్రూప్-2 దరఖాస్తుకు నేటి (శనివారం) నుంచి ఎడిట్ ఆప్షన్‌ను కల్పించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తులో దొర్లిన తప్పులను సరి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ టీఎస్‌పీఎస్‌సీ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఎడిట్ ఆప్షన్‌ను నేటి(శనివారం) నుంచి ఈ నెల 12 వరకు అవకాశం కల్పించారు. ఎడిట్ ఆప్షన్‌లో పేరులో దొర్లిన తప్పులతోపాటు ఇతర వివరాలలోని తప్పులను సరి చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు పేర్కొంది. ఎడిట్ ఆప్షన్ ఒకసారి మాత్రమే చేసుకోవాలని సూచించింది. ఎడిట్ చేసిన సమాచారంతో కూడి దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పెట్టుకోవాలని సూచించింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టులకు గత ఏడాది డిసెంబర్ 29న నోటిఫికేషన్ నంబర్ 28/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-2 పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 783 పోస్టులు ఉన్నాయి. ఒక్కో పోస్టుకు సుమారు 705 మంది పోటీ పడనున్నారు. గ్రూప్-2 పరీక్షలను ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్వహించనున్నట్టు కమిషన్ ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే.

### రాహుల్ అనర్హత స్టే పిటిషన్‌పై గుజరాత్ హైకోర్టు తిరస్కరణ..

# రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు.. మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ అనర్హతపై స్టే కోసం వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు విచారణకు స్వీకరించకుండా తిరస్కరించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలిపారు. బిజెపితోపాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం వైఖరి చాలాదారుణంగా ఉందన్నారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణిని ప్రదర్శిస్తుందన్నారు.



సిరిసిల్లాలో సంగతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టగా, వేముల వాడలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డిల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సికిందరాబాద్ డిసిసి అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వ ర్యంలో టాంక్‌బండ్ వద్ద మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అదే విధంగా గాంధీభవన్ ముందు కాంగ్రెస్ సీనియర్ నేతలు రోహిన్‌రెడ్డి, ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్‌ల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నేతలపై భగ్గుమన్నారు.

# మోడీ, కెసిఆర్ తోడుదొంగలు

### తొమ్మిదేళ్లలో కేంద్రం వరంగల్‌కు ఏం చేసింది?

### మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గడిచిన తొమ్మిది సంవత్సరాలలో వరంగల్‌కు ఏం చేసిందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి వరంగల్‌కు రావడం గర్వంగా ఉందని, కొంత బాధగా ఉందన్నారు. రోడ్డు విస్తరణ కోసం ప్రధాని రావాలా అంటూ ప్రశ్నించారు. మోడి పార్టీ కార్యాక్రమాల కోసం వస్తున్నాడా? అధికార కార్యక్రమాల కోసం వస్తున్నాడా అంటూ ప్రశ్నించారు. ప్రజాధనంతో పర్యటనలు చేస్తారా అంటూ ప్రశ్నించారు. తొమ్మిది సంవత్సరాలలో కేంద్రం వరంగల్‌కి ఏం చేసిందని సిగ్గులేకుండా వస్తున్నారంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. కోచ్ ఫ్యాక్టరీ ఏమైందో సమాధానం చెప్పాలన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్నాయ కాబట్టే ఉద్యోగాలు కల్పిస్తున్నామని నాటకాలు ఆడుతున్నారన్నారు. మోడి, కెసిఆర్ తోడుదొంగలు అన్నారు. కెసిఆర్ సిఎం హోదాలో మోడీ ముందు తలవంచి మాకేం వద్దు మీ ప్రేమ చాలు అన్నాడు. తొమ్మిది సంవత్సారల తరువాత, ఎన్నికల ముందు వరంగల్ అభివృద్ధి గుర్తుకువచ్చిందా అన్నారు.

## బిజెపి నేతల కుట్రలను ప్రజలు తిప్పకొడతారు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎదుగుదలను ఆపేందుకు బిజెపి నేతలు చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పికొడ తారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గుజరాత్ హైకోర్టు సూరత్ సెషన్ కోర్టు విధించిన జడ్జిమెంట్‌ను జడ్జిమెంట్‌ను గుజరాత్ హైకోర్టు తిరస్కరించడం దురదృష్టకరం అన్నారు. రాహుల్‌గాంధీ న్యాయం కోసం సుప్రీం కోర్టు ఆశ్రయించనున్నారన్నారు. రాహుల్ ఎదుగుదల ఆపడానికి బిజెపి నేతలు కుట్రలను ప్రజలను తిప్పికొడతారన్నారు. గతంలో నరేంద్రమోడీ సైతం నెహ్రూ, రాజీవ్‌గాంధీపై కూడా ఎన్నో వ్యాఖ్యలు చేశారన్నారు. దేశంలో నీరవ్‌మోడి, అమిత్‌మోడీ అనే ఆర్థిక నేరగాళ్ల పక్కన మోడీ అని ఎందుకు ఉంటుందని మాత్రమే రాహుల్‌గాంధీ ప్రశ్నించారన్నారు. 2016 పూర్ణేష్‌మోడీ సూరత్ చీఫ్ జ్యుడిషియల్ కోర్టులో పిటిషన్ వేశారన్నారు. పూర్ణేష్‌మోడీ ఆన్‌లైన్ లోకసభ సెక్రటేరియేట్‌లో ఫిర్యాదు చేసాడని అమిత్‌షా తెలుపాల్సిన అవసరం ఏంఉందని బిజెపి కుట్రపూరిత వైఖరికి రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పనున్నారన్నారు.

## సిఎం నియోజకవర్గంలో దళితులపై వివక్ష

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** గజ్వేల్ నియోజకవర్గ జగదేవ్‌పూర్ మండంలోని తిమ్మాపూర్‌లో దళితులపై ఇంత దారుణం జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ నియోజకవర్గంలో దళితులపై వివక్షచూపుతున్నారన్నారు. చట్టాలు ఏం చేస్తున్నాయి, దళితబంధు అంటూ దళితులను మోసం చేసేందుకు సిఎం కెసిఆర్ కుట్రలు చేస్తున్నారన్నారు. తన నియోజకవర్గంలో దళితులను దశాబ్ది ఉత్సవాల్లో సహాంపక్తి భోజనాలకు రానివ్వకపోతే ఏం చేశారన్నారు. కనీసం అందరిపోతే పాటు రానివ్వకపోవడం దారుణం అన్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వ హాయంలో దళతులపై అరాచాకాలు జరిగితే ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకునేంద న్నారు. దాంతో అప్పట్లో దళిత, గిరిజన, నిమ్న వర్గాలు చాలా సంతోషంగా ఉన్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. దళితులపై తీవ్ర వివక్ష కొనసాగుతుందన్నారు. తిమ్మాపూర్ ఘటనపై ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణ జరపాలని, ఎస్సీ కమిషన్ తగిన విచారణ జరిపి దోషలకు శిక్ష వేసి బాధితులకు భరోసా కల్పించాలని మల్లురవి డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్‌లో టెట్ నిర్వహణ

### మన ఊరు-మన బడి రెండో విడత పనులు ప్రారంభించాలి

### మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)ను నిర్వహించనున్నారు. టెట్‌ను నిర్వహించిన అనంతరం ఉపాధ్యాయుల నియామకం కోసం పరీక్షను కూడా నిర్వహించనున్నారు. శుక్రవారం విద్యారంగ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు టి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో టెట్‌ను నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో సుమారు 20వేల వరకు ఉపాధ్యాయుల ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయాలంటే గతంలో టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించినట్టు టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ)ని నిర్వహించాలి. అయితే ఉపాధ్యాయ నియామకాలు జరగాలంటే అందుకు టెట్ పరీక్ష తప్పని సరి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మరోసారి టెట్ పరీక్షను నిర్వహించాలని ఉప సంఘం నిర్ణయించింది. టెట్ పరీక్షను నిర్వహించి.. అనంతంరం ఉపాధ్యాయ నియామకం పరీక్షను కూడా ఈ ఏడాది అక్టోబర్ నెలలోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే ఈ ఏడాది డిసెంబర్ 11 నాటికి రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది.

అందుకే అక్టోబర్‌లోనే ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. కాబట్టి ఈ లోపుగా టెట్‌ను పూర్తి చేయాలి.. అలాగే.. ఉపాధ్యాయ నియామకంకు సంబంధించి కనీసం నోటిఫిపేషన్‌ను అయినా జారీ చేయాల్సి ఉంటుంది. శుక్రవారం జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో టెట్ పరీక్షను నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో పరీక్ష నిర్వహణకు పాఠశాల విద్య శాఖ తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. ఆగస్టులో టెట్ నిర్వహించాలంటే.. గ్రూప్-2తోపాటు గురుకుల ఉపాధ్యాయుల నియామక పరీక్షలకు కేటాయించిన తేదిలు పోగా కేవలం 6 రోజులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి.

అలాగే సెప్టెంబర్‌లో జూనియర్ లెక్చరర్ పరీక్షలతోపాటు ఇతర పరీక్షలు పోను 6 రోజులు ఖాళీగా ఉంటున్నాయి. నోటిఫికేషన్‌ను ఇచ్చిన తరువాత రాత పరీక్షకు కనీసం 45 రోజుల సమయం ఉండాలి కాబట్టి.. సెప్టెంబర్‌లో టెట్‌ను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో సుమారు 15వేల కంటే ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఉపాధ్యాయ నియామకాలను గతంలో టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించినట్టు టీఆర్‌టీ ద్వారా భర్తీ చేస్తారా? లేకపోతే జిల్లా సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) ద్వారా చేపడతారా? అనేది తేలాల్సి ఉంది. ఏమైనా టెట్ పరీక్ష నిర్వహణ అనంతరం ఉపాధ్యాయ నియామకం పరీక్షను నిర్వహించనున్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఇప్పటి వరకు 3 సార్లు టెట్ పరీక్షను నిర్వహించారు. మొదటి సారి 2016 మే 22న నిర్వహించిన టెట్‌లో పేపర్-1కు 88,661 మంది పరీక్ష రాయగా 48,278 మంది అర్హత సాధించారు. పేపర్-2కు 2,51,906 మంది పరీక్ష రాయగా వారిలో 63,079 మంది అర్హత సాధించారు. అలాగే 2017 జులై 23న నిర్వహించిన టెట్‌లో పేపర్-1కు 98,848 మంది పరీక్ష రాయగా.. 56,708 మంది అర్హత సాధించారు. పేపర్-2కు 2,56,265 మంది పరీక్ష రాస్తే అందులో 45,055 మంది అర్హత సాధించారు. ఇక మూడోసారి గత ఏడాది(2022) జూన్ 12న నిర్వహించిన టెట్ పరీక్షకు పేపర్-1కి 3,18,444 మంది హాజరు కాగా.. వారిలో 1,04,078 మంది అర్హత సాధించారు. ఇక పేపర్-2కి 2,50,897 మంది హాజరైతే వారిలో 1,24,535 మంది అర్హత సాధించారు. ప్రతి 6 నెలలకొకసారి టెట్ పరీక్షను నిర్వహించాల్సి ఉండగా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొమ్మిదిన్నర సంవత్సరాలలో కేవలం 3 సార్లు నిర్వహించారు. ఇపుడు నిర్వహించేది 4వ సారి. ఇక మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మన ఊరు-మన బడి పనులపై కూడా చర్చించినట్టు తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో పూర్తయిన బడులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని.. అలాగే ఎక్కడైతే పనులు పెండింగ్‌లో ఉన్నాయో వాటిని దసరా నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇంకా మొదలు కాని పనులకు సంబంధించి టెండర్లను పిలిచేలా చర్యలు తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో నిర్ణయించినట్టు తెలిసింది. వాటితోపాటు ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులపై కూడా చర్చించినట్టు సమాచారం. ఈ సమస్యలపై ఈనెల 10న హైకోర్టులో విచారణ ఉన్నందున ప్రభుత్వం తరపున వాదనలు పకడ్బందీగా వినిపించి ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను ఇప్పించేలా చూడాలని ఉపసంఘంలో కొందరు మంత్రులు కోరినట్టు తెలిసింది. కోర్టుకు అవసరమైన అన్ని విషయాలను సమర్పించి బదలీలు, పదోన్నతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కూడా సమావేశంలో అభిప్రాయం వ్యక్తం అయినట్టు విశ్వసనీయంగా తెలిసింది. విద్యా రంగంలోని ఈ సమస్యలపై మరోసారి ఈ నెల 15 తరువాత ఉపసంఘం సమావేశం కావాలని నిర్ణయించినట్టు సమాచారం.



మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమభవన్ ముందు ధర్నాకు దిగిన ఎంపి ఆర్.కృష్ణయ్య

## బిసి విద్యార్థులపై వివక్ష చూపితే గుణపాఠం తప్పదు

### 120 గురుకులాలను వెంటనే మంజూరు చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జులై 7, ప్రభాతవార్త :** బిసి విద్యార్థుల పట్ల వివక్ష చూపితే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. బిసిలలో పుట్టడమే పాపమా..? బిసిలు పన్నులు కట్టడం లేదా.. దేశ సంపదను సృష్టించడం లేదా అంటూ ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో 120 బి.సి. గురుకులాలను మంజూరు చేయడంతోపాటు కాలేజీ కోర్సులు చదివే బిసి విద్యార్థులకు పూర్తి ఫీజుల స్కీంను పునరుద్ధరించి పెండింగ్‌లో ఉన్న రూ.5వేల కోట్ల ఫీజు బకాయి లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని తెలుగు సంక్షేమ భవనం ముందు వేలాదిమంది విద్యార్థులతో ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో ఆర్. కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. ఇంజినీరింగ్, మెడిసిన్, పిజి కోర్సులు చదివే బి.సి విద్యార్థుల మొత్తం ఫీజుల రీయింబర్స్‌మెంట్ స్కీంను పునరుద్ధరించడంతోపాటు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రూ.5 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కువ మొత్తంలో ఉన్న ఫీజులను బి.సి విద్యార్థులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నత విద్యకు దూరమవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 295 బిసి కాలేజీ హాస్టళ్లకు, 321 బిసి గురుకులాల పాఠశాలల్లో ఏ ఒక్కదానికి సొంత భవనాలు లేవన్నారు. ప్రభుత్వం వాటికి కెటాయించిన స్థలాలను సైతం అధికారులు ప్రైవేటు వ్యక్తులకు కేటాయించడం బి.సిలపట్ల వివక్ష చూపడమేనన్నారు. ఈ ధర్నాలో బి.సి సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఎర్ర సత్యనారాయణ, గుజ్జ క్రిష్ణ, అంజి, రామకృష్ణ, నీల వెంకటేష్, సతీష్, భూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, నందగోపాల్, భాస్కర్‌ప్రజాపతి, శివకుమార్, ఉదయ్ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



మంటల్లో దగ్ధమవుతున్న రాజధాని బస్సు

# అకస్మాత్తుగా ఆర్టీసి బస్సులో మంటలు

### డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులకు తప్పిన ముప్పు

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), జులై 7, ప్రభాతవార్త :** నగర శివారులోని విజయవాడ జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికుల కథనం ప్రకారం... కూకట్‌పల్లి డిపోకు చెందిన రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సు గురువారం రాత్రి కూకట్‌పల్లినుండి గుంటూరుకు బయలుదేరే సమయంలో మార్గమధ్యంలోని పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగు రోడ్డు వద్ద రాత్రి 11 గంటలకు ఒక హోటల్‌వద్ద బస్సు నిలిపి ప్రయాణీకులు టిఫిన్ చేసారు. తిరిగి బస్సు బయలుదేరే సమయంలో ఒక్కసారిగా బస్సు ముందు భాగంనుండి మంటలు అకస్మాత్తుగా చెలరేగడంతో అప్రమత్తమైన బస్సు డ్రైవర్‌ను బస్సును ఆపి ప్రయాణీకులను కిందికి దింపివేసాడు. అనంతరం మంటలు బస్సు మొత్తం మంటలు వ్యాపించడంతో పూర్తిగా కాలిపోయింది. బస్సులో 11 మంది ప్రయాణీకులు ఉండడంతో పెను ప్రమాదమే తప్పినట్లు అయ్యింది. ఫైర్‌ఇంజన్ వచ్చేలోపే బస్సు పూర్తిగా కాలిపోయింది.



ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారుల సమావేశం దృశ్యం

## ఇన్‌కమ్ టాక్స్‌లావాదేవీలు సులభతరం

### అక్రమంగా రిఫండ్ తీసుకునే వారిపై చర్యలు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** పన్ను చెల్లింపుదారుల లావాదేవీలు సులభంగా జరిగేలా ఆదాయపు పన్ను శాఖ చర్యలు చేపట్టింది. ఇదే సమయంలో మధ్యవర్తుల ప్రమేయంతో కొందరు ఉద్యోగులు అసంబధంగా, అడ్డదారిన రిఫండ్ తీసుకుంటున్నారని గుర్తించి అటువంటి వారిపై చర్యలకు సిద్ధం అవుతోంది. పన్ను చల్లింపుదారులు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించడాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ దిశగా ఆదాయపు పన్ను శాఖ ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్ ఫారాలను సరళంగా ఉండేలా రూపొందించింది. అంతేకాకుండా రిటర్న్ ఫారాలను పన్ను చెల్లింపుదారులు సులభంగా ఆన్‌లైన్‌లో సమర్పించే వెసులుబాటు కల్పించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. పన్ను చెల్లింపుదారులపై ఉంచిన నమ్మకంతో, రిటర్న్లు సమర్పించే సమయంలో వారు క్లైము చేసిన తగ్గింపులు, మినహాయింపులకు సంబంధించిన రుజువులు, పత్రాలను ఆన్‌లైన్‌లో సమర్పించనక్కర లేదు. అలా సమర్పించిన రిటర్న్లు త్వరితగతిన పరిష్కరించబడతాయి. పన్ను చెల్లిపుదారులకు రావాల్సిన రిఫండ్ ఏదైనా ఉంటే దాన్ని వెంటనే వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయబడుతుందని తెలియచేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువమంది ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలోన పనిచేసే ఉద్యోగులు, జీతాలు పొందుతున్న పన్ను చెల్లింపుదారులు తమకు అర్హత లేని, అసంబంధమైన మినహాయింపులు, తగ్గింపులు కోరుతూ రిటర్న్లు దాఖలు చేసి రిఫండ్ తీసుకునే ప్రయత్నాలు చేయడాన్ని తమ శాఖ గుర్తించిందని పేర్కొంది. తెలుగు రాష్ట్రాలకు అవతల ఉన్న కంపెనీల్లో పనిచేస్తూ వారి పాన్ నంబర్లు ఈ రాష్ట్రాల్లో కలిగి ఉన్నట్లు కనుగొన్నామని తెలిపింది. వీరిలో ఎక్కువ మంది వారి సంస్థలు వేతనాల సమయంలో తగ్గించిన పన్నులో దాదాపు 75 నుండి 90 శాతం మేర రిఫండ్ క్లైమ్ చేసినట్లు వివరించింది. వీటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేయగా, మధ్యవర్తుల ప్రమేయంతో అసంబధమైన రిఫండ్‌ను క్లైమ్ చేస్తున్నారని కనుగొన్నట్లు వెల్లడించారు. ఇందుకు మధ్యవర్తులు కొంత కమీషన్ కూడా తీసుకుంటున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఇటువంటి ఉద్యోగులు, మధ్యవర్తులపై చర్యలకు సిద్ధం అవుతున్నట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారులు స్పష్టం చేశారు.

## దర్శకుడు శంకర్ భూమి కేసు కొట్టేసిన హైకోర్టు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** తెలుగుతు చలన చిత్ర పరిశ్రమకు చెందిన దర్శకుడు శంకర్‌కు భూమి కేసుకు సంబంధించి హైకోర్టు కీలక తీర్పును ఇచ్చింది. స్టూడియో నిర్మాణం నిమిత్తం శంకర్‌కు రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించింది. అయితే ఈ కేటాయింపుకు వ్యతిరేకంగా వేసిన పిటీషన్‌ను శుక్రవారం హైకోర్టు కొట్టి వేసింది. భూమి కేటాయింపులో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తేల్చిచెప్పింది. స్టూడియో నిర్మాణం కోసం 2019 సంవత్సరంలో శంకర్‌కు తెలంగాణ ప్రభుత్వం భూమిని కేటాయించింది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకీళ్ల వద్ద 5 ఎకరాలను కేటాయించింది. ఈ భూమిపై కొంత మంది వ్యక్తులు శంకర్‌కు వ్యతిరేకంగా హైకోర్టులో పిటీషన్లను వేశారు. దీనిపై విచారించిన కోర్టు ఈ పిటీషన్లను కొట్టి వేస్తూ తీర్పునిచ్చింది.

## బోగస్ ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: కాసాని జ్ఞానేశ్వర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 7:** వచ్చే ఎన్నికల్లో ఓటర్ల జాబితా సవరణపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పార్టీ నాయకులకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సూచించారు. శుక్రవవారం ఓటర్ల జాబితాపై పార్టీ నాయకులతో నిర్వహించిన కాసాని సమీక్ష సమావేశం నిర్వహించారు. టిడిపి మద్దతుగా ఉన్న ఓటర్లను తొలగించినట్లయితే.. వాటిని సవరించేందుకు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామ,మండల,డివిజన్,వార్డు స్థాయిలో ఓటర్లు అర్హులా? అనర్హులా? పరిశీలించాలన్నారు.

## కాంగ్రెస్‌లో వర్గపోరు.. గాంధీభవన్ వేదికగా ఆందోళనలు

### మరింత ముదిరిన మునుగోడు పంచాయితీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 7:** కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు బయటపడుతోంది. నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలో మండల కమిటీ నియామకాల్లో తమకు అన్యాయం జరిగిందని ఆ పార్టీ నేత పాల్వాయి స్రవంతి వర్గం ఆరోపిస్తూ ఆందోళనకు దిగింది. ఇక సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గంలో నర్సా రెడ్డికి బాధ్యతలు అప్పగించడంపై కొంతమంది నేతలు,కార్యకర్తలు గాంధీభవన్ వేదికగా నిరసనకు దిగారు. దీంతో శుక్రవారం గాంధీభవన్ వద్ద ఒకింత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్‌లో మునుగోడు పంచాయతీ చర్చనీయాంశంగా మారింది. గాంధీభవన్‌లో మునుగోడు నియోజకవర్గానికి చెందిన నేతలు ఆందోళనకు దిగారు. మండల కమిటీల నియాకమాల్లో తమకు అన్యాయం జరిగిందని పాల్వాయి స్రవంతి వర్గం ఆరోపిస్తోంది. ఈ క్రమంలో తన వర్గానికి చెందిన నేతలతో స్రవంతి గాంధీభవన్‌కు వెళ్లారు.

టిపిసిసి చీఫ్ క్యాబిన్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా... ఆమె అనుచరులను సిబ్బంది అడ్డుకున్నారు. స్రవంతిని మాత్రమే లోపలికి అనుమతించడంతో నేతలు ఆందోళనకు దిగారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో మండల కమిటీల అధ్యక్షుల నియామకాల్లో చలిమెల కృష్ణారెడ్డి వర్గానికే ప్రాధాన్యం ఇచ్చారని పాల్వాయి స్రవంతి ఆరోపించారు.


మండల కమిటీల్లో తమ వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇవ్వకపోతే ఎలా పనిచేయాలని ఆమె ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క జోక్యం చేసుకున్నారు. ఈ విషయంలో తగిన పరిష్కారం ఆలోచిస్తామని సర్దిచెప్పే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది.

## అంగన్వాడీ గుడ్లపై సీల్

### అమల్లోకి వచ్చిన నూతన విధానం

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** అంగన్వాడీలకు సరఫరా చేసే కోడిగుడ్లపై సర్కార్ ముద్ర అమల్లోకి వచ్చింది. అంగన్వాడీలకు సరఫరా చేసే కోడిగుడ్లను కొందరు అక్రమార్జనపరులు చిన్నపిల్లలు, బాలింతలకు పెట్టకుండా పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాలతో అంగన్వాడీలకు సరఫరా చేసే కోడిగుడ్లపై తాజాగా రౌండ్ ముద్ర వేయడం ప్రారంభించారు. కాగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో భాగంగా కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారు. ఏడు నెలల నుండి 3 ఏళ్ల వయస్సున్న పిల్లలకు నెలకు 16 చొప్పున, గర్భిణులు, బాలింతలకు రోజుకు ఒకటి చొప్పున, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు రోజుకు ఒకటి చొప్పున గుడ్లను అందిస్తున్నారు. ఇందుకు గాను ప్రస్తుతం ప్రతీ నెలా మూడు సార్లు కాంట్రాక్టర్లు ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లను సరఫరా చేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల ఇవి బయట మార్కెట్‌కు తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీటిపై మూడు రకాల రంగులతో ముద్ర వేయాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రతిపాదించారు. ఇందులో భాగంగా రెండు రోజులుగా గుడ్లపై ముద్ర వేస్తున్నారు. మొదటి విడతగా అంగన్వాడీల కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లపై నీలి రంగు, రెండో విడతలో ఎరుపు రంగు, మూడో విడతలో ఆకుపచ్చ రంగు ముద్ర వేసి సరఫరా చేయనున్నారు.

# జాబిల్లిపై పరిశోధనలే చంద్రయాన్-3 లక్ష్యం






14న ప్రయోగించే చంద్రయాన్-3 ఉపగ్రహం, షార్ సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి చంద్రయాన్-3తో పాటు నింగికి ఎగరనున్న ఎల్‌విఎం3-ఎం4 రాకెట్

## ప్రపంచ శాస్త్రవేత్తల దృష్టి శ్రీహరికోటపైనే, ముహూర్తం ప్రకటించడంతో హుషార్‌గా పనులు, ప్రయోగం చూసేందుకు వీక్షకులకు అనుమతి

**శ్రీహరికోట (తడ),జులై 7 ప్రభాతవార్త:** అంతరిక్ష రంగంలో భారత్ మరోసారి జేజేలందుకోవడానికి చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. ఇస్రో శాస్త్రవేత్తలు పట్టువదలని విక్రమార్కుల్లా రెండు పరాజయాల అనంతరం మూడోసారి చంద్రయాన్-3ని జాబిల్లిపై పరిశోధనలకు పంపిస్తోంది. ఇందుకు సంబంధించి తిరుపతి జిల్లా శ్రీహరి కోటలో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 14న మధ్యాహ్నం సరిగ్గా 2.35 గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌నుంచి భారత భారీ రాకెట్ ఎల్‌విఎం3-ఎం4 చంద్రయాన్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్ల నుంది. భూమికి దగ్గర దూరం 170 కిలోమీటర్లు, ఎక్కువ దూరం 36వేల 500 కిలోమీటర్ల ఎలిప్టిక్ పార్కింగ్ కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ఉంచుతుంది. ఉపగ్రహంలోని కీలకపరికరాలు ల్యాండర్, రోవర్‌ను ప్రొపల్షన్ మాడ్యూల్ లో 100 కిలోమీటర్ల వృత్తాకార ధ్రువ చంద్ర కక్ష్యలోకి తీసుకొచ్చి వేరు చేయాల్సి ఉంది. ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో 69.37 సౌత్ పోల్ 32.35, ఈస్ట్ పోల్ సమీపంలో చంద్రుని ఉపరితలంపై రోవర్‌తో ఎలాంటి కుదుపులు లేకుండా దిగాల్సి ఉంది. చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితేనే మన పరికరాలు పనిచేస్తాయి. గతంలో కేవలం సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్ల ఇస్రోకి కొన్ని కోట్ల రూపాయల నష్టం శాస్త్రవేత్తలకు కొన్ని వేల పనిగంటలు నిరుపయోగమయ్యాయి. ఈ సారి చంద్రయాన్-3 చంద్రుని కక్ష్యలో సాఫ్ట్ ల్యాండింగ్ జరిగే సమయాన టచ్ డౌన్ వేగం కేవలం సెకనుకు రెండు మీటర్లుగా ఉండాల్సి ఉంది. ఇది నిలువుగా దిగేటప్పుడు వేగం మాత్రమే, క్షితిజ సమాంతరంగా దిగేటప్పుడు సెకనుకు కేవలం 0.5 మీటర్ల వేగం మాత్రమే ఉండి అతి మెల్లగా సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. అప్పుడు మాత్రమే ఈ ప్రయోగం విజయ వంతమైనట్లు లెక్క. రోవర్ ఆప్రాంతంలో సంచరించే సమయాన చంద్రుని ఉపరితలంపై రసాయన విశ్లేషణ నిర్వహిస్తుంది. భూమితో కమ్యూకేషన్లు ప్రారంభించడానికి ప్రొపల్షన్ మాడ్యూల్ కమ్యూనికేషన్ రిలే కొరకు చంద్ర కక్ష్యలోనే ఉంటుంది.

**చంద్రయాన్-3లో సాంకేతిక ఉపకరణాలు:** ఈ సారి చంద్రయాన్-3లో ఆర్బిటర్ లేకుండా కేవలం ల్యాండర్, రోవర్‌లు మాత్రమే వినియోగిస్తున్నారు. చంద్రయాన్-2లో ఈ ల్యాండర్‌కు విక్రమ్ ల్యాండర్ అని, రోవర్‌కు ప్రజ్ఞాన్ రోవర్ అని పేరు పెట్టారు. అయితే విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ కాకపోవడంతో ఆ ప్రయోగం విజయవంతం కాలేదు. రోవర్ కూడా పనిచేయలేకపోయింది. అయితే చంద్రయాన్-2లోని ఆర్బిటర్ మాత్రం చంద్రుని చుట్టూ తిరిగి కొన్ని కీలక పరిశోధనలను అంతరిక్ష శాస్త్రజ్ఞులకు అందజేసింది. ఈ సారి ల్యాండర్‌లో అమర్చే ఉపకరణాలలో చంద్రఉపరితల థర్మోఫిజికల్ ప్రయోగం చేపడుతున్నారు. ల్యాండింగ్ సైట్ చుట్టూ భూకంపాన్ని కొలవడానికి చంద్ర భూకంప చర్య కోసం పరికరం మరియు ప్లాస్మా సాంద్రత దాని వైవిధ్యాలను అంచనా వేయడానికి లాంగ్ ముయర్ ప్రోబ్, చంద్ర లేజర్ శ్రేణి అధ్యయనాల కోసం అమెరికా స్పేస్ ఏజన్సీ నాసా అమ ర్చిన పాసివ్ లేజర్ రెట్రో రిఫ్లెక్టర్ అరె అనే ఉపకరణాన్ని కూడా చంద్రయాన్-3లో అమర్చి ఉన్నారు. ఇక రోవర్‌లో ల్యాండింగ్ సైట్ సమీపంలోని మూలక కూర్పును పొం దడం కోసం ఆర్ఫా పార్టికల్ ఎక్స్‌రే స్పెక్టోమీటర్ మరియు లేజర్ ప్రేరిత బ్రేక్‌డౌన్ స్పెక్ట్రో స్కోపిని అమర్చి ఉన్నారు. ఒక విధంగా ఈ పరికరాలు గతంలో అమెరికా చైనా రష్యాలు చంద్రునిపై పరిశోధనల కోసం ప్రయోగించిన వాటి కన్నా భిన్నమైనవి. చంద్రునిమీద సరికొత్త ప్రాంతంలో గతంలో చేయని పరిశోధనలను కూడా ఈ పరికరాలు చేయనున్నాయి. అందుకనే చందమామ రమ్మంటే ఊరికే పోకుండా ఈ పరికరాలన్నీ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకొని చంద్రుని అంచుచూసేందుకు వెళుతున్నాయి. ఈ ప్రయోగం విజయవంతంకావాలని దేశంతోపాటు ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే శుక్రవారం శ్రీహరికోటలో చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించి వెహికల్ ఎలక్ట్రికల్ టెస్టులన్నీ కంప్లీట్ చేశారు. వీక్షకుల గ్యాలరీనుంచి అనుమతినిస్తూ షార్ అధికారులు వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

### ఢిల్లీ లిక్కర్ స్కాం

## సిసోడియా, మరికొందరి రూ.128 కోట్ల ఆస్తులు జప్తు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో శుక్రవారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిం దితుడుగా వుండి సిబిఐ, ఈడీ కేసుల్లోఅరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు మరికొందరు నిందితులకు ఈడీ అధికా రులు షాక్ ఇచ్చారు. సిసోడియాతో పాటు ఆయన సతీమణి ఇతరులకు సంబంధించిన 128.78 కోట్ల రూపాయల ఆస్తులను ఈడీ అధికారులు శుక్రవారం జప్తు చేశారు. ఇదే సమయంలో సిసోడియాకు చెందిన మరో 7.29 కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేసేందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈడీ జప్తు చేసిన ఆస్తు ల్లో సిసోడియాతో పాటు ఆయన సతీమణి సీమా సిసోడియాకు చెందిన రెండు స్థిరాస్తులు, మరో నిందితుడు రాజేష్ జోషికి చెందిన భూమి, ఫ్లాట్, గౌతం మల్హోత్రాకు చెందిన భూమి, ఫ్లాట్ వున్నాయి.

**విజయ్ ఆరోరాకు వారం రోజుల కస్టడీ**

ఇదిలావుండగా లిక్కర్ స్కాం కేసులో నిందితుడుగా వున్న విజయ్ అరోరాను మరింత విచారించేందుకు అతన్ని ఈడీ కస్టడీకి ఇస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శ నివారం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో అరోరాను ఇప్పటికే పలుమార్లు విచారించినా ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, ఈ నేపథ్యంలోనే వారం రోజుల పాటు క స్టడీకి ఇవ్వాలని ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌ను రౌస్ అవెన్యూ కోర్టు ఆమోదించింది. శనివారం నుంచి ఈ విచారణ వుంటుంది.

## బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను ఎందుకు అరెస్టు చేయరు?

● అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ ఉపాధ్యక్షురాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 7, ప్రభాతవార్త:** లైంగిక వేదింపులకు పాల్పడిన బిజెపి లోకసభ సభ్యుడు బ్రిజ్‌భూషణ్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ ఉపాధ్యక్షురాలు జగమతి సాంగ్వాన్ ప్రశ్నిం చారు. శుక్రవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'కీచక బ్రిజ్‌భూషణ్ అరెస్టు ఎప్పుడు?, రెజ్లర్ల న్యాయపోరాటానికి ఐద్వా మద్దతు' అంశంపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి అధ్యక్షతన సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా జగమతి మాట్లాడుతూ మహిళా మల్లయోధుల సమస్య దేశ ప్రజల ముందు ఒక ఎజెండాగా నిలిచిందని చెప్పారు. దేశానికి గౌరవాన్ని, ప్రతిష్టను తీసుకొచ్చిన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పఇన బిజెపి ఎంపిని అరెస్టు చేయటానికి ఆ పార్టీ ససేమిరా అంటుందంటే..వారివే కావని దేశంలోని మహిళలందరి భద్రతకు సంబంధించిందని, అందుకే ఇది దేశ ప్రజల ఎజెండాగా మారిందన్నారు. ప్రధాని మోదీతో పాటు, హోం, క్రీడా శాఖమంత్రులు కనీసం స్పందించడంలేదంటే వీరంతా ఎవరిపక్షమో చెప్పకనే చెప్పారన్నారు. కాగా భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జోక్యంతో అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని గుర్తు చేశారు. రెజ్లర్ల పోరాటానికి సంఘీభావం ప్రకటించేందుకు ఐక్యమవుతున్న విద్యార్థి, యువజన, మహిళా, ప్రజాతంత్ర స్వచ్ఛంద సంస్థల కార్యక్రమాన్ని విధ్వంసం చేశారని అన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి మాట్లాడుతూ మహిళల భద్రత పట్ల ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, చట్టం ఎవరికైనా ఒకటేనని, ఎంపీలకు ఒక రకంగా, సామాన్యులకు మరో రకంగా పనిచేయడమేమిటని ప్రశ్నించారు. వెంటనే బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా ఉపాధ్యక్షురాలు టి.జ్యోతి, బి.హైమావతి, ఆశాలత, మాచర్ల భారతి తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ ఉపాధ్యక్షురాలు

## విభజన హామీల అమలు కోసం ప్రశ్నించడం నేరమా?

### అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఇచ్చిన విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ అధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. తమ నేతల అక్రమ అరెస్టులను సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. తక్షణమే నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేట రైల్వే ఫ్యాక్టరీ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని, ములుగులో గిరిజన యూనివర్సిటీని నెలకొల్పుతామని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో విభజన హామీలుగా ఇచ్చారని.. వాటిని ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ వచ్చి 9 సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటి వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

విభజన హామీలు అమలు చేయకుండా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో పర్యటన చేయడం అప్రజాస్వామికమని కూనంనేని విమర్శించారు. వెంటనే విభజన హామీలు అమలు చేయాలని.. తెలంగాణ ప్రజలకు న్యాయం చేయాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ.. సీపీఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించినట్టు కూనంనేని తెలిపారు.

## రైల్వే తయారీ యూనిట్‌కు నేడు ప్రధాని శంకుస్థాపన

### వివరాలను వెల్లడించిన జిఎం అరుణ్‌కుమార్ జైన్



వివరాలను వెల్లడిస్తున్న జిఎం అరుణ్‌కుమార్ జైన్ రైల్వే అధికారులు

**హైదరాబాద్ (మెట్టుగూడ), జులై 7, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోదిచే శనివారం కాజీపేటలో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ శంకుస్థాపన చేస్తారని దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జీఎం అరుణ్‌కుమార్ జైన్ విలేకరలు సమావేశంలో మాట్లాడుతూ కాజీ పేటలో రైల్వే తయారీ యూనిట్, భారత రైల్వేలకే కాకుండా రాష్ట్ర ప్రజలకు కూడా ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అన్నారు. ఈ యూనిట్ తెలంగాణలోనే ఏర్పాటవుతున్న తొలి భారతీయ రైల్వే తయారీ యూనిట్ అన్నారు. దీంతో ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అవసరాలనకు అనుగుణంగా వివిధ రకాల రోలింగ్ స్టాక్‌లను ఉత్పత్తి చేస్తుందని ఆయన తెలిపారు. కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్ రాష్ట్రంలోని హనుమకొండ ప్రాంతంలో కొత్త పారిశ్రామిక అభివృద్ధికి పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహిస్తూఈ ప్రజల సామాజిక ఆర్థిక పురోగతిలో ముఖ్యమైన పాత్రపోసిస్తుందని జీఎం వివరించారు. తొలుత కాజీపేటలో నెలకు 200 వ్యాగన్‌ల పీరియాడిక్ ఓవర్ హోలింగ్(పిఓఎచ్) చేపట్టేందుకు వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ మంజూరు చేయడమైందన్నారు. ఈ ప్రాజెక్టు రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్‌కు అప్పగించడం జరిగిందని వివరించారు. అనేక అంశాలను పరిగణలోని తీసుకుని కాజీపేటలోని వ్యాగన్ రిపేర్ షాప్‌ను సుమారు రూ. 521 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే తయారీ యూనిట్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదిచే ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కాజీపేటలోని రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం మరొక ప్రధానమైన అడుగు కాబోతుందని జీఎం వెల్లడించారు. ఈ తయారీ యూనిట్‌తో సంవత్సరానికి 1200 వ్యాగన్లను తయారు చేయగల సామర్థ్యంతో ప్రారంభించబడుతుందన్నారు. రెండో సంవత్సరం నుంచి సంవత్సరానికి 2400 వ్యాగన్లను తయారు చేయగల్గుతుందని వెల్లడించారు. వ్యాగన్‌ల లభ్యతను మెరుగుపరడం ద్వార తయారీ యూనిట్ పరిశ్రమను ప్రోత్సహిస్తుందని వివరించారు. అదనంగా రోలింగ్ స్టాక్ ఉత్పత్తి పెరగడం రాష్ట్ర ఆర్థిక వృద్ధిని మాత్రమే కాకుండా దేశమంతట కీలకమైన భారీ వస్తువులను రవాణా చేయడం ద్వార భారతదేశ ఆర్థిక వ్యవస్థను కూడా పెంచేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఏ.కె. గుప్తా, రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ మున్నాకుమార్‌తోపాటు అధికారాలు పాల్గొన్నారు.



విద్యార్థులకు లాప్‌టాప్‌లు అందించిన తరువాత వారితో కలిసి ఫొటో దిగిన డిజిపి అంజనీకుమార్

## సమాజ అభివృద్ధిలో యువత పాత్ర ఉండాలి

### డిజిపి అంజనీకుమార్ వెల్లడి

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో విలువైందని, ఇదే సమయంలో అభివృద్ధి, పురోగమనం, సామాజిక సంస్కరణలను తీసు కురావడంలో ప్రధాన పాత్ర వుందని డిజిపి అంజనీ కుమార్ తెలిపారు. నగరంలో నిరుపేద విద్యార్థులకు అక్షయ విద్యా సంస్థ చేస్తున్న కృషి నేపథ్యంలో శుక్రవారం నా డు డిజిపి కార్యాలయంలో ఒక కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా ఆ సంస్థ 80 మంది నిరుపేద విద్యార్థులకు లాప్‌టాప్‌లను ఇవ్వగా వాటిని డిజిపి అంజనీ కు మార్ అందించారు. ఈ సందర్భంగా అంజనీ కుమార్ మాట్లాడుతూ చదువుకున్న యువత తాముండే ప్రాంతాలలో చెడు మార్గాలలో పయనిస్తున్న వారిని మంచి మార్గ ంలోకి తీసుకురావాల ని కోరారు. అభివృద్ధి అంటే భవనాల నిర్మాణం మాత్రమే కాదని, అట్టడుగు వర్గాల వారు ఉన్నత చదువులతో ఉన్నతస్థితికి చేరుకోవడమని ఆయ న అన్నారు. ఇదే సమయంలో ఉన్నతస్థానాల్లో వు న్న వారు ఇతరులకు సాయం చేయాలని ఆయన సూచించారు. యువత దేశ భవిష్యత్తును నిర్ణయి స్తుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో కొందరు చెడుమార్గాన్ని ఎంచుకోవడం బాధాకరమని డిజిపి తెలిపారు. వీరిని సన్మార్గంలో పయనించేలా అందరు కృషి చేయాలని ఆయన కోరారు. తెలం గాణ రాష్ట్రం నేడు ఐదవ అతిపెద్ద ఆర్థిక అభివృద్ధి చెందిన ప్రాంతమని, అనేక రంగాల్లో రాష్ట్రం ముందంజలో వుందని, ఇదే సమయంలో ఆయా రం గాలలో అత్యధిక ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని డిజిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షయ విద్యా సంస్థ నిర్వాహకులు వివేకానంద, హిమ ప్రతాప, అరుంధతి, జ నార్దన్, మనోజ్ గుప్తా, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మూడు రోజులు వర్ష సూచన

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు, బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి రాష్ట్రంలో ఈ నెల 8వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని ములుగు, భువనగిరి, సిద్దిపేట్, నల్లగొండ, రంగారెడ్డి, మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి భారీగా వర్షాలు కురిసే వీలుందని వెల్లడించింది. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం అధికారులు సూచించారు.



సాయిచంద్ భార్యకు నియామక పత్రాన్ని అందజేస్తున్న బాల్కా సుమన్, దాసోజు శ్రవణ్

## నకిలీ ఎన్‌ఒసిలతో వాహనాల విక్రయం

### ప్రజలకు, బ్యాంకులకు కుచ్చుటోపీ

### ఒకరిని అరెస్టు చేసిన ఎస్‌ఒటి పోలీసులు

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), జులై 7, ప్రభాతవార్త :** బ్యాంకుల పేరుతో నకిలీ ఎన్‌ఓసిలు సృష్టిస్తూ అమాయక ప్రజలకు వాహనాలను విక్రయిస్తూ ప్రజలకు, బ్యాంకులకు కుచ్చుటోపీ పెడుతున్న వ్యక్తిని హయత్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలను వెల్లడించారు. నకిలీ ఎన్‌ఓసిలతో వాహనాలు విక్రయిస్తున్నారని పక్కా సమాచారంతో భువనగిరి ఎస్‌ఓటి పోలీసులు, హయత్‌నగర్ పోలీసులు నిందితుడిని వలపన్ని పట్టుకున్నారు. విలేకరుల సమావేశంలో డిసిపి సాయిశ్రీ మాట్లాడుతూ విశాఖపట్టణానికి చెందిన కారుమూరి వీరవెంకటసత్య గుప్త అలియాస్ నాగరాజు అలియాస్ రాజు జీవనాధారంకోసం 2015లో నగరానికి వచ్చి సికింద్రాబాద్‌లోని తిరుమలగిరిలో ఇల్లు అద్దెకు తీసుకుని నివాసముంటూ వర్ధన ఇండస్ట్రీస్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి అతని స్నేహితుడు సురేష్ 10 శాతం పెట్టుబడి పెట్టి, మరో మహిళ శ్రావణిని డైరెక్టర్‌గా నియమించుకున్నాడు. ఈ క్రమంలో 2018 సంవత్సరంలో మహీంద్ర ఎక్స్‌యువి వాహనాన్ని కొనుగోలు చేసి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుండి రుణం తీసుకున్నాడు. ఆ వాహనాన్ని శ్రావణి పేరుపైకి మార్చి యాక్సిస్ బ్యాంకు నుండి రుణాన్ని పొందారు. తిరిగి యాక్సిస్ బ్యాంక్‌పై నకిలీ ఎన్‌ఓసిని సృష్టించి హైపొథికేషన్‌ను తొలగింపచేసాడు. నిందితుడు 6 నుండి 7 వాహనాలకు నకిలీ ఎన్‌ఓసిలు సృష్టించి ఇతరులకు వాహనాలు అమ్ముతూ కోటి 26 లక్షలు సంపాదించాడు. పోలీసులు 5 కార్లు, ఒక ద్విచక్ర వాహనం, 3 సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, నకిలీ స్టాంపులు, నకిలీ ఆధార్ కార్డులు, నకిలీ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకుని మరో 4గురు నిందితులకోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## శాన్ డియాగో కామిక్-కాన్ 2023లో లాంచ్ అవుతున్న తొలి భారతీయ చిత్రం 'ప్రాజెక్టు కె'

వైజయంతీ మూవీస్ సౌత్ బ్రేకింగ్ ప్రాజెక్టు ప్రాజెక్టు కె శ్యాన్ డియాగోకామిక్ కాన్ 2023లో లాంచ్ అవుతున్న తొలి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించనుంది.. ఈ యూనిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పాప్‌కల్చర్ ఈవెంట్ సెలబ్రిటీ చేసుకోనుంది... అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ప్రభాస్ పాత్రను క్యారికేచర్‌గా చూపించారు. పోస్టర్‌లో ప్రత్యేక శక్తులతో సూపర్‌హీరోగా చాలా స్ట్రాంగ్‌గా కన్పిస్తున్నారు.. వైజయంతీ మూవీస్ ఆకట్టుకునే సంభాషణలు, మరపురాని పెర్ఫామెన్స్ నిర్వహిస్తుంది.. ఇండియన్ కల్చర్, సైన్స్‌ఫిక్షన్ ప్రపంచం గురించి ఒక గ్లింప్స్ అందిస్తుంది.. ప్రత్యేక అతిథులు కమల్‌హాసన్, సూపర్‌స్టార్లు ప్రభాస్, దీపికా పడుకొనే, జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు నాగ్‌అశ్విన్‌తో కూడిన



ఎక్స్‌యిటింగ్ ప్యానెల్‌తో ఎస్‌డిసిసి వేడుక ఈనెల20న ప్రారంభం కానుంది.. ఈ సందర్భంగా ప్రాజెక్టు కె క్రియేటర్స్ చిత్రం టైటిల్, ట్రైలర్, విడుదల తేదీని లాంచ్ చేస్తారు. కామిక్, కాన్ వేదికగా ప్రేక్షకులకు గొప్పఅనుభూతిని అందజేస్తారు.. ఈ ప్రత్యేక కార్యక్రమం గురించి దర్శకుడు నాగ్‌అశ్విన్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఇండియా చాలా గొప్ప కథలు, సూపర్ హీరోలకు నిలయం. మా చిత్రం దీన్నిప్రపంచానికి తెలియజేయటానికి పంచుకోవటానికి చేసిన ప్రయత్నమని భావిస్తున్నామని అన్నారు.. కామిక్‌కాన్ మా కథను పరిచయం చేయటానికి సరైన వేదికను అందిస్తుందని అన్నారు. నిర్మాత అశ్వనీదత్ ఆనందం వ్యక్తం చేస్తూ భారతీయ చలనచిత్రపరిశ్రమలోని ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటిగా ఈ అసాధారణ ప్రయాణాన్ని ప్రారంభించటం మాకు చాలా గర్వంగా ఉందన్నారు. మన దేశంలోని అతి పెద్ద సూపర్‌స్టార్‌లతోచేతులు కలుపుతూ భారతీయ సినిమా సరిహద్దులను అధిగమించే మేం కొత్తగా అడుగువేస్తున్నామని అన్నారు. వరల్డ్ మ్యాప్‌లో భారతీయ సినిమాను చూడాలని కోరుకునే భారతీయ ప్రేక్షకులందరికీ ఇది గర్వకారణమైన క్షణం అన్నారు. కామిక్ కాన్ మాకు వరల్డ్ స్టేజ్ అన్నారు. ప్రాజెక్టు కె వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న మల్టీ లాంగ్వేజ్ సైన్స్‌ఫిక్షన్ చిత్రం.. ఇందులో అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికాపడుకొనే, దిశా పటానీ, వంటి ప్రముఖ తారాగణం ప్రతి ఒక్కరూ కీలకమైన పాత్రలను పోషిస్తూ ఎక్స్‌టార్డీనరీ చిత్రంగా మలచటంలో దోహదపడుతున్నారు.

## ఆగస్టులో 'బెదురులంక 2012'

కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా బెదురులంక 2012 .లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి సి.యువరాజ్ సమర్పకులు, క్లాక్స్ దర్శకుడు ఇందులో కార్తికేయ సరసన డీజే టిల్లు ఫేమ్‌నేహాశెట్టి హీరోయిన్‌గా నటించారు.. ఇప్పటికేవిడుదలైన ద వరల్డ్ ఆఫ్ బెదురులంక గ్లింప్స్, వెన్నెల్లో ఆడపిల్ల పాట మరియు ఇతర కంటెంట్ వల్ల ప్రేక్షకుల్లో ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. గోదావరి ఒడ్డున ఓ పల్లెటూరిలో2012 యుగాంతం నేపథ్యంలో జరిగే కథతోచిత్రీకరించిన బెదురులంక 2012 అవుట్



అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. నిర్మాత రవీంద్ర బెనర్జీ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేయటానికి ఫుల్‌స్వింగ్‌లో అన్ని వర్క్స్ జరుగుతున్నాయని తెలిపారు. ప్రేక్షకులందరినీ కడుపుబ్బా నవ్వించే కొత్త తరహా డ్రామెడీ (డ్రామా, కామెడీ) జానర్ చిత్రమన్నారు. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈచిత్రం ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని అన్నారు. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో మా చిత్రానికి సంబంధించిన కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింద న్నారు. కార్తికేయ, నేహాశెట్టి జోడీ మధ్య కెమిస్ట్రీ చాలా బాగుందన్నారు. ఒక కొత్త తరహా చిత్రాన్ని చూసిన అనుభూతితో పాటు సినిమా అంతటా నవ్వుతూనే ఉంటారని అన్నారు. ఈచిత్రంలో అజయ్‌ఘోష్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, ఆటోరామ్‌ప్రసాద్, గోపరాజు, రమణ, ఎల్బీ శ్రీరామ్, సత్య, సురభి ప్రభావతి , కిట్టయ్య, అనితానాథ్, దివ్య నార్ని తదితరులు నటించారు.


## సూపర్‌స్టార్ మహేష్‌బాబుచే 'నాయకుడు' ట్రైలర్



తమిళంలో తాజాగా సంచలనం సృష్టించిన మామన్నన్ తెలుగులో నాయకుడు పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఉదయనిధిస్టాలిన్ , వడివేలు, ఫహద్ ఫాజిల్ కీర్తి సురరేష్ ప్రధానపాత్రల్లో నటించారు. ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌కు మరి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు.. మామన్నన్ చిత్రం బ్లాక్ బాస్టర్‌హగా నిలిచి తెలుగు వెర్షన్ విడుదలకు సిద్ధమైంది.. తాజాగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు, దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి నాయకుడు ట్రైలర్‌ను లాంచ్ చేశారు. నేను పాడుతున్న పాట ఒకే పాట అయ్యిండాలి.. ఆ పాట నేను జీవితాంతం పాడుతూ ఉండాలి.. అనే ఇంటన్స్ వాయిర్ ఓవర్‌తో ట్రైలర్ మొదలై ఆసక్తికరంగా సాగింది.. వడివేలు, స్టాలిన్ కొండపై నిలబడి నగరాన్నిచూస్తుండగా, తుపాకీ పేల్చి ఫహద్ ఫాజిల్ పాత్ర పరిచయం అవుతుంది.. వడివేలు, ఉదయనిధి ఒకవైపు, ఫహద్ మరోవైపు వీరి మధ్య పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం ఉండబోతోందని ట్రైలర్ బట్టి తెలుస్తోంది.. కీర్తిసురేష్ కీలకపాత్రలో ఆకట్టుకున్నారు. ఆస్కార్ విజేత ఎఆర్‌రెహ్మాన్ అందించిన నేపథ్య సంగీతం ఇంటెన్సిటీ మరింత ఎలివేట్ చేసింది.. తెలుగులోప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి, సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా ఈచిత్రం ఈనెల 14న తెలుగు రాష్ట్రాల థియేటర్లలో విడుదల కానుంది.

# భారీ అంచనాల మధ్య 'జవాన్' రిలీజ్‌కు రెడీ

బాలీవుడ్ బాద్షా షారూక్ ఖాన్ లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జవాన్'. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం సెప్టెంబర్ 8న హిందీ, తెలుగు,భాషల్లో భారీఎత్తున రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. అలాగే జవాన్ ట్రైలర్‌ను మిషన్ ఇంపాజిబుల్ సినిమా థియేటర్స్‌లో ప్రదర్శించబోతున్న సంగతి తెలిసిందే..ఇది వరకే మ్యూజిక్ రైట్స్ విషయంలో సెన్సేన్ క్రియేట్ చేసిన జవాన్ తాజాగా మరోరికార్డు క్రియేట్ చేసింది.. ట్రైలర్ ఇంకా రిలీజ్ కాకుమందే ఈసినిమా థియేట్రికల్ హక్కులు రూ.250 కోట్లకు అమ్ముడు కావటం విశేషం.. యాక్షన్ ఎలిమెంట్స్ నటీనటుల అద్భుతమైన ప్రదర్శనతోకూడిన జవాన్ ట్రైలర్ కోసం ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. సాధారణంగానే షారూక్‌ఖాన్ సినిమాలకు సంబంధించిన హక్కులన్నీ ఫ్యాన్సీ రేట్లకే అమ్ముడవుతుంటాయి.. అయితే తాజాగా ఆయన గత సినిమాల రికార్డులను ఆయన తాజా చిత్రాలు చాటేస్తున్నాయి... ఆయనగత చిత్రం పఠాన్ బాక్సాఫీసు రికార్డులను కొల్లగొట్టింది.. ఇపుడు జవాన్‌పై భారీ క్రేజ్ క్రియేట్ అయ్యింది.. దీంతో ఈసినిమా థియేట్రికల్ హక్కుల కోసం అందరూ పోటీపడుతున్నారు.. ఇక నాన్‌థియేట్రికల్ హక్కులు హాట్ కేకులా అమ్ముడవటం చూస్తుంటే షారూక్ ఖాన్‌కి ఉన్న క్రేజ్ ఎంటనేది స్పష్టమైంది.. షారూక్‌ఖాన్ హీరోగా నటించిన ఈచిత్రాన్ని యంగ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్నారు.. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, గౌరవీ ఖాన్ ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.






## పంజా వైష్ణవ్ 'ఆదికేశవ' రిలీజ్ డేట్

ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ విభిన్నమైన, ఆసక్తికరమైన చిత్రాలను అందిస్తున్నాయి.. ఈ రెండు నిర్మాణ సంస్థలు వరుస ఘనవిజయాలను అందించటంలో నిమగ్నమై ఉన్నాయి..ఇపుడు వారు ఆదికేశవతోఅలరించటానికి సిద్ధమవుతున్నారు.. ఈ యాక్షన్‌ఎంటర్‌టైనర్ కోసం మెగా హీరో పంజా వైష్ణవ్, రీసెంట్ సెన్సేషన్ శ్రీలీల తొలిసారి జతకట్టారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రపంచ



వ్యాప్తంగా ఉన్న తెలుగు యాక్షన్ సినిమా ప్రేమికులను అలరించేలా ఆయన చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఆదికేశవ యాక్షన్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని సినిమాపై అంచనాలను పెంచేసింది.. శ్రీలీల పుట్టినరజు సందర్భంగా ఇటీవల విడుదలైన కూల్ టీజర్ కూడ యువతను ఎంతగానో ఆకట్టుకుంటుంది.. ఈసినిమా కోసం సినీప్రేమికులుఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రేక్షకుల నిరీక్షణకు ముగింపు పలుకుతూ, ఆదికేశ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు18న విడుదల చేస్తున్నారు.. తాజాగా యూనిట్‌ప్రకటించింది.. శ్రీకరా స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. జాతీయ అవార్డు గ్రహీత మలయాళ స్టార్ యాక్టర్ జోజు జార్జ్ ఈసినిమాతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు.. అలనాటితార రాధిక, అపర్ణాదాస్‌ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.. అత్యంత ప్రతిభావంతుడు, జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్ కుమార్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ మాలి ఈచిత్రానికి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. త్వరలో ఈచిత్రానికి సంబంధించిన మరిన్ని విషయాలను వెల్లడించనున్నారు.

## సలార్ పార్ట్ 1: సీస్‌ఫైర్ టీజర్

పాన్‌ఇండియాస్టార్ ప్రభాస్ , ప్రశాంత్‌నీల్ కాంబినేషన్‌లో హోంబలే ఫిలింస్‌బ్యానర్‌పై రూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ సలార్ పార్ట్1 సీస్ ఫైర్... మూవీ గురించి ప్రకటన వెలువడిన రోజు నుంచి ఫ్యాన్స్ , ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈసినిమా టీజర్‌ను తాజాగా విడుదలచేస్తామని ప్రకటించటంతో మరింత ఆసక్తి పెరిగింది.. అందరూ ఊహించినట్టే దర్శకుడు ప్రశాంత్‌నీల్ తన యూనివర్స్ నుంచిథ్రిల్లింగ్ యాక్షన్ టీజర్‌ను విడుదలచేశారు.. పవర్‌ఫుల్ డైలాగులతో ఉన్న టీజర్‌నుచూస్తుంటే ఈ భారీ బడ్జెట్ చిత్రం పాన్‌ఇండియా రేంజ్‌లో బాక్సాఫీసు




రికార్డులన తిరగరాస్తుందని అన్పిస్తోందని అంటున్నారు. బిగ్గెస్ట్ యాక్షన్ డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ సృష్టించిన ప్రత్యేకమైన ప్రపంచం కెజీఎఫ్ ..ఈ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను రూపొందించిన నీల్ దానికి కొనసాగింపుగా ఎన్నో సీక్వెల్స్ రూపొందించుకునేలా ప్లాన్ చేసుకున్నారు. భారీ బడ్జెట్, భారీ తారాగణంతో రూపొందిన సలార్ మూవీ టీజర్‌లో ప్రేక్షకులకు కళ్లు చెదిరే టీజర్‌ను అందించింది.. సలార్ యూనివర్స్‌లోని పార్ట్1కు సంబంధించిన టీజర్ మాత్రమే ఇది.. ఇక థియేట్రికల్ ట్రైలర్‌లో ఇంకొన్ని ఆసక్తికరమైన విషయాలుంటాయనేది అందరిలోనూ క్యూరియాసిటీని పెంచింది. కిరణ్ కిరగందూర్ నిర్మాత..ఇదే బ్యానర్‌లో రూపొందిన కేజీఎఫ్ సినిమాలో సాంకేతిక నిపుణులే సలార్ సినిమాకు కూడ వర్క్‌చేస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో ఈచిత్రం కోసం 14 భారీ సెట్స్‌ను చిత్రీకరించారు. సెప్టెబర్ 28న తెలుగు,కన్నడ, హిందీ మలయాళ, తమిళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ రేంజ్‌లో విడుదల కానుంది..

## ప్రైమ్ వీడియో కొత్త తెలుగు సిరీస్
# హాస్టల్‌డేస్

ప్రైమ్ వీడియో, కామెడీ డ్రామాసిరీస్ , టివిఎఫ్ హాస్టల్ డేస్ తెలుగు వెర్షన్ ట్రైలర్‌ను ఆవిష్కరించింది.. ఆదిత్యమండల దర్శకత్వం వహించి, ది వైరల్‌ఫీవర్ రూపొందించిన ఈ ధారావాహికలో దరహాస్ మాటురు, అక్షయ్ లగుసాని, మౌళి తనూజ్, అనన్య ఆకుల, ఐశ్వర్య హోలాకాల్ జైత్రి మాకానా ప్రధాన పాత్రల్లోనటించారు.. ప్రపంచ వ్యాప్తంగా 240 దేశాలకుపైగా ఈనెల 13 నుంచి హాస్టల్ డేస్‌ను తెలుగులోప్రసారం కానుంది.హాస్టల్ డేస్ అనేది ప్రైమ్ మెంబర్‌షిప్‌కు అడిషన్..ఐదు ఎపిసోడ్‌ల సిరీస్‌లో ఇంజనీరింగ్‌కళాశాల హాస్టల్‌లోని ఆరుగురు విద్యార్థుల జీవితాలను చూపించారు.. వారి పరీక్షలు, కష్టాలు, గుర్తింపు పోరాటాలు, స్నేహం, ప్రేమ, విద్యావేత్తలు చాలా మంది




ఇంజనీరింగ్‌విద్యార్థులు కాలేజీ డార్మిటరీలోఅనుభవించే విచిత్రాలు, విచిత్రమైన అడ్డంకులు, ఘర్షణలు, అన్వేషించటం హాస్టల్‌డేస్ కళాశాల జీవితంపై అద్భుతంగా దీన్ని తెరకెక్కించారు.. ఈసిరీస్ గురించి దర్శకుడు ఆదిత్య మాట్లాడారు.. హాస్టల్‌డేస్ తెలుగు కేవలం ఒరిజినల్ ట్రిబ్యూట్ కాదని అన్నారు. ప్రతి ఫ్రేమ్‌లో మేం మా అభిరుచిని , ప్రేమను కురిపించామని అన్నారు. హాస్టల్ రోజుల్లో ఈ ప్రయాణం అందరికీ ఉల్లాసకరమైన అనుభవంగా మారేలాచూస్తామన్నారు.. మిమ్మల్ని ప్రత్యేకమైన ప్రపంచానికి తీసుకెళ్తున్నపుడు ఆప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను మరలా గుర్తుతెచ్చుకోవటానికి సిద్ధంగా ఉండండి అని అన్నారు. కార్యక్రమంలో టివిఎఫ్ ఒరిజినల్స్ హెడ్ శ్రీయాన్ష్ పాండే తదితరులు మాట్లాడారు.

# ఆమె ప్రయత్నానికి అంతర్జాతీయ గుర్తింపు !




**అంతరిక్షంలోకీ రాకపోకలు సాగిస్తున్నాం. ఆ రహస్యాలను అన్వేషిస్తున్నాం. కానీ అమ్మాయి జీవితంలో అత్యంత సహజమైన నెలసరిని మాత్రం ఇంకా తప్పుగానే భావిస్తున్నాం. దీని కారణంగా నష్టపోతున్న ఆడవాళ్లెందరో ఆ పరిస్థితినే మార్చాలనుకుంది డియాన్ డీ మెనెజెస్. ఆమె ప్రయత్నం అంతర్జాతీయ గుర్తింపు తేవడమే కాదు.. లక్షల మందిలో మార్పు రావడానికి కారణమైంది.**

ఆఫీసులో బిజీగా గడిపేస్తోంది డియాన్. ఇంతలో పీరియడ్. సమయానికి ప్యాడ్ లేదు. సహోద్యోగులను అడుగుదామంటే ఇబ్బందిగా తోచింది. దీంతో దగ్గర్లోని షాపులో తెచ్చుకుంది. అప్పుడే ఇంత సహజమైన విషయాన్ని చదువుకున్న నేనే ఇంత ఇబ్బందిగా భావిస్తే మిగతావారి సంగతేంటని ఆలోచించింది. గూగుల్‌లో వెదికితే నెలసరి ప్రారంభంకాగానే చదువుకు దూరమవుతోన్న వారు లక్షల్లోనే ఉన్నారని తెలిసి ఆశ్చర్య పోయింది. దానికి ఆమె తెచ్చిన పరిష్కారమే 'రెడ్ ఈజ్ ద న్యూ గ్రీన్'. ఈమెది ముంబయి బిఎస్‌సి పూర్తిచేసి, రిసెర్చ్ ఆనలిస్ట్‌గా కోరుకున్న సంస్థలో ఉద్యోగంలో చేరింది. 2016లో తన ఎన్‌జిఓని స్థాపించడానికి ముందు నెలసరి చుట్టూ ఉన్న సమస్యల్ని పరిశోధించింది. అసురక్షిత విధానాలు అనుసరించడం, ప్యాడ్‌లు కొనే స్థోమత లేకపోవడం, ఆశుభ్రత కారణంగా వచ్చే అనారోగ్యాలు. వంటివన్నీ ఆమె దృష్టికి వచ్చాయి. అప్పుడు ఆమె మనసులో 'అవగాహన. అందుబాటులోకి తేవడం' అనే రెండు అంశాలు మెదిలాయి. దీంతో ముందు మురికివాడల వాళ్లకి మెన్‌స్ట్రువల్ ఉత్పత్తులు అందించడం మొదలుపెట్టింది. తర్వాత ముంబయి పాఠశాలలు, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు మొదలుపెట్టింది.

'కార్పొరేట్ సంస్థలు సాధారణంగా సాయం చేస్తాయి. కానీ దీనికి ఏవీ ముందుకు రాలేదు. విద్యా సంస్థలూ దీనిపై మాట్లాడటానికి ఏముందనే వారు. అయినా నేను పట్టు వదల్లేదు. స్కూళ్లలో శానిటరీ ప్యాడ్ వెండింగ్ మెషిన్‌లు, ఇన్సినరేటర్లు ఏర్పాటు చేసి.. వాటి ఉపయోగంతోపాటు అవగాహననీ జోడిస్తూ వచ్చా'అనే డియాన్ ఇతర ఎన్‌జిఓలు, యూనిసెఫ్‌తో కలిసి పనిచేసింది. ఉద్యోగాన్ని వదిలి స్నేహితులు, వలంటీర్లతో దీన్నే పూర్తి స్థాయిలో కొనసాగించింది. రాష్ట్ర ప్రభుత్వాల తోనూ కలిసి పనిచేసింది. ఈమె సేవలకు గుర్తింపుగా ఇంగ్లాండ్ రాణి నుంచి 2018లో యంగ్ లీడర్' పురస్కారం. 2019లో ఫోర్బ్స్ జాబితాల్లో నిలిచింది. కొవిడ్ సమయంలోనూ తన సేవలను ఆపలేదు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో ఇంటర్నేషనల్ డెవలప్ మెంట్‌పై పిజి చేస్తున్న డియాన్ టెడెక్స్ స్పీకర్ కూడా.

ఆఫ్రికా వంటి పేదదేశాలతోపాటు ప్రపంచ వ్యాప్తంగా నెలసరి ఆరోగ్యంపై చేపడుతున్న కార్యక్రమాలపై పరిశోధనా చేస్తోంది. 'మా సంస్థను మెన్‌స్ట్రువల్ హబ్‌గా తీర్చిదిద్దనున్నా. నెలసరి అపోహలు తొలగి, మాలాంటి ఎన్‌జిఓల అవసరమూ రాని పరిస్థితి ఏర్పాడాలన్నది నా కోరికంటోంది డియాన్. ఇప్పటివరకూ లక్షమందికి పైగా జీవితాల్లో మార్పునకు కారణమైన ఈమె ప్రయాణం స్ఫూర్తిమతమేగా మరి! ❑





# మేకప్‌తోనే నిద్రపోతున్నారా..

ఇప్పుడు మేకప్ వేసు కోవడం పరిపాటిగా మారి పోయింది. చాలా మంది ఇది లేనిదే బయటికి రావడం లేదు. మరి వేసుకున్న ప్పుడు ఉన్నంత శ్రద్ధా, ఆసక్తీ తీసేటప్పుడు ఉంటుందా? అలసిపోయో, ఏమవుతుందిలే అనో మేకప్‌తోనే నిద్రపోతున్నారా..? ఈ నిర్లక్ష్యం మంచిది కాదంటున్నారు నిపుణులు. మేకప్‌తోనే నిద్రపోవడం వల్ల వచ్చే సమస్యలను వివరిస్తున్నారిలా.

**వృద్ధాప్య ఛాయలు..** మేకప్‌తో నిద్రపోవడం అకాల వృద్ధాప్యానికి కారణమవుతుంది. ఎందుకంటే చర్మం మేకప్‌తో కప్పి ఉండటం వల్ల గాలిసరిగ్గా తగలదు. దీనివల్ల కాలక్రమేణా గీతలు, ముడతలు ఏర్పడతాయి. అందుకే నిద్రపోయే ముందు సున్నితమైన క్లెన్సర్లు, రిమూవర్లతో దీన్ని తొలగించాలి. మాయిశ్చరైజర్లను రాసుకుంటే రాత్రంతా చర్మం తేమగా ఉంటుంది.

**మొటిమలు..** చర్మ రంధ్రాలు మూసుకుపోయి మొటిమల బారిన పడే అవకాశాలు ఎక్కువ. దీనివల్ల నల్లటి మచ్చలూ ఏర్పడొచ్చు. అల్ట్రా హైజినిక్ సిలికాన్‌తో తయారు చేసిన బ్రష్‌లతో మేకప్ తీయడం మంచిదని వైద్యపరంగా నిరూపితమైంది. ఇవి చర్మాని లోతుగా శుభ్రం చేసి బ్యాక్టీరియాను నిర్మూలిస్తుంది.

**కళ్లకూ ప్రమాదమే..** మేకప్‌తో నిద్రపోవడం వల్ల చర్మానికి మాత్రమే కాదు కళ్లకూ ప్రమాదమే. దురద, దద్దుర్లు, నీరు కారడం వంటి సమస్యలు వస్తాయి. అలానే, రాత్రుళ్లు మేకప్ తీయకపోతే కొలాజెన్ ఉత్పత్తి తగ్గి చర్మం పొడిబారిపోతుంది. ❑

# ఫ్లోరల్ డిజైనర్ వేర్



ఈవెనింగ్ పార్టీలతో బ్రైట్‌గా వెలిగిపోతుంది. గెట్ టు గెదర్ కాన్సెప్ట్స్ గెట్ రెండీ అంటుంటాయి. ఇలాంటప్పుడు నలుగురు కలిసే చోట న్యూ లుక్‌తో కనిపించాలని కోరుకుంటుంది నవతరం. వారి అభిరుచులకు తగినట్టు డిజైన్ చేసిన డ్రెస్సులు ఇవి..









## చెలి చిట్కా



మందార పూలను తైలంగా చేసి తలకు రాసుకుని అర గంట తర్వాత స్నానం చేస్తే తలలోని చుండ్రు పోతుంది.

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో చెవినొప్పి-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**రకాలు:** కారణాల్ని బట్టి **రకాలు : 1. అక్యూట్ ఒటైటిస్ మీడియా:** ఇది ఆకస్మాత్తుగా, జలుబు, శ్వాసకోశ సమస్యలు, ఇన్ఫెక్షన్స్ వల్ల దానంతట అదే వచ్చి తగ్గిపోతుంది. **క్రానిక్ ఒటైటిస్ మీడియా :** ఇది నిదానంగా చెవిలో నీరు, చీము వంటి ద్రవాలు చేరడం వల్ల, ట్యూమర్స్ వల్ల యూస్టేషియన్ ట్యూబ్ మూసుకొని పోవడం, కర్ణభేరికి రంధ్రం పడడం వల్ల వచ్చే చెవినొప్పి కంటిన్యూగా ఎక్కువ రోజులుంటుంది. చెవినొప్పి ఆకస్మాత్తుగా ఆగిపోయిన కర్ణభేరి పగిలిందని అర్థం. చెవినొప్పికి వచ్చే వ్యాధుల్ని బట్టి దీన్ని మళ్లీ రెండు రకాలుగా పరిగణించడమైనది.

**ప్రైమరీ చెవినొప్పి:** ఇది వెలుపలి, మధ్య, లోపలి చెవికి వచ్చే చెవి వ్యాధుల వల్ల వస్తుంది ఇది 24-48 గంటల్లో తగ్గిపోతుంది.

**సెకండరీ చెవినొప్పి :** టెంపరోమాండిబులార్ జాయింట్స్, దౌడ, దంతాలు, ముక్కు, గొంతు వ్యాధుల వల్ల సెకండరీ చెవి నొప్పి ఎక్కువ రోజులు, తరుచుగా వస్తుంది.

**వ్యాధి లక్షణాలు :** చెవి చుట్టూ లేదా వెనుక భాగం, లోపల బాధకరంగా మంటగా, నొప్పిగా ఉంటుంది. కొందరిలో దురదలు, పొట్టులేయడం, తిమ్మరిగా ఉంటుంది. జలుబు, దగ్గు, చెవిని రుద్దడం వల్ల ఎర్రబడి వాపు రావడం, తాకినా నొప్పిగా ఉండడం, చెవులులాక్కోవడం, చిరాకు, అనీజీ, ఏడ్వవడం, చెవివాపు, నిప్పి వల్ల ఆహారం సరిగా తినలేరు. జ్వరం, వాంతులు, గొంతునొప్పి, అరుగుదల సమస్యల వల్ల అజీర్తి, విరేచనాలు, పొట్ట ఉబ్బడం ఉంటుంది. తలనొప్పి, పాల త్రాగలేరు. వినికిడి శక్తి తగ్గడం వంటి చెవి నొప్పి లక్షణాలుంటాయి.

**రిస్క్ :** పోతపాలు త్రాగే పిల్లల్లో, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్న వారిలో, పోషకాహార లోపం ఉన్నావారిలో, హైపర్ సెన్సి విటీ (సున్నితత్వం) ఉన్నవారిలో, ఆస్మా, సిస్టిక్ ఫైబ్రోసిస్,ఎయిడ్స్, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, బరువు తక్కువగా ఉన్న పిల్లలు, మురికి వాడలు, అపరిశుభ్రత ఉన్న వారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** చెవినొప్పిని నెగ్లెక్ట్ చేయడం వల్ల సెకండరీ ఇన్ఫెక్షన్స్ వల్ల చెవిలో నుండి చీము కారడం, దురదలు, పక్కు లు కట్టడం, శబ్దాలు రావడం, వినికిడి తగ్గి చెవుడు రావడం ఉంటుంది.



**జాగ్రత్తలు చికిత్స :** చెవినొప్పి తరుచుగా వస్తుంటే డాక్టర్ దగ్గర ఓటోస్కోపీ ద్వారా పరీక్షించి వ్యాధికి గల కారణాన్ని నిర్ధారించి ఆంటి బయాటిక్స్ మందులు, ఇయర్ డ్రాప్స్ ఇవ్వాల్సి ఉంటుంది. నొప్పి ఒక చెవిలోనా లేదా రెండు చెవుల్లోనా, ఆగి ఆగి వస్తుందా, కంటిన్యూగా వస్తుందా, మైల్డ్‌గా వస్తుందా, తీవ్రంగా వస్తుందా, ఇతర వ్యాధి లక్షణాలు ఏమి ఉన్నాయో తెలుసుకొని జాగ్రత్తలు పాటించాలి. చేతుల, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం. పిల్లల ముందు సిగరెట్స్, చుట్టలు కాల్చరాదు. సిగరెట్ పొగకు కూడా చెవినొప్పి వస్తుంది. పాల బాటిల్ నోటిలో పెట్టుకొని పిల్లలు నిద్రపోయేలా చేయరాదు. ఉప్పు కాపడం లేదా చెవి పై వెచ్చ చేయడం, హాట్ బ్యాగ్ పెట్టడం చేయాలి. ఇన్ఫెక్షన్స్ ని కంట్రోల్ చేయాలి. ఈత కొట్టేటప్పుడు, ఎతైన ప్రాంతాల్లో (విమానంలో) పోయేట ప్పుడు పిల్లకి ఇయర్ ప్లగ్స్ పెట్టవచ్చు. స్నానం చేసిన తర్వాత టవల్ లేదా ఖర్చీఫ్ కొసలుతో చెవుల్ని శుభ్రపరచాలి. ఇయర్ బడ్స్ తో తిప్పడం వల్ల గుబిలి, నీళ్ళు చెరి లోపలికి పోయేప్రమాద ముంది. చల్లగాలికి మంచుకి పోయేటప్పుడు, స్నానం చేసేటప్పుడు చెవుల్లో దూది పెట్టవచ్చు. పిల్లలకి ఫ్రిజ్‌లోని చల్లని శరీరానికి సరిపడని వస్తువులు, పుల్లటి వస్తువులు పెట్టరాదు. చూయింగ్ గమ్స్ నమలరాదు.

**హోమియో చికిత్స :** ప్లాంటాగో 30- చెవి నొప్పి ఒక చెవిలోనుండి రెండవ చెవిలోనికి వ్యాపించినప్పుడు, చెవిపోటు, పంటిపోటు ఒకేసారి వచ్చినప్పుడు వాడదగ్గ మందు. ఎకోనైట్ 30- చలిగాలికి, ఆకస్మాత్తుగా, జలుబు, జ్వరం, వాపుతో వస్తుంది. రూస్టాక్స్ - వర్షాకాలంలో చెవిలో గుబిలి ఎక్కువగా ఉన్న ఇన్ఫెక్షన్స్‌కి చెవినొప్పి వస్తుంది. ఇవేగాక కామల్లా, చెల్లడోనా, మెగ్నీషియాపాస్, పల్సిటిల్లా మందుల్ని వ్యాధి లక్షణాల్ని బట్టి వాడాల్సి ఉంటుంది. ❑

# పరోపకారార్థ మిదం శరీరం



**రాలిన గింజల్ని** ఏరుకొని తింటూ ఒక బ్రాహ్మణుడు జీవనయాత్ర సాగిస్తున్నాడు. దానినే ఉంఛవృత్త అంటారు. అతడు భార్యతో కలిసి అడవిలోకి పోయి యజ్ఞం చేయాలని భావించాడు. అతడు అహింసామార్గంలో జీవిస్తూ ఉండటం చేత జంతుహింసకు అంగీకరించక కందమూలాలతోను, ఫలాలతోను యజ్ఞన్ని పూర్తి చేశాడు. అతడు చేసే హవిష్యిధానం శాస్త్రవిహితం కాదని తెలిసినా కూడా భయంచేత అతడి భార్య చూస్తూ ఊరుకుందేగానీ పెదివి విప్పలేదు. దాంతో ఇంద్రాది దేవతలు హవిస్సులు స్వీకరించేందుకు నిరాకరించారు. అగ్నిహోత్రుడు కూడా ప్రజ్వరిల్లకుండా మందగించాడు. జింక ఒకటి అతడి వద్దకు వచ్చి తనను చంపి యజ్ఞన్ని పూర్తి చేసుకోమంది. అయినా ఆ బ్రాహ్మణుడు అంగీకరించలేదు. అప్పుడా జింక, ఓ బ్రాహ్మణా ! నీకు దివ్యదృష్టిని ఇస్తున్నాను. చూడు నీ యజ్ఞం పూర్తి అయితే నిన్ను స్వర్గానికి తీసుకొని వెళ్లేందుకు దేవతలంతా విమానంలో ఎదురుచూస్తున్నారు. నీవు జంతుబలి ఇస్తేగానీ నీ యజ్ఞం పూర్తి కాదు కనుక ముందు వెనుకలు ఆలోచించక నన్ను చంపి యజ్ఞం పూర్తి చేసి స్వర్గానికి పో అన్నది. బ్రాహ్మణుడు ఆ జింకను బలి ఇచ్చి యజ్ఞాన్ని పూర్తిచేసినట్లు మహాభారతంలోని కథ చెబుతుంది. వ్యాస మహర్షికి పరోపకారార్థమిదం శరీరం అను సూక్తిని పాటించింది. జింక ఒక పశువు స్వార్థాన్ని చూసుకున్నాడు. ఒక మనిషి అదీ బ్రాహ్మణుడు ద్వాపరయుగ బ్రాహ్మణుడు కలియుగ బ్రాహ్మణులెవ్వరూ స్వర్గ సుఖాల కోసం, తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఒక మూగజీవిని ఒక జింకను బలి ఇవ్వరు కదా. ఆనాటి బ్రాహ్మణుడు కూడా ధర్మాత్ముడే, అహింసావ్రతాన్ని ఆచరించదలచినవాడే కానీ స్వర్గ సుఖాలు మోహంలో ఆయన్ను పడేశాయి. మనిషి కంటే పశువే మేలనే భావం కలుగుతుంది.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# మూడ్ మార్చేయండి..



కోపంతో అరవాల్సిన పనేలేదు మనికి. చిన్న మాట.. కాస్త నిర్లక్ష్యం చాలు చిరునవ్వు చెరిగిపోగలదు. ఒత్తిడి.. హార్మోనుల్లో మార్పులు కూడా ఒక్కోసారి మూడీగా చేసేస్తాయి. దాన్నుంచి తక్షణం బయటపడే మార్గాలివి !

**వ్యాయామం :** మనసును తేలికపరిచే హార్మోన్లుగా ఎండార్ఫిన్లకు వేరు. వ్యాయామం చేసినప్పుడు మెదడులో ఇవి విడుదలవుతాయి. కాబట్టి,బ్రిస్క్ వాక్, నృత్యం, నెమ్మదిగా పరుగు.. ఇలా నచ్చింది చేసేయండి. ఆనందం తిరిగి దరి చేరుతుంది.

**ప్రేమను పంచండి..** మూడ్ బాలేనప్పుడు ఒంటరిగా ఉండాలని అనిపిస్తుంది కదా! అలాకాకుండా అమ్మకి ఫోన్ చేయండి పోనీ నాన్నతో కబుర్లు చెప్పండి. చాలా రోజులుగా మాట్లాడని స్నేహితురాలు.. మనసుకు నచ్చినవాళ్లు ఇలా ఎవరో ఒకరితో మాట కలపండి. వాళ్లపై మీ ప్రేమను వ్యక్తీకరించండి. దిగులును పంచుకున్నా మంచిదే. మనసు భార 'హుూష్‌'మని మాయమైపోతుంది.

**పరుగాపండి..** చదువు, ఆఫీసు,ఇల్లు..ఇలా ఏదో ఒక పనితో తీరిక లేకుండా గడుపుతున్నారా? ఈ నిరంతర ఒత్తిడి భావోద్వేగాలపైప్రభావం చూపగలదు. అలాగని పర్యటనలకే వెళ్లక్కర్లేదు. తరచూ విరామాలు తీసుకోవచ్చు. మనసు చిరాకు పెడుతోంటే ఓ పాట వినడమో.. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయడం, కాసేపు కళ్లు మూసుకొని సేదతీరడమో చేసినా ఉపశమనం ఉంటుంది.

**అవీ మంచిదే..** ఓ మంచి కామెడీ బిట్.. పాప్ మ్యూజిక్ ఏదో ఒకటి పెట్టుకోండి. మామూలుగా కంటే కాస్త సౌండ్ ఎక్కువ పెట్టేసుకోండి. అలాగని చెవులకు హాని కలిగించొద్దు. సంగీతం వింటూ పైకి పాడటం..చుట్టూ ఎవరూ లేరన్నట్లుగా నవ్వుకోవడం. చేయండి.మనసు తేలికపడుతుంది. ఏదైనాకొత్త పని ప్రయత్నించాలని ఎప్పుడైనా అనిపించిందా? ఆ పనిపై పట్టు ఉండాల్సిన అవసరమే లేదు. ఆసక్తి ఉంటే చాలు. ఆ ప్రయత్నం మీ ఆలోచన లను తద్వారా మనసునీ మార్చేయగలదు. ❑

# క్యారెట్ డిలైట్

కావాల్సినవి : క్యారెట్- 500గ్రా, చక్కెర- అరకప్పు, మొక్కజొన్న పిండి, నెయ్యి-పావు కప్పు చొప్పున, పాలు-కప్పు, ఉప్పు-చిటికెడు, యాలకుల పొడి-పావు చెంచా.

**తయారీ :** క్యారెట్‌ను కుక్కర్‌లో వేసి రెండు కూతలు వచ్చే వరకుఉడికించాలి. దీన్ని చల్లార్చి మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దీన్ని వడకట్టాలి. ఆ తర్వాత దీంట్లో చక్కెర, మొక్కజొన్న పిండి, చిటికెడు ఉప్పు, యాలకుల పొడి వేసి, కాసిన్ని నీళ్లు పోసి బాగా కలపాలి. పొయ్యి మీద కడాయి పెట్టి నెయ్యి వేసి ఈ మిశ్రమాన్ని వేసి అయిదు నిమిషాలు నెమ్మదిగా కలపాలి. మంట మధ్యస్థంగా ఉండేలా చేసుకోవాలి. దాంతో మిశ్రమం చిక్కగా అవుతుంది. మధ్య మధ్యలో కాస్తంత నెయ్యిని వేస్తూ ఉడికించాలి. మిశ్రమం మరికాస్త దగ్గర పడ్డాక మందంగానున్న పళ్లానికి నెయ్యి రాసి దాంట్లో తీసుకోవాలి. గంట తర్వాత నచ్చిన ఆకారంలో కోసుకోవాలి. ఈ ముక్కలను ఎండుకొబ్బరి పొడిలో దొర్లించి టూటీఫ్రూటీలతో అలంకరిస్తే సరి. ❑






## శంఖుస్థాపన
## ₹6100 కోట్ల విలువైన హైవే మరియు రైల్వే ప్రాజెక్ట్‌లు

శనివారం, 08 జూలై, 2023 | ఉ. గం॥ 10:30 ని॥లు | హనుమకొండ

### NH-563, కరీంనగర్ - వరంగల్ సెక్షన్ లో నాలుగు వరుసల రహదారి విస్తరణ

(పొడవు : 68 కి.మీ. | అంచనా వ్యయం : ₹ 2150 కోట్లు)

- స్పెషల్ ఎకోనిమిక్ జోన్, ఇండస్ట్రియల్ కారిడార్ మరియు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులకు అంతరాయంలేని, సురక్షిత మరియు వేగవంతమైన కనెక్టివిటీ కలుగుతుంది.
- ప్రధాన పట్టణాలకు బైపాస్‌ల వలన రద్దీ, సమయము తగ్గిస్తుంది మరియు రహదారి భద్రతను పెంచుతుంది.
- పర్యాటక, వారసత్వ మరియు పుణ్యక్షేత్రాలను అనుసంధానించడం ద్వారా పర్యాటకరంగ సామర్థ్యం మెరుగుపడుతుంది.
- పెద్ద ఎత్తున ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

### NH-163G, మంచిర్యాల -వరంగల్ విభాగం లో నాలుగు వరుసల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణం

(పొడవు : 108 కి.మీ. | అంచనా వ్యయం : ₹ 3440 కోట్లు)

- మహారాష్ట్ర, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య మెరుగైన అంతర్-రాష్ట్ర కనెక్టివిటీ పెరుగుతుంది.
- నాగ్‌పూర్ - విజయవాడ మధ్య ప్రయాణ సమయం, ఖర్చు మరియు దూరం 178 కి.మీ తగ్గుతుంది.
- ప్రధాన రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు మరియు ఓడరేవులతో బహుళ-మోడల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది.
- ఆకాంక్ష మరియు గిరిజన జిల్లాల్లో మొత్తం సామాజిక-ఆర్థిక అభివృద్ధి పెరుగుతుంది.

### రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్, కాజీపేట

(వ్యయం : ₹ 520 కోట్లు)

- కొత్త రైల్వే తయారీ యూనిట్ వలన ఈ ప్రాంతంలో పర్యావరణ వ్యవస్థతో కూడిన కొత్త పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుతుంది.
- ఈ యూనిట్ వలన దేశవ్యాప్తంగా సురక్షిత మరియు వేగవంతమైన, కీలక మరియు భారీ వస్తువుల రవాణా మెరుగుపడుతుంది.
- వ్యాగన్ల అధిక ఉత్పత్తి ద్వారా వ్యవసాయ మరియు పారిశ్రామిక ఉత్పత్తుల రవాణా మెరుగుపడుతుంది.

## నరేంద్ర మోదీ
భారత ప్రధాన మంత్రి

వారి అమృత హస్తాల మీదుగా

వీరి ఘనమైన సమక్షంలో

**డా. తమిళిసై సౌందరరాజన్**
గవర్నర్, తెలంగాణ

**కె.చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**నితిన్ గడ్కరీ**
కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రివర్యులు

**అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్లు మరియు ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంతం అభివృద్ధి శాఖ మంత్రివర్యులు

**జనరల్ (డా.) వి. కె. సింగ్ (రిటైర్డ్)**
కేంద్ర సహాయ రోడ్డు రవాణా & రహదారులు మరియు పౌర విమానయానం శాఖ మంత్రివర్యులు

**వేముల ప్రశాంత్ రెడ్డి**
రోడ్లు & భవనాలు, శాసన వ్యవహారాలు & గృహ శాఖ మంత్రి వర్యులు,తెలంగాణ ప్రభుత్వం

**ఎర్రబెల్లి దయాకర్ రావు**
పంచాయత్ రాజ్ శాఖ మంత్రి & గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా, తెలంగాణ ప్రభుత్వం

**గంగుల కమలాకర్**
బీసీ సంక్షేమం, ఆహారం & పౌర సరఫరాలు మంత్రి మరియు వినియోగదారుల వ్యవహారాలు, తెలంగాణ ప్రభుత్వం

**జోగినిపల్లి సంతోష్ కుమార్**
పార్లమెంటు సభ్యులు

**బండి సంజయ్ కుమార్**
పార్లమెంటు సభ్యులు

**పసునూరి దయాకర్**
పార్లమెంటు సభ్యులు

**బోర్లకుంట వెంకటేశ్ నేత**
పార్లమెంటు సభ్యులు

((•)) DD న్యూస్ లో ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

CBC 37107/15/0015/2324


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.